మొయిలు గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 47 పేజీలు: 10+4 వెల: 6.50


**నేను గెలవకపోతే అమెరికాలో రక్తపాతమే: ట్రంప్**

**సిక్కిం, అరుణాచల్‌లో జూన్ 2న ఓట్ల లెక్కింపు**

5లో



ఆదివారం సాయంత్రం చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామంలో జరిగిన 'ప్రజాగళం' బహిరంగసభలో అశేష జనవాహినినుద్దేశించి అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్

# రాష్ట్రంలో 'కూటమి'కి పట్టం కట్టండి

**డబుల్ ఇంజిన్‌తోనే ఎపి ముందంజ**

**రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు, పవన్ కృషి అవసరం**

**దేశంలో 40 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేశాం**

**ఎన్‌డిఎను 400 పైగా సీట్లు సాధించేలా ఆశీర్వదించండి**

**బొప్పూడి 'ప్రజాగళం' బహిరంగ సభలో ప్రధాని మోడీ**

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డీఏ కూటమి లక్ష్యం వికసిత భారత్ అని, అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆ లక్ష్యంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రాన్నికూడా అభివృద్ధి చేసుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్‌తో రాష్ట్రాన్ని పురోభివృద్ధిలో నడిపించుకుందామని మోడీ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామంలో జరిగిన టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి చారిత్రాత్మక 'ప్రజాగళం' బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. హాజరైన అశేష ప్రజానీకానుద్దేశించి ఆయన మాట్లాడారు.. తెలుగు ప్రజలందరికీ నమస్కారం అని చెబుతూ, మీ అభిమానానికి కృతజ్ఞుడిని అని అన్నారు. తాజాగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిందని, వెను వెంటనే ఎపికి రావటం సంతోషంగా ఉందని అన్నారు. కోటప్పకొండ వద్ద బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ఆశీర్వాదం లభిస్తు న్నట్టు భావిస్తున్నానని అన్నారు. >>2

## 'కోడ్'కూతకు ముందే మరికొన్ని

# వాగ్దానాల అమలు

- అమరావతి ప్రాంతంలో సచివాలయ ఉద్యోగులకు ఇళ్లస్థలాలు కేటాయింపు
- కనీస వేతనమండలి సభ్యుడిగా మంజునాథ్
- 2023-24 రబీ సీజన్ కింద 87 కరవు మండలాల ప్రకటన

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల సమయంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పలు వ్యూహత్మక అడుగులు వేసారు.కోడ్ అమలులోకి రావడానికి కొన్ని గంటల ముందే ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఆ వెనువెంటనే సంబంధిత నిర్ణయాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసారు. నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు కేంద్ర ఎన్నికల కమీషన్ దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వాహణకు నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటినుంచే కోడ్ అమలులోకి వస్తోందని ప్రకటించింది. ఈ క్రమంలోనే నిన్నటి ఉదయం అధికార పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల పూర్తి జాబితాను సిఎం జగన్ ఇడుపులపాయలో ప్రకటించారు.ఒక్క సీటు తప్ప 24 ఎంపి సీట్లును జాబితాను ప్రకటించారు. అనకాపల్లి ఎంపి సీటు అభ్యర్థి జాబితాను ప్రకటించలేదు. ఇదే సమయంలో ఆయన మరో వైపు ఉద్యోగులకు,రైతులకు అమలు చేస్తానన్న అనేక కార్యక్రమాల జీవోల విషయంలో వేగంగా చర్యలు తీసుకున్నారు. ఉద్యోగులకు డిఎ, అమరావతిలో సచివాలయ ఉద్యోగులకు ఇంటి స్థలాలపైన జీవోలు జారీ చేసింది. వాటితో పాటు2023-24 రబీ సీజన్ కింద 87 కరువు మండలాలను ప్రకటించింది. 2023 ఖరీఫ్‌లో 448 మండలాల్లో తీవ్ర వర్షాభావం ఏర్పడగా,103 కరువు మండలాలను సిఎం జగన్ ప్రభుత్వం ప్రకటించింది.2023-24 రబీ సీజన్ కింద 87 కరువు మండలాలను ప్రకటించింది. నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, ప్రకాశం జిల్లాల్లో 63 తీవ్రమైన కరువు మండలాలుగా,24 ఒక మాదిరి కరువు మండలాలుగా గుర్తించింది.నోటిఫై చేసే కరువు మండలాల్లో మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, నీటి వనరులను గ్యారెంటీ ఉన్న ప్రాంతాలను తొలిగించి, నిర్దిష్ట ప్రాంతాలను గుర్తిస్తూ కలెక్టర్లు జిల్లా గెజిట్‌లు ప్రకటిస్తారని ఉత్తర్వులో స్పష్టం చేసింది. కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించని పట్టణ మండలాలను మంచినీటి అవసరాల కోసం కరువు మండలాలతో సమానంగా పరిగణించింది. తక్షణ చర్యలు తీసుకుంటారని పేర్కొంది.ఈ




మేరకు విపత్తుల నిర్వహణ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఈశాన్య రుతుపవనాల కాలం రాష్ట్రవ్యాప్తంగా 400.6మిమీ వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. కనీసం 302.మిమీటర్ల వాన పడాల్సి ఉంది. కానీ గత అక్టోబరు నుంచి నెల మొదటి వారం వరకు కేవలం 232.7 మి.మీ మాత్రమే వర్షపాతంనమోదైంది. ఇక సిఎం >>3



# నేటినుంచి టెన్త్ పరీక్షలు

**హాజరవుతున్న ఏడులక్షలు పైగా విద్యార్థులు**

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో నేటినుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. 30వ తేదివరకు ఈ పరీక్షలు కొనసాగుతాయి. మొత్తం ఏడు పాఠ్యంశాల వారిగా పదవ తరగతి పరీక్షలు జరుగుతాయి. ప్రతి రోజు ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.45గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. 18వ తేదిన ఫస్ట్ ల్యాంగ్వేజ్ >>2



## గ్రూప్-1 పరీక్షలు ప్రశాంతం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎపిపిఎస్సీ గ్రూప్-1 స్క్రీనింగ్ పరీక్ష(ప్రిలిమ్స్)కట్టుదిట్టమైన ఏర్పాట్లు నడుమ ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 1.48 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయినట్లు అంచనా!. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పేపరు-2 పరీక్షలను నిర్వహించారు. ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్, కార్యదర్శి ఇతర అధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు పరీక్షా కేంద్రాలను స్వయంగా తనిఖీ చేసారు. ఒంగోలులోని పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్‌తో వచ్చిన అభ్యర్థిని అధికారులు గుర్తించారు. అతని నుంచి సెల్‌తీసుకుని, ఆరా తీసారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోను నిరంతర విద్యుత్తు సరఫరా, మంచినీరు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచారు. రాష్ట్ర స్థాయిలో కంట్రోలు రూమ్ ద్వారా పరీక్షలు జరుగుతున్న తీరును ఎపిపిఎస్సీ అధికారులు పర్యవేక్షించారు. పరీక్షలు రాయడానికి వచ్చిన అభ్యర్థులను నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా తనిఖీలు చేసి,పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులంతా హాజరయ్యారా! కచ్చితంగా ఎంతమంది పరీక్షలు రాసారనే అంశంపై ఎపిపిఎస్సీ సమాచారాన్ని అందజేయవలసి ఉంది.ఈ పరీక్ష కీని త్వరలోనే విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు.

## పోస్టర్లు, కటౌట్లు తొలగించండి

**కోడ్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి**



**సచివాలయం, కరకట్ట ప్రాంతాల్లో ఎన్నికల ప్రచార చిహ్నాలు తీసేయాలి**

**శ్రీకాకుళం జిల్లాలో విఆర్‌ఓ సస్పెన్షన్**

**సిఇఓ ముఖేష్ కుమార్ మీనా**

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త:** ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా పబ్లిక్, ప్రైవేటు ప్రదేశాల్లో ఉన్న రాజకీయ ప్రకటనలు,పోస్టర్లు,కటౌట్‌లను వెంటనే తొలిగించాలని ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు. ప్రత్యేకించి రాష్ట్ర సచివాలయం పరిసర ప్రాంతాల్లోను, కరకట్ట మార్గంలో ఉన్న హోర్డింగులన ఇక ఏమాత్రం ఆలస్యంచేయకుండా తొలగించాలని జిల్లా కలెక్టరును ఆదేశించినట్లు తెలిపారు.ఎన్నికల నియమావళికి భిన్నంగా వ్యవహరించే ప్రభుత్వ ఉద్యోగులపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు., రాష్ట్ర సచివాలయాల పరిసరాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాల్లో దీన్ని తప్పని సరిగా పాటించాలన్నారు. ఎన్నికల అధికారులతో ఆదివారంకూడా ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఎన్నికల కమీషన్ జారీ చేసిన కోడ్‌ను అనుసరించి 24గంటలలోపు ఇవి తొలిగించాలన్నారు.అంటే >>2

## నేటినుంచి ఒంటిపూట బడులు

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ఒంటి పూట బడులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ నెల 18 నుంచి ఈ ఉదయం 7.45 గంటల నుంచి 12.30గంటల వరకు ప్రతిబడిలో తరగతులను నిర్వహిస్తారు. ఏప్రిల్ 23 వరకు ఈ విధంగా స్కూల్స్ జరుగుతాయి.ఈ నెల 18 నుంచి 30వతేదివరకు టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి.ఈ పరీక్షలకు కేంద్రాలకు ఉన్న స్కూల్స్‌లో మధ్యాహ్నం పూట బడులు నిర్వహిస్తారు.ఇవి మధ్యాహ్నం ఒంటి గంట నుంచి అయిదుగంటల వరకు జరుగుతాయి.వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఈ బడుల్లో ఆరుబయట విద్యార్థులకు చెట్ల కింద తరగతులు నిర్వహించవద్దని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది.అలా చేసే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. పదో తరగతి సార్వత్రిక పాఠశాల పరీక్షలు >>2

# రాష్ట్ర పునర్నిర్మాణానికే
# మూడు పార్టీల పొత్తు

**ఎన్డీఏ అజెండా సంక్షేమం, అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ**

**దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న శక్తివంతమైన నేత మోడీ**

**జగన్ ఐదేళ్ల పాలనకు రాష్ట్రం బలి**

**అరాచకం కావాలా, అభివృద్ధి కావాలా?**

## 'ప్రజాగళం' సభలో చంద్రబాబు



ఆదివారం బొప్పూడిలో 'ప్రజాగళం' బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని మోడీ ప్రగతివాది అని, మోడీకి 5కోట్ల తెలుగు ప్రజల తరపున మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అన్నారు. ఆదివారం సాయంత్రం చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు అశేష ప్రజానీకం నుద్ధేశించి మాట్లాడారు. నేటి ఈ ప్రజాగళం సభ రాష్ట్ర పునర్నిర్మాణ భరోసా సభ అని అన్నారు. మీ అందరి ఉత్సాహం చూస్తే,,. అది నిరూపితం అయ్యిందన్నారు. పేదల ఆశలు, ఆకాంక్షలను సాకారం చేసే సభ అన్నారు. ఐదేళ్లలో విధ్వంస, అహంకార, అవినీతి పాలనతో ప్రజలు జీవితాలు నాశనం అయ్యాయని అన్నారు. అందుకే ప్రజల గుండె చప్పుడు బలంగా విన్పించటానికి మూడు పార్టీలు కలిశాయని అన్నారు. రేపు జరిగే ఎన్నికల్లో మీరు ఇచ్చేతీర్పే రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని అన్నారు.. మీ జీవితాలు తీర్చిదిద్దే బాధ్యత మాది అనిఅన్నారు. మీ మద్దతు, ఆశీస్సులు మాకు ఇవ్వాలని కోరుకుంటున్నానని చంద్రబాబు అన్నారు. మూడు పార్టీల జెండాలువేరు కావచ్చు. మా అజెండా ఒక్కటే అనిఅన్నారు. మన ప్రధాని మోడీ ఓ వ్యక్తి కాదని, భారతదేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్న ఒక శక్తి అని అభివర్ణించారు.. మోడీ అంటే సంక్షేమం, మోడీ అంటే అభివృద్ధి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్రమోడీ అని, ప్రధాన మంత్రి అన్నా యోజన, ఆవాస్ యోజన్, ఉజ్వల యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం ఆయుష్మాన్ భారత్, జల్ జీవన్‌లాంటి పథకాలతో సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాలతో పాటు దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చటానికి మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, గతిశక్తి, భారతమాల కార్యక్రమాలతో నరేంద్రమోడీ అభివృద్ధి చేశారని అన్నారు. మోడీ నినాదం సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్ కా విశ్వాస్ నినాదంతో దేశానికి నమ్మకాన్ని కల్గించిన శక్తివంతమైన నాయకుడు అని అన్నారు. ప్రపంచంలో 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను 5వ స్థానంలోకి తెచ్చారన్నారు. 5వ స్థానం నుంచిరాబోయే రోజుల్లో 3వ స్థానంలోకి వస్తామని చంద్రబాబు అన్నారు.

**వికసిత్ భారత్ ప్రధాని మోడీ కల:**

వికసిత్ భారత్ నరేంద్ర మోడీ కల అని చెబుతూ, వికసిత్‌ఏపి మన అందరి కలకావాలని అన్నారు. వికసిత భారత్ దిశగా దేశం దూసుకుపోతోందని చంద్రబాబు అన్నారు. ఈ ప్రయాణంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని ఎపి కూడా అభివృద్ధిచెందాలన్నారు. పేదరికం లేని దేశం మోడీ సంకల్పమని, ఈ రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయటం మన సంకల్పం అని అన్నారు. నేను ఒకటి చెబుతున్నా. భారతదేశానికి ప్రపంచంలో గుర్తింపు తెచ్చి వ్యక్తిమోడీ అని, వికసత్ భారత్ ద్వారా ప్రపంచంలో నెంబర్1 దేశంగా చేసే శక్తి, సామర్థ్యం ఒక్క మోడీకే ఉందన్నారు. 2014లో విభజన తర్వాత సవాళ్లు, సమస్యలను అధిగమించామని, ఎన్డీఏ భాగస్వామిగా ఉండి అనేక కార్యక్రమాలు చేశామని తెలిపారు. మోడీ చేతుల మీదుగా అమరావతి నిర్మాణం చేపట్టామని, అదే పూర్తయితే దేశంలో మంచినగరంగా అమరావతి తయారయ్యేదని అన్నారు. కేంద్ర సాకాంతో పోలవరం 72శాతం పూర్తిచేస్తే, ఈ ప్రభుత్వం గోదావరిలో కలిపిందన్నారు.

# ధర్మానిదే విజయం,
# 'పొత్తు'దే గెలుపు

**నేను దేవదత్తం పూరించా.. ప్రధాని మోడీది పాంచజన్యం**

**ఎన్నికల కురుక్షేత్రంలో కూటమిదే విజయం**

**'ప్రజాగళం' బహిరంగసభలో జనసేనాని పవన్ కల్యాణ్**



ఆదివారం బొప్పూడి బహిరంగ సభలో పవన్

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** బంగారంతో కట్టిన లంక, వజ్ర వైఢూర్యాలతో నిర్మించిన పుష్పక విమానం.. ధీరులు, శూరులు , మందీ మార్బలంతో రెచ్చిపోయిన రావణాసురుడ్ని నారవస్త్రాలు ధరించిన శ్రీరాముడు నేలమీద నిలబడి బాణంతో సహరించాడని, డబ్బు మదంతో అడ్డుఅదుపులేకుండా ప్రవర్తిస్తూ, రాష్ట్రాన్ని రావణకాష్టంచేసిన ఈ చిటికెన వేలంత రావణాసురుడిని గద్దె దించటం ఒక లెక్కా? అని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు.. ఎన్నికల కురుక్షేత్రానికి రంగం సిద్ధమైందని, అర్జునుడి స్థానంలో నేను నా దేవదత్తాన్ని తాడేపల్లిగూడెంలో పూరించానని, శ్రీకృష్ణుడు స్థానంలోఅయోధ్యంలో రాముడ్ని ప్రతిష్టించిన ప్రధానిమోడీ పాంచజన్యం పూరిస్తారని పవన్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల కురుక్షేత్రంలో ధర్మానిదే విజయమని, పొత్తుదే గెలుపు, కూటమిదే పీఠం అని అన్నారు. ఆదివారం ప్రజాగళంపేరిట టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలు ఉమ్మడిగా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భారీ బహిరంగ సభలో పవన్ మాట్లాడారు. ఈ వేదిక నుంచి పవన్ మాట్లాడుతూ, పితృదేవతల ముక్తి కోసం వారి వారసులు హిమాలయ పర్వత శ్రేణుల్లోని గంగోత్రి నుంచి మొదలయ్యే గంగానది దార కోసం ఎలా ఎదురుచూస్తున్నారో..అలా ప్రధాని మోడీ రాకకోసం అభివృద్ధిలేక అప్పులతో నలిగిపోతున్న ఆంధ్ర ప్రజానీకం ఎదురుచూస్తోందన్నారు.. దేశ ప్రజల ఆశీస్సులతో ప్రధాని మోడీ హ్యాట్రిక్ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.. 2014లో తిరుపతి వెంకన్న సాక్షిగా పొత్తు మొదలైందని, ఆ శ్రీనివాసుడి ఆశీస్సులతోఘన విజయం సాధించామని అన్నారు. ఇపుడు 2024లో దుర్గమ్మతల్లి సాక్షిగా మళ్లీ పొత్తు వికసించిందన్నారు..అంతకుమించి విజయంసాధించి ఎన్డీఏ ప్రభుత్వాన్ని స్థాపిస్తామని పవన్‌పేర్కొన్నారు. 5 కోట్ల మంది ఆంధ్రులకు నేను అండగాఉన్నాననివచ్చిన ప్రధానికి ఘనస్వాగత పలుకుదామని అన్నారు.

**డ్రగ్స్ రాజధానిగా మారిపోయిన ఎపి:**

అవినీతి, నల్లధనాన్ని తగ్గించటానికి మోడీ దేశాన్ని డిజిటల్ పేమెంట్స్ వైపు తీసుకెళ్తుంటే.. రాష్ట్రంలో జగన్‌మాత్రం నల్లధనాన్ని పెంచి పోషిస్తున్నారని అన్నారు. మద్యం దుకాణాల వద్ద ఓన్లీ క్యాష్ ..నో డిజిటల్ పేమెంట్స్ అంటూ బోర్డులు పెడుతున్నారని అన్నారు. సంపూర్ణ మద్య నిషేధంఅని అధికారంలోకివచ్చిన ఈ సిఎం సారా వ్యాపారిలా మారిపోయారన్నారు. జెపి వెంచర్స్ పేరుతో జగన్ బినామీలు ఇసుకను కొల్లగొట్టారని, దాదాపు రూ.40వేల కోట్లుదోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చేశారని, వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రంలో దాదాపు 30,196 మంది ఆడబిడ్డలు అదృశ్యమయ్యారన్నారు. ఒకవైపుఆత్మనిర్భర భారత్ అని దేశం అభివృద్ధి చెందుతుంటే.. పరిశ్రమలను, పారిశ్రామికవేత్తలను తీసుకొస్తుంటే.. మన రాష్ట్రంలో కొత్త పరిశ్రలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు పక్క రాష్ట్రాలు పారిపోతున్నాయని తెలిపారు.. అమర్ రాజా, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, రిలయెన్స్ ఎలక్ట్రిక్ యూనిట్ పక్క రాష్ట్రాలు వెళ్లిపోయాయని అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతి నెగిటివ్ గ్రోత్‌లోకి వెళ్లిపోయిందని పవన్ చెప్పారు.

**'పొత్తు' గెలవాలి: వైసిపి పోవాలి:**

డబ్బు మదంతో జగన్ అడ్డుఅదుపులేకుండా ప్రవర్తిస్తున్నారని, ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై దాడులకు తెగబడుతున్నారని పవన్ దుయ్యబట్టారు. అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేస్తున్నారని అన్నారు. బిజెపి కార్యకర్తల పొట్టల్లో కత్తులు దింపుతున్నారని, సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డిని హత్యచేసిన ప్రభుత్వం ఇదని అన్నారు. అక్రమంగా మాజీ సిఎం చంద్రబాబును అరెస్టు చేసిన ప్రభుత్వమిదని చెప్పారు. విశాఖలో జనవాణి కార్యక్రమంచేయకుండా తనను అడ్డుకున్నారని, ఈ ప్రభుత్వం పోవాలి.. ఉమ్మడి ప్రభుత్వం రావాలి..అని పవన్ పేర్కొన్నారు.

# కటౌట్లు తొలగించండి

>> నేటి మధ్యాహ్నం 3గంటల్లోపు రాజకీయ ప్రకటనలు కటౌట్లు తొలిగించాలన్నారు.అందుకు భిన్నంగా ఉన్నట్లు ఎక్కడ నుంచైనా ఆధారాలతో కూడిన ఫిర్యాదులు అందితే నిబంధనలను అనుసరించి చర్యలు తీసుకుంటామన్నారు.ప్రైవేటు ప్రదేశాల్లో నిబంధనలను అనుసరిచి 48గంటల లోపు రాజకీయ ప్రకటనలు,పోస్టర్లు,కటౌట్‌లను తొలిగించాలన్నారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ బృందాలు పర్యటించి కోడ్ నిబంధనలను పాటించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు.ఎక్కడైన నిబంధనలను ఉల్లంఘిస్తే వెంటనే తెలియజేసి,తగిన చర్యలు తీసుకోవాలన్నారు, "సీ విజిల్" ద్వారా అందే ఫిర్యాదులను సకాలంలో అంటే 100 నిమిషాల్లో పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు కోడ్ నిబంధనలను పాటించాలన్నారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరులో రాజకీయపార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న అక్కడి వీఆర్వోను సస్పెండ్ చేసామన్నారు. ఎన్నికల ఫిర్యాదులపై 24గంటల్లో చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర హైకోర్టులో దాఖలైన పలు కేసులపై తీసుకున్న చర్యలను ఆయన సమీక్షిస్తూ ఆయా కేసులకు సంబంధించి వాస్తవ నివేదికలను తనకు అందజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో పాటు,అదనపు సిఇఒ పి,కోటేశ్వరరావు,ఎమ్ఎన్ హరింధర ప్రసాద్, జాయిన్ సిఇఒలు కె,విశ్వేశ్వరరావు,ఎస్ మల్లిబాబు, సెక్షన్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
**DrawDate on:17/03/24**

| DAY - SINGAM SERIES Dr No:230 | DAY - KUIL SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 471513 | 1st Prize Rs.100000/- 287409 |
| 2nd Prize Rs.7000/- 32398 | 2nd Prize Rs.7000/- 04908 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17005 29053 33735 37099 42669 | 14901 21286 31102 33817 49242 |
| 53363 79143 86922 94738 99687 | 54280 64615 65545 74916 96914 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0859 1001 1139 1368 3339 3997 4998 | 1197 5444 5637 5710 5878 6021 6770 |
| 5005 7454 7694 | 7073 8610 9928 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2622 3847 3985 4815 5016 7200 7798 | 0101 0553 2563 2978 3052 6084 7012 |
| 8671 9278 9769 | 7197 9515 9700 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0083 1834 3303 4594 6126 7562 9261 | 0033 1959 3702 5079 6487 7667 9055 |
| 0215 1930 3438 4726 6348 7584 9347 | 0055 1988 3766 5124 6488 7691 9147 |
| 0237 1968 3489 4742 6504 7619 9454 | 0057 2390 3783 5209 6495 7708 9164 |
| 0248 2063 3709 5035 6515 7624 9499 | 0217 2483 4030 5259 6766 7717 9186 |
| 0320 2379 3728 5228 6556 7698 9530 | 0439 2508 4092 5274 6768 7830 9298 |
| 0382 2528 3731 5321 6652 7872 9549 | 0647 2864 4141 5315 6843 7890 9318 |
| 0398 2570 3741 5360 6658 8123 9553 | 0766 3050 4307 5467 6948 7912 9587 |
| 0578 2902 3887 5446 6829 8235 9802 | 1003 3111 4343 5480 7015 7943 9627 |
| 0580 3027 3898 5447 6857 8320 9947 | 1084 3123 4516 5524 7016 8060 9723 |
| 1016 3043 4075 5481 6954 8537 9976 | 1280 3214 4527 5537 7094 8123 9937 |
| 1163 3141 4125 5566 6970 8665 | 1365 3273 4645 5697 7132 8284 |
| 1325 3145 4155 5745 7086 8673 | 1566 3329 4699 6045 7456 8304 |
| 1363 3156 4220 5930 7131 8687 | 1781 3491 4750 6143 7501 8582 |
| 1396 3173 4264 6053 7406 9094 | 1873 3541 4991 6218 7534 8620 |
| 1757 3291 4534 6108 7545 9260 | 1900 3633 5025 6467 7583 8858 |

**ROSA DEAR SILVER SUNDAY**
**DrawDate on:17/03/24**

| DAY - ROSA SERIES Dr No:230 | DAY - DEAR SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.100000/- 758798 | 1st Prize Rs.100000/- 934176 |
| 2nd Prize Rs.7000/- 38108 | 2nd Prize Rs.7000/- 41547 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04309 10400 26184 26353 27867 | 07683 10210 39197 46023 47344 |
| 54716 55049 66876 76828 91270 | 50744 57126 76239 85283 99140 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0235 1489 1747 3216 3654 7021 7120 | 3906 4138 4236 5708 6261 6444 6471 |
| 7616 9261 9641 | 6783 8043 8795 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0385 0505 1341 2041 2485 3561 5897 | 0393 2103 3046 5625 5685 6031 6092 |
| 5947 8717 9778 | 6816 7522 7993 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0145 1864 2999 4566 5891 7025 8891 | 0218 2046 2994 4317 6040 7393 8856 |
| 0274 2167 3050 4674 5902 7195 8924 | 0347 2143 3076 4484 6107 7416 8899 |
| 0311 2312 3073 4676 5941 7213 9238 | 0387 2262 3119 4582 6417 7715 8925 |
| 0335 2361 3112 4844 6014 7367 9434 | 0583 2264 3202 4741 6466 7926 9250 |
| 0642 2379 3167 4883 6046 7407 9461 | 0682 2273 3213 4786 6472 8023 9319 |
| 0660 2390 3185 4908 6176 7421 9465 | 0858 2554 3232 4847 6675 8064 9480 |
| 0671 2466 3259 5052 6187 7453 9511 | 0911 2560 3248 4901 6858 8395 9485 |
| 0853 2470 3264 5098 6191 7588 9518 | 0924 2662 3338 4965 6871 8396 9802 |
| 0897 2471 3311 5139 6292 7627 9769 | 0952 2690 3747 5072 6935 8492 9835 |
| 0995 2653 3339 5334 6316 7908 9836 | 1030 2741 3849 5108 7069 8521 9905 |
| 1004 2692 3356 5371 6317 8088 | 1158 2801 4122 5463 7083 8528 |
| 1069 2866 3628 5592 6356 8329 | 1402 2865 4157 5681 7132 8546 |
| 1167 2926 4018 5626 6439 8474 | 1519 2906 4214 5691 7173 8548 |
| 1416 2941 4102 5678 6630 8505 | 1838 2907 4232 5744 7248 8621 |
| 1740 2955 4565 5839 7013 8749 | 1839 2986 4311 5857 7334 8813 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
**DrawDate on:17/03/24**

| DAY - THANGAM SERIES Dr No:230 | DAY - VAIRAM SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.100000/- 317215 | 1st Prize Rs.50000/- 843397 |
| 2nd Prize Rs.7000/- 76007 | 2nd Prize Rs.7000/- 70095 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 22675 31825 50483 55133 58397 | 08555 09470 44809 48207 53226 |
| 62334 68201 84842 91133 97528 | 55458 61618 68694 75302 90585 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0133 0279 1259 3111 3461 3684 4209 | 1217 2599 3277 3858 4069 6145 6256 |
| 4224 6107 6167 | 7615 7864 9688 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0663 2084 3095 3192 4089 4802 5241 | 0458 1117 2216 2899 3788 4691 5393 |
| 6088 6153 7005 | 7390 8370 8772 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 2080 3892 5404 6459 7879 9395 | 0119 2316 3505 4538 6221 7448 9237 |
| 0172 2209 3895 5413 6480 7978 9463 | 0603 2396 3547 4854 6287 7979 9262 |
| 0285 2374 4050 5497 6623 8110 9516 | 0629 2486 3632 4889 6389 8099 9409 |
| 0460 2440 4069 5548 6641 8118 9671 | 0808 2487 3637 4950 6425 8125 9482 |
| 0525 2478 4277 5671 6697 8407 9681 | 0840 2491 3696 4989 6532 8167 9559 |
| 0627 2522 4336 5698 6872 8514 9684 | 1061 2570 3705 5034 6544 8252 9562 |
| 0772 2651 4662 5734 6931 8550 9697 | 1138 2612 3785 5154 6720 8316 9816 |
| 1108 2677 4731 5743 6938 8587 9793 | 1327 2834 3888 5237 7048 8518 9879 |
| 1330 2976 4790 5892 7100 8728 9795 | 1411 2865 4219 5286 7139 8550 9940 |
| 1399 3223 4884 5907 7148 8778 9940 | 1550 2986 4240 5416 7231 8637 9993 |
| 1696 3360 4899 6048 7437 8902 | 1691 3317 4295 5531 7253 8759 |
| 1799 3410 4919 6093 7536 8921 | 2057 3326 4306 5690 7298 8837 |
| 1862 3452 4965 6296 7639 8951 | 2058 3337 4391 5769 7306 8934 |
| 1928 3582 5049 6402 7641 9105 | 2181 3456 4468 5819 7325 8962 |
| 1937 3811 5379 6449 7684 9114 | 2195 3463 4481 6130 7446 9133 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
**DrawDate on:17/03/24**

| DAY - NALLANERAM SERIES Dr No:230 | DAY - MANI SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 629204 | 1st Prize Rs.50000/- 192652 |
| 2nd Prize Rs.7000/- 70224 | 2nd Prize Rs.7000/- 84089 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05399 07529 09735 21664 38949 | 39319 58286 59794 63366 66762 |
| 39423 44552 57828 66098 86182 | 75989 81016 83624 98734 98923 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0157 0350 2394 5022 5237 5706 7138 | 1211 2597 2717 3150 3883 5603 6249 |
| 8471 8647 9050 | 6794 7005 9723 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 1383 1422 2657 3407 4273 8587 | 1813 4340 5569 6157 7204 7286 8354 |
| 8992 9315 9623 | 8975 8986 9668 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0086 1398 3575 5032 6244 8058 9221 | 0047 1452 3191 4561 6527 8297 9650 |
| 0548 1424 3590 5223 6368 8111 9294 | 0334 1478 3289 4662 6560 8404 9742 |
| 0655 1620 3652 5319 6646 8209 9312 | 0343 1888 3549 4694 6590 8529 9797 |
| 0726 1716 3670 5337 6862 8278 9443 | 0561 1890 3612 4768 6597 8549 9806 |
| 0869 1879 3780 5358 6921 8333 9495 | 0563 2028 3645 4867 6626 8574 9810 |
| 0897 1946 4059 5517 7163 8405 9838 | 0642 2115 3653 5023 7071 8590 9812 |
| 0908 1959 4087 5579 7189 8573 9901 | 0675 2293 3757 5295 7193 8738 9834 |
| 0950 2081 4157 5659 7240 8588 9910 | 0789 2410 3818 5546 7258 8882 9940 |
| 0983 2363 4372 5732 7299 8596 9968 | 0954 2480 4056 6061 7392 8885 9947 |
| 1005 3064 4443 5877 7644 8660 9983 | 1005 2564 4150 6063 7400 8924 9992 |
| 1014 3069 4562 6005 7671 8685 | 1065 2622 4273 6172 7651 8978 |
| 1086 3212 4716 6039 7819 8699 | 1111 2702 4325 6180 7758 9161 |
| 1147 3235 4814 6040 7844 8901 | 1153 2759 4332 6270 7877 9235 |
| 1200 3340 4951 6043 7974 9095 | 1361 2888 4483 6342 8063 9277 |
| 1313 3363 4966 6119 7976 9103 | 1387 3170 4555 6495 8285 9346 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
**DrawDate on:17/03/24**

| DAY - KUMARAN SERIES Dr No:230 | DAY - VISHNU SERIES Dr No:230 |
|---|---|
| 1st Prize Rs.50000/- 532161 | 1st Prize Rs.50000/- 838226 |
| 2nd Prize Rs.7000/- 62500 | 2nd Prize Rs.7000/- 52836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00308 00634 21867 34446 43448 | 01278 05567 13106 19989 26370 |
| 57933 61515 67478 74821 80222 | 33550 34778 50723 62093 93916 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0462 0628 2399 4881 6237 6455 7714 | 0451 0584 1567 3663 4300 5057 7678 |
| 8992 9094 9438 | 7732 8135 9968 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0438 0525 1958 4569 6925 7604 7624 | 0327 1598 2702 5341 5550 7024 7984 |
| 8016 8179 9192 | 8817 8845 8903 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0156 2110 3661 4922 6502 7862 9078 | 0331 1808 2866 4529 5951 7566 8950 |
| 0489 2301 3955 4958 6537 7989 9083 | 0333 1868 2930 4562 6439 7832 8969 |
| 0550 2324 3970 4963 6555 8041 9160 | 0348 1958 3059 4607 6486 7914 8984 |
| 0559 2464 3995 5043 6889 8089 9336 | 0370 2265 3238 4645 6594 7961 9063 |
| 0574 2527 3998 5115 6957 8121 9340 | 0414 2295 3240 4650 6723 7972 9131 |
| 0693 2599 4034 5249 6999 8218 9377 | 0638 2430 3335 4709 6742 8028 9265 |
| 0992 2689 4106 5285 7099 8351 9389 | 0662 2483 3354 4950 6833 8240 9423 |
| 1129 2928 4238 5304 7213 8354 9501 | 0716 2488 3502 5112 7116 8326 9611 |
| 1162 2989 4250 5420 7241 8363 9526 | 0757 2532 3828 5223 7188 8589 9740 |
| 1439 3166 4296 5558 7263 8612 9858 | 0761 2554 3839 5251 7360 8652 9872 |
| 1665 3364 4366 5811 7374 8734 | 0818 2623 4094 5318 7375 8711 |
| 1721 3543 4545 5943 7405 8845 | 0872 2740 4125 5339 7442 8712 |
| 1844 3547 4589 6308 7551 8859 | 0978 2808 4192 5374 7455 8788 |
| 1992 3570 4593 6424 7656 9005 | 0995 2816 4195 5522 7521 8829 |
| 2107 3625 4617 6487 7718 9031 | 1706 2856 4356 5834 7542 8870 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
**DrawDate on:17/03/24**

| SWARNALAXMI SERIES Dr No:230 | DAY - LION SERIES Dr No:89 |
|---|---|
| 1st Prize Rs.50000/- 468890 | 1st Prize Rs.50000/- 256834 |
| 2nd Prize Rs.7000/- 92480 | 2nd Prize Rs.7000/- 78881 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13564 24542 35197 35804 46920 | 12459 23264 34269 45436 45739 |
| 57645 68679 79591 79887 81575 | 56214 67708 78604 89324 91400 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1128 3563 3948 4362 5038 5109 8323 | 1110 1474 1834 3478 3732 3845 4374 |
| 8584 9271 9828 | 6403 9068 9534 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1676 3699 3747 4380 5082 6057 6305 | 0342 1500 1851 1860 2279 2326 3080 |
| 6329 8764 9528 | 3192 5890 6275 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1508 2914 4310 5780 7526 8936 | 0130 1708 3614 5299 6416 7968 9113 |
| 0016 1581 2933 4345 5921 7560 9059 | 0451 1803 3640 5393 6451 8030 9164 |
| 0227 1652 2989 4359 5988 7607 9177 | 0547 1927 3720 5527 6599 8039 9255 |
| 0363 1906 3019 4900 6026 7835 9373 | 0649 1994 3799 5601 6670 8279 9319 |
| 0423 2071 3096 5030 6136 7838 9392 | 0763 2000 4355 5619 6700 8308 9399 |
| 0477 2297 3142 5247 6318 7930 9401 | 0780 2443 4575 5659 6730 8369 9444 |
| 0495 2339 3233 5249 6326 7932 9407 | 0818 2467 4591 5689 6828 8489 9623 |
| 0860 2431 3422 5282 6509 8115 9413 | 0867 2496 4621 5714 6902 8490 9748 |
| 0940 2485 3926 5351 6603 8356 9550 | 0968 2561 4774 5738 6968 8508 9797 |
| 1096 2605 4017 5357 6758 8507 9723 | 1035 2611 4877 5802 7105 8598 9896 |
| 1130 2641 4036 5496 7122 8569 | 1081 3060 4907 5968 7319 8669 |
| 1180 2645 4088 5516 7126 8683 | 1410 3284 4917 6086 7477 8791 |
| 1183 2701 4143 5530 7176 8721 | 1588 3295 4983 6153 7546 8811 |
| 1191 2842 4217 5591 7349 8740 | 1617 3512 5136 6332 7726 8928 |
| 1213 2900 4288 5625 7384 8920 | 1707 3536 5196 6347 7817 8929 |



ఆదివారం బొప్పూడి 'ప్రజాగళం' బహిరంగ సభలో ప్రధాని మోడీతో సంభాషిస్తున్న మాజీ సిఎం చంద్రబాబు. చిత్రంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

# పట్టం కట్టండి

>> ఈ ముగ్గురి ఆశీర్వాదం మనకి లభించి మనం అధికారంలోకి రావాలి అని అన్నారు. ధృఢమైన నిర్ణయాలు తీసుకునేందుకు దైవబలం ఉండబోతోందని అన్నారు. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయని మోడీ తెలిపారు. ఈ ఫలితాల్లో ఎన్డీఏ కూటమి 400కిపైగా సీట్లు సాధించుకోవాలని అన్నారు. అభివృద్ధి చెందే భారత్ సాకారం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధి బాటలో ఎపిని నడిపించుకుందామని అన్నారు. మీరంతా నడుం బిగించి ఎన్డీఏకి 400 సీట్లు వచ్చేలా చూడాలని అన్నారు.. ప్రాంతీయ భావాలతో పాటు జాతీయ భావంతో ఎన్డీఏ నడుచుకుంటుందని మోడీ వ్యాఖ్యానించారు.. ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం పెరిగిందని తెలిపారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర భవిష్యత్‌కు చేసిన కృషి అనిర్వచనీయమని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి లక్ష్యం వికసిత్ భారత్ అని, అభివృద్ధి చెందిన భారత్,లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని అన్నారు.. ఆ లక్ష్యంలో భాగంగా ఆంధ్ర రాష్ట్రాన్నికూడ అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. డబుల్ ఇంజిన్‌తో రాష్ట్రాన్ని పురోభివృద్ధిలో నడిపించుకుందామని అన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దేశంలోని ప్రజలందరికీ సేవ అందించటమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.. ప్రతి పేదవాని గురించి ఆలోచించే ప్రభుత్వం మాది అని అన్నారు. దేశ జనాభాలో 30 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చామని అన్నారు.. ఎన్డీఏ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి 10 లక్షల ఇళ్లు ఇచ్చామని అన్నారు. పల్నాడు ప్రాంతంలోని పేదలకు 5 వేల పక్కా ఇళ్లు కేటాయించామని మోడీ తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఎపిలోని కోటి మందికి శుద్ధమైన మంచినీరు అందించేందుకు కృషిచేశామని ప్రధాన తెలిపారు.. ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదల ఆరోగ్యాన్ని పరిరక్షించామని అన్నారు..ఎపిలో కోటిన్నర మందికి ఉచిత వైద్యం అందిచామని మోడీ తెలిపారు. ఎపిలో యువతలోని నైపుణ్యాన్ని తట్టిలేపే విద్యా కేంద్రంగా మార్చాలని భావించామని, గుంటూరులో ఎన్ఐడిఎం, పాలసముద్రంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ అండ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్, తిరుపతిలో ఐఐటి, కర్నూలు, శ్రీసిటీలో ట్రిపుల్ ఐటిలు, విశాఖపట్నంలో ఐఐఎం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ, మంగళగిరిలో ఎయిమ్స్, విజయవాడలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్స్, తాడేపల్లిగూడెంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,విజయనగరంలో ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని ప్రధాని మోడీ తెలిపారు.. ఆ సంస్థలన్నీ ఎపిలో ఏర్పాటు చేసి, రాష్ట్ర యువతను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేలా ఏర్పాటు చేశామని తెలిపారు.

## వారం - వర్జ్యం

**తేది: 18-03-2024,సోమవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
నవమి రా 10:50 , ఆరుద్ర సా 6:10
వ,ఉ 07:09 -8:53,
దు:మ 12:48 - 01:36, 2) మ 3:13-4:01
శుభసమయం-లేదు,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం:**సాంకేతిక విద్య పై ఆసక్తి కలుగును.నూతన వ్యాపారం ప్రారంభించి విజయం సాధిస్తారు.

**వృషభ:**పనుల్లో పురోగతి సాధిస్తారు.ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:**గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.రాజకీయ పైరవీలు లభిస్తాయి. పరీక్షల్లో విజయం.

**కర్కాటకం**: పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**సింహం**: వృత్తి, వ్యాపారాలలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి.

**కన్య**: బంధువులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించుకుంటారు.

**తుల** : వ్యవహారాలలో విజయం సాధిస్తారు.ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు అనుకూలం.

**వృశ్చికం:**వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**ధనుస్సు**: నూతన కార్యక్రమాలు చేపడతారు. కోపతాపాలకు దూరం. ప్రయాణాలలో అసౌకర్యం.

**మకరం** :పనులలో ఎదురైన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**కుంభం:**దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం, ఆనందం కలిగిస్తుంది.కార్య జయం.

**మీనం** వ్యవహారాలలో విజయం సాధిస్తారు.ఉద్యోగ, వివాహ ప్రయత్నాలు కలిసి వచ్చే కాలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కొం, హైదరాబాద్

# నేటినుంచి ఒంటిపూట బడులు

>> జరిగే కేంద్రాలకు ఇదే నిబంధన వర్తిస్తోంది. జాతీయ,పండుగ సెలవు దినాల్లో తప్పించి టెన్త్ పరీక్ష కేంద్రాలు నిర్వహించే పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుంది.టెన్త్ పరీక్షలు పూర్తయిన తరువాత ఈ పాఠశాలల్లోను ఉదయం 7.45గంటల నుంచి 12.30గంటల వరకు తరగతులు నిర్వహిస్తారు.పాఠశాలల్లో వివిధ తరగతుల విద్యార్ధులకు విద్యాశాఖ ఆదేశాలకు అనుగుణంగా నిర్దేశిత తేదీల్లో ఈ లోపుగా తుది పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. వాటి మూల్యాంకన ఫలితాలను పాఠశాలల వేసవి సెలవులను ప్రకటించేలోపుగా అంటే ఈ విద్యాసంవత్సరం ముగింపు రోజుకు అందచేయాల్సి ఉంటుంది.ఒంటి పూట బడుల నిర్వహణ సమయానికి అనుగుణంగానే ఆయా తరగతుల పరీక్షలు జరుగుతాయి.

# నేటినుంచి టెన్త్ పరీక్షలు

>> 19న సెకండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్ 22న లెక్కలు,23న ఫిజికల్ సైన్స్,26న బయాలజీ, 27న సోషల్ స్టడీస్‌లు జరుగుతాయి.టెన్త్ ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు ఈనెల 28,30 తేదిల్లో పరీక్షలు నిర్వహిస్తారు.పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏపీ పరీక్షల నిర్వాహణ విభాగం చర్యలు తీసుకుంది.పేపరు లీకేజీ ఆరోపణలు రాకుండా విద్యాశాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరిటెంటెండ్లు,ఇతర అధికారులు సైతం పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకు రాకుండా నిషేధించారు. 130 పరీక్షా కేంద్రాలను సమస్యాత్మకంగా గుర్తించి సిసి కెమెరాలు ఏర్పాటు చేసారు.ఈ విద్యాసంవత్సరం(2023-24) టెన్త్ పరీక్షలకు 7,25,620 మంది విద్యార్థులు హాజరవుతున్నారు.ఇందులో రెగ్యూలర్ విద్యార్థులు 6,23,092 మంది ఉన్నారు. గత ఏడాది పరీక్షలు తప్పి ఎన్‌రోల్ అయిన విద్యార్థులు 1,02,528 మంది ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3473 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు.పరీక్షా కేంద్రాల లోపలికి విద్యార్థులకు 8.45గం.ల వరకు అనుమతి ఉంటుంది,సాంకేతిక విజ్ఞానంతో ప్రశ్నా పత్రాలు లీక్ కాకుండా ఉండేందుకు ప్రతీ ప్రశ్నా పత్రానికి యూనిక్‌కోడ్ కేటాయించారు. యూనిక్ కోడ్ ద్వారా ఏ సెంటర్ నుంచి ఎవరు పేపరు లీక్ చేసారో తెలుసుకునే అవకాశం ఉంటుంది.హాల్ టిక్కెట్లు చూపితే టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం చేసే సౌకర్యం ఏర్పాటు చేసారు.రాష్ట్ర స్థాయిలో 0866-2974540 నెంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. పదో తరగతి పరీక్షల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక పరిశీలకున్ని ఏర్పాటు చేసారు.10వ తరగతి పరీక్షల నిర్వాహణకు 3473 చీఫ్ సూపరింటెండెంట్లు,3473 డిపార్ట్‌మెంటల్ అధికారులు 35119 మంది ఇన్విజిటేర్లను నియమించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి పరీక్షా కేంద్రంవద్ద మంచినీటి టెంట్లు ఏర్పాట్లు చేసారు.ఈ నెల 31నుంచి స్పాట్ వాల్యుయేషన్ జరుగుతుంది.



# అసెంబ్లీ, శాసనమండలిని ప్రొరోగ్ చేసిన గవర్నర్

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ 15వ శాసనసభ,శాసనమండలిని ప్రొరోగ్ చేస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేసారు.ఆ మేరకు గవర్నర్ నోటిఫికేషన్‌ను గెజిట్‌లో ప్రచురించారు.ఏపీ అసెంబ్లీ,శాసనమండలి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు గత నెలలో జరిగాయి. మొత్తం మూడు నెలల కాలానికి సమావేశంలో బడ్జెట్‌ను ఆమోదించారు.ఆ తరువాత అసెంబ్లీ సమావేశాలను స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజులు నిరవధికంగా వాయిదా వేసారు.దేశవ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరుగనుండగా ఏపీలో 4వ దశలో ఏపీలో ఒకే రోజున అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. ఏపీలో ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుందని తెలిపారు.ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18న జారీ అవుతుంది.అదే రోజున నామినేషన్లు ఏప్రిల్18న ప్రారంభమవుతాయి, వీటికి స్వీకరణకు తుది గడువు ఏప్రిల్25తో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన ఏప్రిల్26న జరుగుతాయి, నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఏప్రిల్29న జరుగుతుంది, ఎన్నికల పోలింగ్ మే13న జరుగుతుంది, ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగుతుంది,ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ 15వ శాసనసభ, శాసన మండలిని ప్రొరోగ్ చేస్తూ ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేసారు.ఇవి తక్షణం అమలులోకి వస్తాయి. తిరిగి ఎన్నికలు పూర్తయి, ఫలితాలు వెలువడి 16వ అసెంబ్లీ ఏర్పడే వరకు ప్రొరోగ్ ఉత్తర్వులు అమలులో ఉంటాయి.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

### ఇద్దరు వ్యక్తుల అరెస్ట్, ఒకరు పరార్

### ట్రైనీ డీఎస్పీ వల్లెం విష్ణు స్వరూప్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, రావులపాలెం, మార్చి 17, ప్రభాతవార్త :** ఏజన్సీ ప్రాంతం నుంచి కారులో అక్రమంగా గంజాయి తరలిస్తుండగా ఆదివారం రావులపాలెం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. మండల పరిధిలోని ఈతకోట సమీపంలో కారుతో సహా 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. మరొక వ్యక్తి పరారయ్యాడు. ట్రైనీ డీఎస్పీ వల్లెం విష్ణు స్వరూప్ ఆదివారం సాయంత్రం రావులపాలెం పోలీస్ స్టేషన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి నుంచి తిరుపతికి కారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు జాతీయ రహదారిపై ఈతకోట వద్ద డీఎస్పీ విష్ణు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. రావులపాలెం వైపు నుంచి తణుకు వైపు వెళ్తున్న కారును ఆపి తనిఖీ చేయగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. అయితే పోలీసుల తనిఖీలతో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిని వెంబడించి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయగా, మరొక వ్యక్తి పరారయ్యాడు.

కారుతో సహా 202 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని రావులపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పరారైన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టామని డీఎస్పీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.10 లక్షలు ఉంటుందని చెప్పారు. నిందితులు ఒడిస్సా రాష్ట్రంలోని మల్కాన్ గిరి జిల్లా కెందుగుడాకి చెందిన దమ కొంతేరి, ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కుంహారాస్ గ్రామా నికి చెందిన సతీశ్ విశ్వాస్‌గా గుర్తించామని తెలిపారు. నిందితులను కొత్తపేట కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ తనిఖీల్లో రావులపాలెం టౌన్ సిఐ సిహెచ్ ఆంజ నేయులు, ఎస్సైలు ఎం. ప్రేమ్‌కుమార్, దేవర జ్వాల సాగర్, కానిస్టేబుల్స్ పి.విజయ్‌కుమార్, గంటా గోపి, పి. త్రిమూర్తులు, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు కాదు ఊర్లు నిర్మించాం: సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 17, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలనలో పేదలకు ఇండ్లు నిర్మించటం కాదని, ఊర్లే నిర్మిస్తున్నామని, రాష్ట్ర చరిత్రలో 31 లక్షల ఇండ్లు నిర్మించిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆయన మాట్లాడుతూ అర్హులైనవారందరికి ఇండ్లు, నాడు-నేడు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌళిక సదుపాయాల కల్పన పనులను అద్వితీయంగా నిర్వహించినట్లు చెప్పారు. తొర్రగుంటపాలెంలో నిరుపేదలు 165 మందికి ఇండ్ల పట్టాలు ఇస్తుంటే తెలుగుదేశంపార్టీ వారు దొంగ పట్టాలతో కోర్టులో కేసువేసి అడ్డుకున్నారని, వాస్తవాలు తెలుసుకున్న కోర్టు అనుమతి ఇవ్వటంతో నేడు 165 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీచేశామన్నారు.

**నేను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలుతీర్పు చెపుతారు : ఉదయభాను:**ఐదేండ్ల కాలంలో నిరంతరం అభివృద్ధి కోసం తాను పడిన తపన, చేసిన అభివృద్ధి, ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికి అందిన సంక్షేమ ఫలాలు గమనించిన తర్వాతనే నాకు ఓటు వెయ్యండని ప్రజలను నిజాయితీగా ఓట్లు కోరుతానని జగ్గయ్యపేట నియోజకవర్గ సిట్టింగ్ ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. పోటీచేసిన ఐదువిడతల్లో మూడు సార్లు ఎంఎల్ఏగా గెలిచి రెండు సార్లు ప్రభుత్వవిప్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సీనియర్ కాపు నాయకునిగా ఉదయభాను జిల్లాస్థాయిలో అందరికి సుపరిచితులే.

అయితే దాదాపు ఏడు పదుల వయసులో కూడా అలుపులేకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి పరిశ్రమిస్తున్న ఉదయభాను ఈదఫా కూడా విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. పార్టీ ఇమేజ్ కంటే వ్యక్తిగత ఇమేజ్ హెచ్చుగా కలిగివున్న ఉదయభాను తిరిగి టిడిపి అభ్యర్ధి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తోనే 2019 ఎన్నికల్లో మాదిరిగా తలబడనున్నారు. ఉదయభానును అభ్యర్థిగా ప్రకటించటంతోనే వైఎస్ఆర్‌సిపి శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది.

చేసిన అభివృద్ధి, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండటం, వారి సమస్యలను తన సొంత సమస్యల కంటే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పరిష్కరింపజేయటం తన వ్యక్తిత్వమని ఆ నిబద్ధతే తన విజయానికి బాట అవుతుందని ఉదయభాను ధీమా వ్యక్తంచేశారు.

# రూ.40 లక్షల నగదు పట్టివేత

### జగ్గయ్యపేట చెక్‌పోస్టు వద్ద బస్సులో ప్రయాణిస్తున్న ఇరువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**జగ్గయ్యపేట, మార్చి 17, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు హైవే పోలీస్ చెక్‌పోస్టువద్ద బస్సులో రూ.40 లక్షల నగదు తరలిస్తున్న ఇరువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారంసాయంత్రం ఇరువురు వ్యక్తులు హైదరాబాద్‌నుండి రాజమహేంద్రవరానికి బస్సులో ప్రయాణిస్తున్నారు. అయితే రాష్ట్ర సరిహద్దుగావున్న గరిక పాడు చెక్‌పోస్టు వద్ద పోలీసులు ఎన్నికల కోడ్ అనుసరించి వాహనాలను తనిఖీచేస్తున్న క్రమంలో జగ్గయ్యపేట సిఐ ఎం జానకీరామ్ సిబ్బందితో తనిఖీచేస్తుండగా ఇరువురు వ్యక్తులు చెరో రూ.20 లక్షల నగదు కలిగివున్నారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవటంతో నగదు స్వాధీనపర్చుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవాణితోనే ప్రముఖులకు శ్రీవారి బ్రేక్ దర్శనం

**తిరుమల, మార్చి 17 ప్రభాతవార్త ప్రతినిధి :**దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికలకమిషన్ కోడ్ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి.ఈ కారణంగా ఇది వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధిధులు సిఫార్సులపై తిరుమల శ్రీవారి బ్రేక్ దర్శనాలతోపాటు ఆర్జిత సేవల టిక్కెట్లు భక్తులు పొందేవారు.ఇప్పుడు ఎన్నికల కోడ్‌తో ప్రజాప్రతినిధుల సిఫార్సులకు బ్రేక్ పడింది. అయితే ప్రముఖులు ఎవరైనా రానున్న మూడు నెలల కాలంలో తిరుమలేశుని బ్రేక్ దర్శనాలు కోసం ఇబ్బంది పడే పరిస్థితులు లేవు. ఆ స్థానంలో శ్రీవాణి ట్రస్టు క్రింద విఐపి బ్రేక్ టిక్కెట్లుపొంది శ్రీవారి విఐపి బ్రేక్ దర్శనమ చేసుకునే వెసులుబాటు టిటిడి కల్పించింది.ప్రస్తుతం శ్రీవాణిబ్రేక్ దర్శనాలు రోజువారీగా సుమారు 2వేల వరకు టిక్కెట్లు జారీచేసి ఉదయంవేళ బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. ఇందులో ఆఫ్ లేన్‌లో తిరుమలలో 400టిక్కెట్లు జారీ అవుతున్నాయి. విమానాశ్రయంలో 100టిక్కెట్లు జారీ చేస్తున్నారు. బ్రేక్ దర్శనాలు సుమారు 3గంటలకు పైగా కల్పిస్తున్నారు. ఇప్పుడు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనాలు అపరిమితంగా జారీ చేసేందుకు టిటిడి కసరత్తు చేసింది. నూతన విధానం ఆదివారం నుండి అమలులోకి వచ్చింది. ఇప్పుడు శ్రీవాణి బ్రేక్ దర్శనాలు పొందే భక్తులు కూడా వారి ఆధార్‌తో నేరుగా తిరుమలకు చేరుకుని అదనపు ఈఓ క్యాంపు కార్యాలయంలో టిక్కెట్లు పొందాల్సి ఉంటుంది. శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు కోసం భక్తులు ఒక్కక్కరు 10,500/- రూపాయలు కౌంటర్‌లో జమ చేయాల్సి ఉంటుంది.



## విరాళాలిస్తే దాతల పేరు డిస్‌ప్లే

### స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించే భాగ్యం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రిందదాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు. తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం రూ.8లక్షలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రిభోజనం కోసం 15లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాతపేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతల కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది.

**తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ, అన్నం, కూర, సాంబారు, రసం,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసపాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు.

# జాతి సమగ్రతలో వైద్యరంగం కీలకపాత్ర

### ఆరోగ్య వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుమిత శంకర్ అయ్యన్నార్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 17,ప్రభాతవార్త :**ఆంధ్రప్రదేశ్‌లో అందుతున్న వైద్య సేవలు జాతి సమగ్రతను నిలిపేలా ఉన్నాయని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుమిత శంకర్ అయ్యన్నార్ పేర్కొన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఎమర్జింగ్ ట్రెండ్స్ అర్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు



ఆదివారం ముగిసింది.సదస్సులో పాల్గొన్న సునీత శంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ ఆరోగ్య రంగం,వైద్యరంగం విస్తృతమయ్యాయని ప్రతి ఒక్కరిలో ఆరోగ్యం పట్ల అవగాహన పెరుగుతుందన్నారు.వైద్యరంగంలో ఆరోగ్య విశ్వవిద్యాలయం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రానున్న రోజుల్లో ఈ రంగంలో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నట్లు వివరించారు.మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి పిడియాట్రిక్స్ విభాగాధిపతి, పరిశోధన డాక్టర్ వేపకొమ్మ దీప్తి మాట్లాడుతూ రోగి సంరక్షణ బాధ్యత పూర్తిగా ఆయా ఆస పత్రులదే అన్నారు.భోపాల్‌లోని ఏయిమ్స్ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ హాస్పటల్స్‌లో నాణ్యత ప్రమాణాలకు గుర్తింపు చాలా అవసరమని తద్వారా మరింత నాణ్యమైన వైద్యసేవలు రోగులకు అందించవచ్చని వివరించారు. ముంబైలోని హ్యూమన్ కేర్ వరల్డ్ సంస్థ నుంచి డాక్టర్ డి.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ వైద్యరంగాన అనేక సవాళ్ళతో కూడిన అవకాశాలు ఉన్నాయని వినూత్నంగా ఆలోచించేవారికి ఈ రంగం అద్భుత ప్రగతిని అందించగలదని వివరించారు.గుంటూరు జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ బి.పి.కుమార్ మాట్లాడుతూ నేడు ప్రభుత్వరంగ ఆస్పత్రులు కూడా అక్రిడిడేషన్‌కు వెళ్ళి వారి నాణ్యత ప్రమాణాలను, మెరుగైన వైద్యసేవలను అందించేందుకకు గుర్తింపు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.కెఎల్ యూనివర్సిటీ అంతర్జాతీయ సంబంధాల కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం.కిషోర్‌బాబు జాతీయ, అంతర్జాతీయ సా ్ధయిలో వైద్యరంగంలో సంభవిస్తున్న మార్పులను,సవాళ్ళను,బ్లూ ఓషన్ టెక్నాలజీ వినియోగాన్ని వివరించారు.ఈ మూడు రోజుల సదస్సుకు దేశ నలుమూలల నుంచి అనేక పరిశోధన పత్రాలు వచ్చాయని సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు.ఈ అంతరా ్జతీయ సదస్సులో ముగ్గురు వైస్ చాన్సలర్‌లు వివిధ వైద్యరంగ ప్రముఖులు, వైద్యరంగ నిపుణులతో పరిశోధన అభ్యాసాలను వివరిం చడం గమనార్హంగా పేర్కొన్నారు. అనంతరం సర్టి ఫికేట్ ప్రధాన కార్యక్రమంలో గాంధీ అధ్యాయన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కె.సోమశేఖర్ సర్టిఫికేట్లను ప్రధానం చేశారు.

ఈ సదస్సులో విభాగం అధ్యా పకులు,డాక్టర్ పి.శ్రీనివాస్,డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ సాదిక్ అహ్మద్, డాక్టర్ డేవిడ్‌రాజు, డాక్టర్ చుండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ సమక్షంలో టిడిపిలోకి యామిజాల



నారా లోకేష్ ను కలిసిన యామిజాల తదితర బ్రాహ్మణ నేతలు

**విజయవాడ, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బ్రాహ్మణ నేత యామిజాల నరసింహమూర్తి నారా లోకేష్ సమక్షంలో ఆదివారం వైసిపిని వదిలి టిడిపిలో చేరారు. నారా లోకేష్ ఆహ్వానం మేరకు మర్యాద పూర్వకంగా కలిసిన బ్రాహ్మణుల స్థితిగతులు వివరించగా నారాలోకేష్ చలించిపోయారు. లోకా సమస్తా సుఖినోభవంతు అని కోరుకునే బ్రాహ్మణులకు గత ఐదు సంవత్సరాలుగా వైసిపి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నరకం చూపించిందని వైసిపి ప్రభుత్వం కూలిపోక తప్పదని స్పష్టం చేశారు. 2014లో పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు బ్రాహ్మణవెల్ఫేర్ కార్పొరేషన్ చేశారన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ 2024లో తాము అధికారం చేపట్టగానే బ్రాహ్మణ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. వేదపండితులకు, పురోహితులకు విద్యపూర్తి కాగానే మూడేళ్ళ పాటు నిరుద్యోగభృతి ఇస్తామని, దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని ఆగమ మండలిని ప్రక్షాళన చేస్తామన్నారు. ప్రతి ప్రైవేటు దేవాలయం దేవదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తీసుకొచ్చి ప్రతి ప్రైవేటు అర్చకునికి కనీస వేతనాలు అమలు చేస్తామన్నారు. పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించి ప్రతి పురోహితునికి బీమా, హెల్త్‌కార్డుల పంపిణీ చేస్తామన్నారు. ప్రధాన దేవాలయాల్లో మహా నివేదనకు వంట బ్రాహ్మణులకు కనీస వేతనం రు.30వేలు ఇచ్చి పాకస్వామి పోస్టులు పునరుద్దరించి ఆలయ సంప్ర దాయాలు కాపాడతామన్నారు. బ్రాహ్మణకార్పొరేషన్‌లో అన్ని పథకాలను పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఒక్కో పురోహితుడు, ఒక్కో వేదపండితులు లక్షమంది కార్యకర్తలతో సమానమని, తెలుగుదేశం పార్టీని, ఉమ్మడి బిజెపి, జనసేన అభ్యర్ధులను గెలిపించాలన్నారు. 2024లో తాము ప్రభుత్వం ఏర్పాటు చేయగానే యామిజాల వంటివారి సలహాలు సనాతన సంప్ర దాయాల రక్షణకు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా యామిజాలతో పాటు వచ్చిన అనేకమంది బ్రా హ్మణ ప్రముఖులకు టిడిపిలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో టిడిపి నేతలు టిడి జనార్ధన్, బుచ్చి రాంప్రసాద్, ఆనందసూర్య పాల్గొన్నారు.



## తిరుమలేశుని తెప్పోత్సవాలకు సకలం సిద్ధం

### 20నుండి ఐదురోజులు పుష్కరిణిలో ఉత్సవాలు

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పవిత్రమైనస్వామివారి పుష్కరిణిలో ఐదురోజుల పాటు జరిగే తెప్పోత్సవాలకు సకల ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏడాదిలో ఐదురోజులు జరిగే ఈ సాలకట్ల తెప్పోత్సవాలకు అవసరమైన తెప్పను టిటిడి ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్, ఉద్యానవనవిభాగం సమన్వయంగా రూపొందిస్తారు. ఈ ఏడాది కూడా తెప్పను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే తెప్పకు నాలుగువైపులా దేవతామూర్తుల ప్రతిరూపాలు ఏర్పాటు, విద్యుద్దీపాలంకరణలు, పుష్కరిణి చుట్టూ దశావతారాలు ప్రతిరూపాయలు విద్యుద్దీపాలతో పూర్తిచేశారు. తెప్పోత్సవాలు జరిగే ఐదురోజులు పుష్కరిణి దేదీప్యమానంగా కాంతులీనుతుంది. ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతా లక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢ వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు, జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణీనీటిపై మూడు ప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడు చుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.

# వాగ్దానాల అమలు

>> జగన్ సచివాలయ ఉద్యోగులకు రాజధానిలో స్థలాలు కేటాయిస్తానని వాగ్దానం చేసారు.ఈ సరిగ్గా ఈ వాగ్దానం అమలుకు సిఎం జగన్ ఎన్నికల కోడ్‌కు కొంచెం ముందుకు జీవో విడుదల చేయించారు.అప్పటికే స్థల కేటాయింపు జరిగింది. అమరావతిలోని పిచ్చుకలపాలెం గ్రామ పరిధిలో ఉద్యోగులకు స్థలాలు కేటాయిస్తున్నట్లుగా సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మీ జీవోను విడుదల చేసారు.

ఉద్యోగులకు ఇచ్చే స్థలాల విస్తీర్ణం ధర 2019లో ప్రభుత్వ ఉద్యోగులకు రాజధానిలో స్థలాలు కేటాయిస్తూ ఇచ్చిన జీవోల్లోని నిబంధనల ప్రకారమే ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇక ప్రభుత్వం పిల్లల సంరక్షణ సెల బవులకు ప్రభుత్వ ఉద్యోగినులు ఎప్పుడైనా వినియోగిం చుకునేలా అనుమతిస్తూ ప్రభుత్వం నిన్న ఉదయమే ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో పిల్లలకు 18 ఏళ్లు వచ్చేలోపు వినియో గించుకోవాలనే గరిష్ట పరిమితి ఉండేది. దీన్ని సడలించి పదవీ విరమణ పొందేలోపు ఎప్పుడైనా వినియోగించుకునేందు అవ కాశం కల్పించింది. రాష్ట్ర ఉద్యోగుల గ్రూపు బీమా పథకంలోని పొదుపులకు 7.1శాతం వడ్డీరేటు చెల్లించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.2023 జూలై నుంచి 2024 మార్చి 31 వరకు వడ్డీరేటు వర్తింపచేసింది. మరణించిన వీఆర్‌ఎల తరపున వారి కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.15వేలను, రూ.25వేలకు పెంచుతూ రెవెన్యూశాఖ నిన్న ఉదయమే ఉత్తర్వులు జారీ చేసింది. ఇతర ప్రభుత్వ ఉద్యోగస్తుల కుటుంబాలకు చెల్లించేలాగ వీరికీ ఇవ్వాలని గత జూన్‌లో రెవెన్యూ సర్వీస్ అసోషియేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ ఉత్తర్వులు ఇస్తున్నట్లు జీవో 145లో పేర్కొంది.

మరెన్నో హామీలకు సంబంధించి రెండు రోజులకు ముందు సిఎం జగన్ అధికారులతో కీలకంగా చర్చించి జీవో అమలులోకి తెచ్చినట్లు సమాచారం, అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన వాగ్దానాన్ని అనుసరించి పీఆర్సీని అమలు పరిచే క్రమంలో ఎపి కనీస వేతనాల సలహామండలి సభ్యుడిగా అనంతపురం జిల్లాకు చెందిన మంజునాథ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నిర్ణయం కూడా కోడ్ రావడానికి కొద్ది గంటల ముందు ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసింది.స్వతంత్ర సభ్యుడి హోదాలో ఆయన నియామకం జరిగింది. ఆయన పదవీకాలం రెండేళ్లు ఉంటుంది,వివిధ విభాగాలల్లో కోడ్ అమలులోకి ముందే కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం క్రమబద్దీకరించింది.

# దేశవ్యాప్తంగా నం.1 స్థానంలో 'ప్రజాగళం' ట్రెండ్

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవ్యాప్తంగా నంబర్ 1స్థానంలో టిడిపి,బిజెపి, జనసేన నిర్వహించిన 'ప్రజాగళం' హ్యాష్‌ట్యాగ్ ట్రెండవుతోంది. ఈ మూడు పార్టీల పొత్తును ఆహ్వానిస్తూ వేలసంఖ్యలో ట్వీట్లతో పలువురు నెటిజన్లు మద్దతుతెలుపుతున్నారు. ప్రజాగళం, ఎపి వెల్కమ్స్ మోడీ, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్, టిడిపి, జనసేన, బిజెపి విన్నింగ్ హ్యాష్ ట్యాగ్‌లు కూడ ట్రెండింగ్‌లో నిలిచాయి.

# స్వచ్ఛభారత్‌తోనే అందరికీ ఆరోగ్యం


### షార్‌లో స్వచ్ఛత పక్వాడా 2024

**శ్రీహరికోట (తడ), మార్చి 17 ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్‌తో అందరూ ఆరోగ్యంగా ఉంటారని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో స్వచ్ఛతా పక్వాడా 2024 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ ప్లాగింగ్ రన్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక అర్జున హాల్ వద్ద ఎస్ఆర్‌సి క్లబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. షార్ ఉద్యోగులు పెద్దసంఖ్యలో ప్లకార్డులు చేతబూని అందరూ స్వచ్ఛ భారత్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేస్తూ ప్రదర్శన జరిపారు. శ్రీహరికోటలోని వివిధ ప్రధాన కేంద్రాలలో వీరు స్వచ్ఛభారత్‌పై ప్రచారం చేశారు. షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, ఇతర శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. పినాకిని నగర్‌లో డిప్యూటీ డైరెక్టర్ పి.సునీల్, పులికాట్ నగర్‌లో జనరల్ మేనేజర్ ఎస్. శంభుప్రసాద్, స్వర్ణముఖి నగర్‌లో డిప్యూటీ డైరెక్టర్ ఎస్ఐ ముత్తుచెజియన్‌ల ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరిగాయి. పలుచోట్ల చిన్నారులు కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్‌ను పాటించిన వారికి ఈ సందర్భంగా కొన్ని మెమొంటోలు కూడా అందజేశారు.



స్వచ్ఛత కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తున్న శాస్త్రవేత్తలు

# గేట్‌లో 359 ర్యాంకు సాధించిన శ్రీచరణ్



**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగర నివాసి ఆయన ఆకుల శ్రీచరణ్ ఈ సంవత్సరం అఖిల భారత గేట్ ఇంజనీరింగ్ పరీక్షలో 359వ ర్యాంక్ సాధించారు. ప్రముఖ ట్రావెల్స్ సంస్థ మునిరత్నం ట్రావెల్స్ అధినేత మునిరత్నం శ్రీనివాసులుకు శ్రీచరణ్ మేనల్లుడు అవుతారు. తల్లిదండ్రులు రాధాదేవి, డాక్టర్ రత్నకుమార్ కృషి, ప్రోత్సాహంతో చరన్ పట్టుదలతో చదివారు. ఈయన ప్రత్యేకించి గేట్ మెకానికల్ విద్యార్థులకు ఇంటి వద్దనే కోచింగ్ ఇస్తూ ఇంతటి ర్యాంక్ సాధించడం విశేషం. ఇది వరకు 2019 గేట్ పరీక్షలో కూడా 255వ ర్యాంక్ సాధించారు. ఎన్ఐటి సురత్కల్ నుంచి 2019 సంవత్సరం మెకానికల్ విభా గంలో ఉత్తీర్ణులైన శ్రీచరణ్ రెండుసార్లు సొంతంగా ఇం తటి ర్యాంక్ సాధించడం ద్వారా అతని ప్రతిభను గుర్తు చేసు కోవచ్చు. కృత్రిమ మేధ (ఎఐ), ఆర్థిక మాంధ్యంలో తరచుగా ఉద్యోగాలలో కోత పడటం, యువతకు కొత్త ఉద్యోగాలు దొరకక పోవడం మనం గమనిస్తున్నాం. ఇటువంటి అస్థిర కాలంలో మంచి నిలకడ కలిగిన ఉద్యోగాలు పొందడానికి గేట్ అనేది ఉత్తమమైన మార్గం అని శ్రీచరణ్ విశ్వసిస్తున్నారు.

వార్త

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధి కనపరచగల ఏకైక సాధనం.

-ఛార్లెస్ కాధరింగ్

# 'పనామా'కు గడ్డుకాలం!

ప్రపంచవాణిజ్యంలో జలరవాణా కూడా అత్యంత కీలకంగా ఉంటుంది. భారీ నౌకలుసైతం ప్రయాణించగలిగే కాలువలల్లో నీరు ఇంకిపోతుం టే ఇక జలరవాణాకు అడ్డుకట్టవేసినట్లే అని భావిం చాల్సి ఉంటుంది. సూయెజ్ కాలువలో ప్రయాణించే నౌకలపై హౌతీ దాడులు ఎక్కువ జరుగుతుండటంతో ఇప్పుడు ప్రధాన రవాణా మొత్తం సూయెజ్ కాలువ మీదుగానే సాగాల్సివస్తోంది. అలాంటిది ఇప్పుడు భారీనౌకల రవాణాకు వీలుకాకుండా ఈ కాలువలో నీళ్ల ఇంకిపోతున్నాయి. దీనితో వాణిజ్యనౌకలు, రవాణా నౌకలు రాకపోకల కు తీరనినష్టం వాటిల్లుతోంది. లాకులద్వారా నీటిమట్టాన్ని పెంచినౌకలు సాఫీగా సముద్రంలోకి వెళ్లేలా చూస్తున్నా అది తాత్కాలికమే. పసిఫిక్, అట్లాంటిక్ సముద్రాలను కలిపే మరో జలసంధి పనామాకాలువ. ఈకాలువ గుండా వెళ్లడంవల్ల జలరవాణాలోకూడా సమయం కలిసివస్తుంది. కొలంబియా, ఫ్రాన్స్, అమెరికా దేశాలకు సంబంధించిన నౌకలేకాకుండా ఇతరప్రధాన అగ్రరాజ్యాల నౌకలు కూడా ఈ జలసంధి గుండానే వెళుతుంటాయి. ఈకాలువ గుండా పదేళ్లక్రితం సాలీనా 14వేలకుపైగా నౌకలు వెళ్లాయి. జల రవాణాపరంగా మొత్తం 333.7 మిలియన్ టన్నుల సరుకురవాణా జరిగింది. పదేళ్లక్రితం నాటికి ఈ కాలువలో 8.15లక్షల నౌకలు ప్రయాణించాయని సమాచారం రికార్డయింది. ప్రపంచంలోని ఏడువింతల్లో ఒకటిగా ఇప్పటికీ అంతర్జాతీయ నిపుణులు పేర్కొంటుంటారు. లాకులద్వారా నీటిమట్టాన్ని పెంచడం ఆ తర్వాత తగ్గించి నౌకలుసాఫీగా సముద్రంలోకి వెళ్లేలా పనామా కాలువను నిర్మించారు. ప్రస్తుతం పనామా కాలువలో81.20అడుగుల నీటి మట్టంచేపుతోంది. ఇంకా ఐదు అడుగులు అయినా ఎక్కువ ఉండాలని జలవనరుల నిపుణులు చెపుతున్నారు. వర్షపాతం తక్కువ కావడంతో పనామా కాలువలో నీళ్లింకిపోతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత ఏడాది అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. సాధారణ సగటుకంటే కాలువ ప్రాంతంలో 41శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ఈప్రభావం సాలీనా జరిగే 27వేల కోట్ల డాలర్ల కార్గోరవాణాపై చూపిస్తోంది. ప్రతిరోజూకూడా 36నౌకలు తగ్గకుండా ప్రయాణిస్తుంటాయి. కానీ నీటి మట్టం తగ్గిపోవడంవల్ల 24కు మించి వెళ్లడంలేదు. వచ్చే ఐదేళ్లలో 850కోట్ల డాలర్లపెట్టుబడులతో నీటిమట్టాలు ఇంకిపో కుండా జాగ్రత్తలు తీసుకునే ప్రాజెక్టులు చేపడుతున్నట్లు కాలువ అథారిటీ చెపుతున్నా తక్షణమే అమలు కావాల్సిన ప్రాజెక్టులు చేపట్టే అవసరాన్ని నొక్కిచెపుతున్నాయి. వాస్తవానికి పనామా ప్రాంతంలో వర్షాలు ఎక్కువగా పడుతుంటాయి. ప్రపంచంలో తగ్గినట్లేఇక్కడకూడా వర్షపాతం తగ్గుతోంది. ఫలితంగా పనామా కాలువపై ఈప్రభావం పడుతోంది. ఇప్పుడు జలవనరుల సంరక్షణ అనేది ముఖ్యం. సముద్ర మట్టానికి ఎగువన నిర్మించిన లాకుల ద్వారా పనామా కాలువలో సరుకురవాణానౌకలు ప్రయాణించి గుటెన్, అలాజ్యూలా సరస్సులను దాటుకుంటూ సముద్రంలోకి వెళతాయి. ఇలా వెళ్లే నౌకలకోసం 50 మిలియన్ గ్యాలన్ల నీటిని వినియోగించాలి. నీటి వినియోగం తగ్గించే ఆధునిక లాకులను నిర్మించినా ఇవి60శాతం నీటిని ఆదాచేస్తాయి. అయితే ఈ లాకుల రిపేర్లు అతి సంక్లిష్టమైన ప్రాజెక్టు. అందుకు ప్రత్యామ్నాయంగా అధికారులు క్రాస్‌ఫిల్లింగ్ అంటే ఒక లాకులోని నీటిని మరో లాకులో వినియోగించుకునే వ్యవస్థను ఏర్పాటు చేసారు. అయినాకూడా నౌకల రవాణాకు అడ్డంకి ఏర్పడుతోంది. వర్షాకాలంలో నీటినిసంరక్షించి వేసవిరోజుల్లో నీటిసరఫరా సాఫీగా సాగేందుకు ఇండోరివర్‌వద్ద డ్యామ్‌కట్టి పనామా కెనాల్‌కు ప్రధాన రిజర్వాయరుగా ఉన్న గుటెన్ సరస్సులోకి పైపులద్వారా వదలాలని నిర్ణయించారు. దీనివల్ల నౌకల ట్రాఫిక్ రోజుకు 12నుంచి 15కు పెరుగుతుందని అంచనా. అయితే ఈప్రాజెక్టుకు ప్రభుత్వఅనుమతి రాలేదు. ప్రపంచ వాణిజ్యరంగం ఈ ఏడాది మొత్తం అస్థిరంగానే మారింది. ఒక్కొక్క షిప్పింగ్ కంపెనీకి పనామా కాలువ నీటిమట్టం పడిపోయిన కారణంగా కనీసం రెండు మిలియన్ టన్నులుఉత్పత్తుల రవాణా ఆగిపోతోందని తెలుస్తోంది. వాస్తవ రవాణాకంటే 49శాతం పడిపోయిందని షిప్పింగ్ యాజమాన్యాలు సైతం చెపుతున్నాయి. పసిఫిక్ అట్లాంటిక్ సముద్రాల మధ్య జరిగే సరుకు రవాణాకు కీలకంగా ఉన్న ఈ పనామాకాలువలో నీటిమట్టంమరింత ఇంకిపోతే ప్రత్యామ్నాయం చూసుకోవాల్సి ఉంటుంది. మూతపడిందంటే మాత్రం సరుకురవాణాకు మరింత ఎక్కువ సమయం, ఎక్కువ డబ్బుకూడా ఖర్చవుతాయి. రోడ్డు, రైలుమార్గాల ద్వారాచేసే రవాణాతో ఖర్చుపెరుతుంది. అంతిమంగా ఈ భారంమొత్తం వినియోగదారుడిపైనే పడుతుందన్నది నిర్వివాదాంశం. ఈ జలరవాణాను అభివృద్ధిచేయాలంటే ముందు రెబెల్‌దాడులను నివారించాల్సిన అవసరం ఎంతోఉంది. జలరవాణాపై ఎలాంటిప్రభావం పడకుండా ఉండాలంటే భద్రతకు అత్యంత ఎక్కువప్రాధాన్యం ఇవ్వాలి. లేనిపక్షంలో ఇప్పుడు సూయెజ్ కెనాల్ ప్రయాణించే నౌకలపై జరుగుతున్నట్లే రెబెల్‌దాడులు పెరిగిపోతాయి. ఫలితంగా జలరవాణాకు ట్రేడర్లు అంతగా ప్రాధాన్యత ఇవ్వరు. ప్రధాన జలసంధిలపై పడుతున్నఈప్రభావం పైరేట్స్‌వల్ల కొంతయితే, నీటిమట్టాలు ఇంకిపోవడం వల్ల మరికొంత నష్టం వాటిల్లుతోంది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లోనే ఈకాలువ గుండా వెళుతున్న రవాణా నౌకలకు పూర్తిస్థాయి భద్రతతోపాటు సజావుగా నౌకలుప్రయాణించే విధంగా నీటిమట్టాలను సరిచూడాల్సిన బాధ్యత ప్రధాన దేశాలపైఉంది. అందుకు కొత్త ప్రాజెక్టులకు అవసరవమైతే నిధులు కూడా దండిగాసమకూర్చాలి. అదే జరగనిపక్షంలో సాలీనా30వేల కోట్లడాలర్లకుపైగా జరిగే సరుకురవాణాకు తీవ్రవిఘాతం కలుగుతుందని వాణిజ్యదేశాలు గుర్తించాలి.

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్


# లోక్‌సభ ఎన్నికల్లో 'గాలి' మారుతుందా?

**రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఎంపీల చొరవ తో పోరాటంతో ఒత్తిడితో తెలంగాణ రాష్ట్రం కేంద్రం నుండి ఏమి సాధించలేకపోయిందనేది వాస్తవం. కాబట్టి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంకోసం రాష్ట్ర ప్రయోజనాల సాధ నకోసం పనిచేసేవారిని లోక్‌సభకు పంపిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా కేంద్రంతో ఘర్షణాత్మక వైఖరి అవలంభించడం వలన రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే చెప్పాలి. కొత్త ప్రభుత్వం కొత్తగా ఎన్నిక కాబోతున్న ఎంపీ లైన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి వారధిగా పని చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారని ఆశిద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

లోక్‌సభకి జరగబోయే ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు సమాయత్తమవుతున్నట్లుగా కనిపిస్తుంది. తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితులలో జరిగే లోక్‌సభ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్‌ఎస్, బిజెపిలకు లోక్‌సభ ఎన్నికలలో గెలుపు ప్రతిష్టాత్మకంగా మారిన నేపథ్యంలో గెలుపు కోసం మూడు రాజకీయ పార్టీలు సర్వశక్తులు వడ్డబోతున్నాయి. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలిచిన సానుకూలతతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా మోడీకి అనుకూలంగా ఉన్న రాజకీయ వాతావరణంతో బిజెపిలు లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమవుతుంటే బిఆర్‌ఎస్ మాత్రం శాసన ఎన్నికలలో ఎదురైన ఓటమినుండి బయటపడి లోక్‌సభ ఎన్నికలలో గెలిచి తన ఉనికిని చాటుకోవాలనే వ్యూహంతో బరిలోకి దిగుతుంది. తెలంగాణరాష్ట్రం ఏర్పాటైన తర్వాత జరిగిన 2014, 2019 లోక్‌సభ ఎన్నికలలో భారత రాష్ట్రసమితి మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది. కానీ ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో బిఆర్‌ఎస్ ఓటమి తరువాత రాష్ట్రంలో వేగంగా మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికలలో ఏ పార్టీ ఆధిపత్యాన్నిప్రదర్శించబోతుంది? ఏ పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలువబోతుందనే అంశంపై రాజకీయ వర్గాలలో విస్తృతమైన చర్చ జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికార కాంగ్రెస్‌పార్టీ 2014 లోక్‌సభ ఎన్నికలలో 2లోక్‌సభ స్థానాలు 2019 లోక్‌సభ ఎన్నికలలో మూడు స్థానాలు మాత్రమే గెలువగలిగింది. కానీ 2023లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి మెజార్టీ లోక్‌సభ స్థానాలను సాధించబోతుందనే అభిప్రాయాలను వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 14లోక్‌సభ స్థానాలలో గెలుపొందుతుందనే ధీమాని వ్యక్తం చేస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలలో దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తన సత్తాచాటిన విధంగానే లోక్‌సభ ఎన్నికలలో కూడా దక్షిణ తెలంగాణ నుండి ఐదు లోక్‌సభ స్థానాలలో గెలవడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న17లోక్‌సభ స్థానాలలో ఏడు లోక్‌సభస్థానాలలో కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా విజయం సాధించే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒక్క హైదరాబాద్ లోక్‌సభ స్థానం మినహా 16 లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ బలంగానే కనిపిస్తుంది. శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 39శాతం ఓట్లను సాధించి అధికారంలోకి వచ్చిన ఈ మూడు నెలలు కాలంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలతో పాటు 6 గ్యారంటీలను అమలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలలో తన ఓటు బ్యాంకును మరింత పెంచుకునే అవకాశాలే కనిపిస్తున్నాయి. 2004లో, 2009 లోక్‌సభ ఎన్నికలలో ఉమ్మడిఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్‌పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలువడంతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్‌పార్టీ తిరుగులేని నేతగా ఎదిగారు. అదే క్రమంలో లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలిస్తే కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో బలం పెరగటమే కాదు కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డి ఒక బలమైన నేతగా ఎదిగే అవకాశాలు కూడా లేకపోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత తొలి ప్రభుత్వంగా దరిదాపు ఒక దశాబ్దంపాటు పాలకపక్షం



గా ఉన్న బిఆర్‌ఎస్ 2023లో మూడోసారి జరిగిన శాసనసభ ఎన్నికలలో పరాజయం పాలైన తరువాత పార్టీ క్రమంగా బలహీనపడుతున్న ఛాయలు కనపడుతున్నాయి. బిఆర్‌ఎస్ పార్టీ ఓటమిపాలన తర్వాత ఎంపీలు, ఎంపీపీలు, జడ్పీఛైర్మన్లు, మున్సిపల్ ఛైర్మన్లు, మేయర్లు, ద్వితీయ శ్రేణినేతలు, రాష్ట్రస్థాయి నాయకులు పార్టీ మారటంతోపాటు ఇప్పటికే ఏడుగురు శాసనసభ్యులు అధికార పార్టీకి టచ్‌లోకి వెళ్లిన నేపథ్యం, ప్రధాన ప్రతిపక్ష నేతగా బిఆర్‌ఎస్ పార్టీని ముందుండి నడిపించాల్సిన కెసిఆర్ రాజకీయంగా క్షేత్రంలో ప్రజలలో లేకపోవటం బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందనే విషయాన్ని కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లిన నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కొని గతంలో గెలిచిన 9లోక్‌సభ స్థానాలను నిలబెట్టుకుని తనఉనికిని కాపాడుకోవటం బిఆర్‌ఎస్‌కి కత్తిమీదసామే. పది సంవత్సరాలు మంత్రిగా పని చేసిన కెటిఆర్ కూడా ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి దేశ ప్రధాన మంత్రిరాష్ట్రానికి వస్తే స్వాగతం పలికి రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లటాన్ని కూడా తప్పుపట్టి ప్రజలలో పలచనైనారు. ప్రభుత్వం మారిన ఈ మూడు నెలలు కాలంలో ప్రధాన ప్రతిపక్షంగా నిర్మాణాత్మకంగా వ్యవహరించడంలో బిఆర్‌ఎస్ తప్పటడుగులు వేస్తుందనే చెప్పాలి. బిఆర్‌ఎస్ సైన్యాధ్యక్షుడు లేని సైన్యంలాగా కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎంఐఎం సహకారంతో బిఎస్‌పితో పొత్తుపెట్టుకుని లోక్‌సభ ఎన్నికలను ఎదురుకోవాలనే ప్రయత్నాలు పెద్దగా ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవచ్చు. రెండు లేదా మూడు లోక్‌సభ నియోజకవర్గాలలో మాత్రమే గెలువగలిగే అవకాశాలు కల్పిస్తున్నాయి. మూడోసారి బిజెపి కేంద్రంలో అధికారంలోకి రాబోతుందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మోడీ చరిష్మాతో తెలంగాణ రాష్ట్రంలో గత లోక్‌సభ ఎన్నికలలో నాలుగు లోక్‌సభ స్థానాలు గెలిచిన విధంగా ఈసారి కూడా గతంలో కంటే మెరుగైనఫలితాలు సాధిస్తామనే ఆశలపల్లకిలో బిజెపి ఉన్నట్లుగా కనిపిస్తుంది. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్రసభ ఎన్నికలలో ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా కామారెడ్డి లాంటి శాసనసభ నియోజకవర్గంలో అటు కెసిఆర్ ఇటు రేవంత్‌రెడ్డిని ఓడించి బిజెపి అభ్యర్థి గెలుపొందటంతో పాటు తన ఓటు బ్యాంకుని ఏడు శాతం నుండి 14శాతానికి పెంచుకోవడంతో బిజెపిశ్రేణులలో ఆత్మవిశ్వాసం పెరిగిందనే చెప్పాలి. ప్రస్తుతం తనవ్యూహంతో బలమైన అభ్యర్థుల్ని బిజెపి బరిలోకి దింపుతుందనే చెప్పాలి. దక్షిణాదికి గేట్‌వే లాంటి తెలంగాణ రాష్ట్రంలో మరింత బలం పెంచుకొని బిఆర్‌ఎస్‌ని వెనుకకు నెట్టి కాంగ్రెస్‌పార్టీకి బలమైన ప్రత్యేర్థిగా ఎదగాలనేదే దీర్ఘకాలిక రాజకీయలక్ష్యంగా కనిపిస్తుంది. తెలంగాణ లాంటి విభజన రాష్ట్రానికి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడగలిగే పనిచేసే ఎంపిలు కావాలనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా క్రియాశీలకంగా పనిచేసిన ఎంపీలు రాష్ట్రం ఏర్పాటైన తరువాత విభజనచట్టంలో పొందుపరిచిన హామీలను రాబట్టడంలో నిధులను ప్రాజెక్టులను తేవటంలో ఎంపీలు అదేస్ఫూర్తితో ఈ దశాబ్దకాలంలో పనిచేయలేదనేది వాస్తవం. తెలంగాణ రాష్ట్రం నుండి 17మందిలోక్ సభ సభ్యులు 8మంది రాజ్యసభ సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నా విభజన చట్టంలో పొందుపరిచిన హామీల విషయంలో రైల్వే ప్రాజెక్టుల విషయంలో, నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులకు నిధుల సేకరణ విషయంలో జాతీయ విద్యాసంస్థల సాధనలలో వెనబడిన జిల్లాలకు నిధుల సాధనలో పట్టణ అభివృద్ధి ప్రాజెక్టుల సాధానలలో ఎంపీల నిష్క్రియాప్రియాతత్వం వలన రాష్ట్రానికి నష్టం జరిగిందనే చెప్పాలి. రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత ఎంపీల చొరవతో పోరాటంతో ఒత్తిడితో తెలంగాణ రాష్ట్రం కేంద్రం నుండి ఏమి సాధించలేకపోయిందనేది వాస్తవం. కాబట్టి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంకోసం రాష్ట్ర ప్రయోజనాల సాధనకోసం పనిచేసేవారిని లోక్‌సభకు పంపిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా కేంద్రంతో ఘర్షణాత్మక వైఖరి అవలంభించడం వలన రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే చెప్పాలి. కొత్త ప్రభుత్వం కొత్తగా ఎన్నిక కాబోతున్న ఎంపీలైన రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి వారధిగా పని చేసి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతారని ఆశిద్దాం. •

# కాలుష్య నియంత్రణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగన భట్ల

భౌతిక వ్యవస్థలు లేదా జీవ క్రియలకు అస్థిరత, అసమానత, హానిలేదా అసౌకర్యం కలిగించేవిధంగా కిలుషితాలను పర్యావరణంలోకి విడుదల చేయడాన్ని కాలుష్యం అంటారు. నిప్పును పుట్టించటాన్ని నేర్చుకున్న శిలాజ సంబంధిత కాలం నుండి కూడా పర్యావరణంపై మానవాళి ప్రభావం కొంతవరకుఉంది. మానవ వ్యర్థాలు నదులు లేదా నీటి వనరులను కొంత మేరకు కలుషితం చేసాయి. మధ్య కాలాల చివరిలో జనాభా పెరిగి, పట్టణాలలో ఎక్కువగా కేంద్రీకృతం అవ్వటం వలన తయారుగా ఉన్న కాలుష్యానికి ఎక్కువగా ఆస్కారం ఇచ్చింది. కొన్ని ప్రాంతాలలో వాయు కాలుష్యం స్థాయిలు ఆరోగ్య సంబంధ విషయాలుగా గుర్తించబడ్డాయి. నివాస ప్రాంతాలలో నీటి కాలుష్యం శుద్ధి చేయని మానవ వ్యర్థాల నుండి వ్యాధుల వ్యాప్తికి ఒక ప్రధాన మధ్యవర్తి. హద్దులు లేని వాతావరణం స్వభావం, మహాసముద్రాల అనివార్యత భూతాపం విషయంతోపాటుగా కాలుష్యాన్ని ఒక గ్రహస్థాయిలో అమలు చేయడానికి కారణం అయింది. వాయుకాలుష్యం ముఖ్యంగాసరైన వెలుతురు కావలసిన, కర్రనుకాల్చటం ప్రక్రియ ద్వారా వచ్చిందే. శుభ్రమైన తాగే నీటి వనరులు విసర్జితాల ద్వారా కలుషితం అవ్వటం లేదా విషపూరితం కావడం చాలా సులువుగా మరణాలకి కారణం అయింది. కలుషితం అయ్యే ప్రక్రియ సరిగా అర్థం చేసుకోబడలేదు. చాలా ఎక్కువగా విసర్జితాల ద్వారా జరిగిన కలుషితం, కాలుష్యం ప్రధాన కారణాలు అయ్యాయి. ఇంగ్లాండుకి చెందిన రాజుఎడ్వర్డ్ 1 లండన్లో 1272లో ఒక చట్టం చేయడం ద్వారా సముద్ర బొగ్గును మండించటాన్ని నిషేధించాడు. ఇంగ్లాండ్‌లో వాయుకాలుష్యం ఒక పెద్దగా సమస్యగా మారిపోయింది. 1858లో థేమ్సా గొప్ప దుర్వాసనతో ఒక ప్రాచీన నీటి నాణ్యత



సమస్యలను నమోదు చేసింది. ఇది తరువాతి కాలంలో లండన్ మురుగునీటి వ్యవస్థ నిర్మించడానికి కారణం అయింది. అణుయుద్ధం పరిణామాలు, పరీక్షలు రేడియోధార్మికత ప్రభావాన్ని ప్రస్ఫుటం చేయడంతో రెండవ ప్రపంచ యుద్ధం తరువాత కాలుష్యం ఒక ప్రధాన విషయంగా అయింది. తరువాత 1952లో లండన్‌లో ఒక సాంకేతికమైన ఘోర ప్రమాదం అయిన గొప్ప పొగమంచు కనీసం ఎనిమిది వేల మంది ప్రజలను చంపివేసింది. ఈ సామూహిక సంఘటన పరిశుభ్ర వాయుచట్టం 1956వంటి కొన్ని ప్రధాన ఆధునిక పర్యావరణ చట్టాలకు కారణం అయింది. పర్యావరణ కాలుష్యానికి పారిశ్రామిక విప్లవం జన్మను ఇచ్చింది. గొప్పకార్మాగారాల ఉద్భవం, అధిక ప్రమాణాలలో బొగ్గు, ఇతరశిలాజ ఇంధనాల వినియోగం మొదలైనవి ఊహించని విధంగా వాయు కాలుష్యానికి కారణం అయ్యాయి. పెరిగిపోతున్న మానవ వ్యర్థాల భారానికి అధిక మొత్తంలో పారిశ్రామిక రసాయనిక వ్యర్థాలను అదనంగా చేర్చాయి. పర్యావరణంపై మానవ ప్రభావం తగ్గింపునకు ఆశించే పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ ఉద్యమాలను అభివృద్ధి చేస్తాయి. కాలుష్య దుష్ప్రభావాల నుండి పర్యావరణాన్ని రక్షించడానికి ప్రపంచవ్యాప్తంగా చాలాదేశాలు, వివిధ రకాలైన కాలుష్యాలను నియంత్రించడానికి, అదేవిధంగా కాలుష్య దుష్ప్రభావాల తగ్గించడానికి వివిధ చట్టాలను అమలు చేశాయి. కాలుష్య నియంత్రణ అర్థం గాలి, నీరు, మట్టిలోకి విడుదలను, విసర్జనను నియంత్రించడం, కాలుష్య నియంత్రణ లేకపోతే, వ్యవసాయం, గనుల తవ్వకం, తయారీ, రవాణా, ఇతర మానవ క్రియలు మొదలైన వాటి నుండి వచ్చే వ్యర్థ పదార్థాలు పోగైనా లేదా చెల్లాచెదురుగా ఉన్నా అవి పర్యావరణాన్ని నాశనం చేస్తాయి. కాలుష్య నియంత్రణ కన్నా కాలుష్య నివారణ ఎక్కువగా

# ప్రజావాక్కు



## ఒకే దేశం ఒకే ఎన్నికలు

ఒకే దేశం ఒకే ఎన్నికల విధానంపై మాజీ రాష్ట్రపతి కోవింద్ ఆధ్వర్యంలో ఏర్పడిన కమిటీ తన నివేదికను సమర్పించింది. వేల కొద్దీ పేజీల నివేదిక స్థూలంగా ఈ విధానాన్ని సమర్థించింది. ఈ విధానం వల్ల జరిగే మేళ్లు ఏమిటన్నవి ఇప్పటికే కేంద్రంలో అధికార పార్టీ చెప్తూ వస్తున్నవే. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. దేశమంతా ఎన్నికలు జరపడం పెద్ద క్రతువు. అదే అన్నిఅంచెల ఎన్నికలు ఒకేసారి జరపడంఅంటే మరీ కష్టం. ముఖ్యంగా శాసనసభలకు, స్థానికసంస్థలకు కూడా ఏక కాలంలో జరపడం వల్ల రాష్ట్ర స్థానిక అంశాలు జాతీయఅంశాల ముందు ప్రాముఖ్యత కోల్పోతాయి. జాతీయ అంశాలే కీలకమైన ప్రాంతీయ పార్టీలు నష్టపోతాయి. ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. ఏక కాలంలో ఎన్నికల వల్ల ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందని, పాలనలో మధ్య మధ్య అవాంతరాలు తగ్గుతాయని అంటున్నారు. ప్రజాభిప్రాయానికిప్రాధాన్యతఇవ్వడం ముఖ్యం అయినప్పుడు అది నాణ్యంగా ఎలా ప్రతి బింబిస్తుంది అన్నది ఏ విధానం ద్వారా ఎక్కువ సాధ్యమన్నది చూడాలి గానీ ఏది సౌలభ్యమో, ఏది ఖర్చు తక్కువో చూడకూడదు.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

## ప్రభుత్వ బడుల్లో ఐబి సిలబస్

ఎపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ ఐబి సిలబస్ ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం హర్షణీయం. ఈ మేరకు విద్యాశాఖ, ఐబి అధికారుల మధ్య ముఖ్యమంత్రి సమక్షంలో ఒప్పందంజరిగింది. ఈ ఒప్పందం ప్రకారంవచ్చే విద్యాసంవత్సరంలో ఐబి బోధనపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. 2025 జూన్ నుంచి ఒకటో తరగతిలో ఐబి సిలబస్ బోధన ప్రారంభమవుతుంది. ఏటా ఒక్కో తరగతికి సిలబస్‌విస్తరిస్తారు. రాబోవు తరాలకు నాణ్యమైన విద్యను అందించడానికి ఈ ఒప్పందం ఉపకరిస్తుంది.

- ఎమ్.శంకర్ శర్మ, హైదరాబాద్

## ఆహార కల్తీని అరికట్టాలి

ఆహారకల్తీలో తెలంగాణరాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నట్లు జాతీయ నేరగణాంక సంస్థ తాజా నివేదిక స్పష్టం చేసింది. ఇకనైనా యంత్రాంగాలు మేల్కోవాలి. కఠిన చర్యలు తీసుకోవాలి. ఆహార కల్తీని అరికట్టాలి.

- ఎన్.రాజేష్, పాల్వంచ

## గిరిజన కుటుంబాలపై అకృత్యాలు

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో కొన్నినెలలుగా సందేశ్‌ఖలీ గిరిజనులపై ఆకృత్యాలు జరుగుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడందారుణం. ఇందులో అధికారతృణమూల్ కాంగ్రెస్ కార్యకర్తల ప్రమేయం ఉందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ ఆకృత్యాలను కనిపెట్టేందుకు వెళ్లిన నిజనిర్ధారణ బృందాన్ని పోలీసులు మధ్యలో ఆపేసి, అరెస్టు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. టిఎంసికి వ్యతిరేకంగా ఓటు వేసినందుకు పేద గిరిజన కుటుంబాల నుంచి ఉపాధి వేతనాలను బలవంతంగా లాక్కున్నారని, దానిని అడ్డుకున్నందునే గిరిజనులను అధికార పార్టీ కార్యకర్తలు వేధింపులకు పాల్పడుతున్నార్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 10 కిలోమీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో వెయ్యి మందికిపైగా గిరిజన, గిరిజనేతరుల భూములను అక్కడి భూకబ్జాదారులు బలవంతంగా లాక్కున్నట్లు ఆరోపణలున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పెరుగుతున్న అసమానతలు

ఉజ్వల, ప్రధానమంత్రి అన్న యోజన ప్రధాన మంత్రి జన్‌దన్ యోజన లాంటి పథకాలు ఫలించి భారత్ నేడు పేదరిక రేఖలో మెరుగుపడింది. కానీ భారతదేశంలో మూడుశాతం జనాభా చేతిలో 60 శాతం సంపద పోగుపడడం వల్ల పేదరిక అసమానతలు పెరిగిపోతున్నాయి. అందువల్లనే భారత్ ఇంకా అమృతకాలంలోను మధ్యస్థాయి ఆదాయ దేశంగా ఉన్నది. కాబట్టి సుస్థిర సమ్మిళిత ఆదాయ దేశంగా పరిణమించాలి అంటే ఆదాయం వికేంద్రీకృతం కావాలి.

–కె.రమణారావు, నల్గొండ జిల్లా

## సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కు అమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర నరపధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడా లేవు. మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు.

-కె. సతీష్‌రెడ్డి, వరంగల్‌జిల్లా

# ప్రపంచ మానవాభివృద్ధిలో మనం మెరుగుపడేదెప్పుడు?

డి.జె.మోహన్‌రావు

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యు.యన్.డి.పి) బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్ మార్చి 13న రీఇమేజినింగ్ కోపరేషన్ ఇన్ ఎ పోలరైజ్డ్ వరల్డ్ 2023-24 నివేదికను విడుదల చేసింది. ఇది 2021-22 మానవ అభివృద్ధి నివేదిక ఫలితాలపై రూపొందించబడింది. ప్రపంచ మానవాభివృద్ధి సూచిక –హెచ్‌డిఐ)లో స్విట్జర్లాండ్ మొదటిస్థానంలో నిలిచింది. సంపన్న దేశాలు రికార్డుస్థాయిలో మానవాభివృద్ధిని సాధించగా పేదలలో సగంమంది కొవిడ్-19 సంక్షోభానికి ముందు ఉన్న ప్రగతిస్థాయి కంటే దిగువనే ఉన్నారని ఈ నివేదిక వెల్లడించింది. గ్లోబల్ ఓవరాల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌విలువ 2019లో కంటే ఎక్కువ ఉందని నివేదిక పేర్కొంది. కానీ ఇతర ప్రపంచసంక్షోభాలతో కలిపిన కొవిడ్-19 మహమ్మారి ప్రభావాల నుండి ప్రపంచంపూర్తిగా కోలుకుందని దీని అర్థంకాదు. ప్రపంచ దేశాలు కొవిడ్ సంక్షోభానికి ముందు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు(సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్- యస్.డి.జి) 2030 సంవత్సరం నాటికి సాధించే దిశలో ఉండేవి. కానీ కొవిడ్-19 వంటి సంక్షోభాలు పురోగతిని వెనక్కు నెట్టాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతం 2019 సంవత్సరం ముందు అంచనాల కంటే తక్కువ అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి. సంపన్న దేశాలు పుంజుకునే సంకేతాలను చూపుతుండగా పేదలుకష్టాల్లో ఉన్నారని నివేదిక సూచిస్తుంది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఒ.ఇ.సి.డి)లోని అన్ని సభ్య దేశాలు 2019మానవ అభివృద్ధి సూచిక స్థాయిని అధిగమించాయి. కానీ తక్కువ అభివృద్ధి చెందిన దేశాలలో కేవలం రెండులో ఒక దేశం మాత్రమే సంక్షోభానికి ముందు ఉన్న హెచ్‌డిఐ స్థాయిలను పునరుద్ధరించగలిగాయి. ఈ పాక్షిక అసంపూర్ణ, అసమాన పునరుద్ధరణ పేదలలో వెనుకబాటుతనం అసమానతలను పెంచి ప్రపంచ స్థాయిలో రాజకీయ ధ్రువాన్ని కలిగించింది. దీని మూలాన ప్రమాదకరమైన గ్రిడ్ లాక్ ఏర్పడింది. ప్రజల అవసరాలను తీర్చేచట్టాలను ఆమోదించడంలో ఇబ్బంది ఉండే పరిస్థితిని గ్రిడ్‌లాక్ అని అంటారు. ఇది సమిష్టి చర్యల ద్వారా అత్యవసరంగా పరిష్కరించ ఏదిఏమైనప్పటికీ ఆసియా-పసిఫిక్ ప్రాంతం మానవ అభివృద్ధి పురోగతికి ఒక ప్రత్యేక ప్రాంతంగా ఉద్భవించింది. ప్రపంచవ్యాప్తంగా అసమానత మళ్లీ పెరుగుతోందని నివేదిక పేర్కొంది. 20 సంవత్సరాల తర్వాత ధనిక, పేద దేశాల మధ్య అంతరం 2020నుండి విస్తరించడం ప్రారంభమైంది. ఈ ప్రపంచ అసమానతలు అంతరాలను సృష్టించాయి. దాదాపు 40 శాతం ప్రపంచ వస్తువాణిజ్యం మూడు దేశాల అంతకంటే తక్కువ దేశాలలో కేంద్రీకృతమైఉంది. 2021లో ప్రతి మూడు అతిపెద్ద టెక్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఆ సంవత్సరంలో 90 శాతం కంటే ఎక్కువ దేశాల స్థూల జాతీయోత్పత్తిని అధిగమించింది.




ప్రపంచవ్యాప్తంగా పది మందిలో తొమ్మిదిమంది ప్రజాస్వామ్యాన్ని సమర్థిస్తున్నారు. అయితే ప్రతివాదులు సగానికిపైగా ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రాథమిక నియమాలను దాటవేయడం ద్వారా దానిని అణగదొక్కే నాయకులకు మద్దతు తెలిపారు. అలాగే సర్వేలో పాల్గొన్న వారిలో సగం మంది తమ జీవితాలపై ఎటువంటి నియంత్రణను కలిగి లేరని లేదా పరిమితమైన నియంత్రణను కలిగి ఉన్నారని నివేదించారు. మూడింట రెండు వంతుల మంది తమ ప్రభుత్వ నిర్ణయాలపై తక్కువ ప్రభావం చూపుతారని విశ్వసించారు. మానవాభివృద్ధిలో భారతదేశం కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన పురోగతిని కనబరిచింది. 2021లో మొత్తం 191 దేశాలలో భారత్ 135 వస్థానంలో ఉండగా 2022లో 193దేశాలలో 134వ స్థానానికి చేరుకుందని నివేదిక పేర్కొంది. భారతదేశందక్షిణ పొరుగుదేశం శ్రీలంక 78వస్థానంలోఉంది. చైనా 75వస్థానంలో ఉంది. రెండూ హై హ్యూమన్ డెవల ప్‌మెంట్ కేటగిరి కింద వర్గీకరించబడ్డాయి. భారత్ కూడా 125వ స్థానంలో ఉన్న భూటాన్ కంటే, 129వ స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ కంటే దిగువన ఉంది. 2021లో మానవ అభివృద్ధి సూచిక విలువ తగ్గిన తర్వాత భారతదేశం మానవాభివృద్ధి సూచిక విలువ 2022లో 0.644గా నమోదయింది. 2022లో భారతదేశం అన్ని హెచ్‌డిఐ సూచికలయిన ఆయుర్దాయం, విద్య, తలసరి జాతీయఆదాయంలో మెరుగుదల కనబరించింది. ఆయుర్దాయం 2021లో 67.2సంవత్సరాల నుండి 67.7 సంవత్సరాలకు కొద్దిగా మెరుగుపడింది. పాఠశాల విద్య అంచనా సంవత్సరాలు 12.6కి చేరింది. పాఠశాల విద్య సగటు సంవత్సరాలు 6.57కి పెరిగింది. తలసరి స్థూల జాతీయ ఆదాయం 6,542 డాలర్ల నుండి 6,951 డాలర్లకి పెరిగిం ది. అంతేకాకుండా లింగ అసమానతలను తగ్గించడంలో మనదేశం పురోగతిని సాధించింది. భారతదేశం లింగ అసమానత సూచిక (జి.ఐ.ఐ)విలువ 0.437గాఉంది. ఇది ప్రపంచ దక్షిణాషియా సగటులకంటే మెరుగ్గా ఉంది. మనదేశం జి.ఐ.ఐ 2022లో 166 దేశాలలో 108వస్థానంలో ఉంది. జి.ఐ.ఐ లింగఅసమానతలను పునరుత్పత్తి ఆరోగ్యం, సాధికారత, కార్మిక మార్కెట్ అనే మూడు కీలక కోణాలను పరిగణనలోకి తీసుకొని లెక్కిస్తారు. 2021లో 17.1గా ఉన్న కౌమారదశ జననాల రేటు 2022లో 16.3 గా నమోదై మెరుగుదల కనిపించింది. అయినప్పటికీ శ్రామిక శక్తి భాగస్వామ్య రేటులో భారతదేశం కూడా అతిపెద్ద లింగ అంతరాలను కలిగిఉంది. మహిళలు (28.3 శాతం) పురుషులు (76.1శాతం)మధ్య47.8శాతం పాయింట్ల వ్యత్యాసం ఉంది. 1990 నుండి ఇప్పటివరకు పుట్టినప్పుడు ఆయుర్దాయం, పాఠశాల విద్య, అంచనా సంవత్సరాలు, పాఠశాల విద్య, సగటు సంవత్సరాలు వరుసగా 9.1 సంవత్సరాలు, 4.6 సంవత్సరాలు, 3.8 సంవత్సరాలు మేర పెరిగాయి. భారతదేశ జి.ఎన్.ఐ సుమారుగా 287 శాతం పెరిగింది. •

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సిఏఏపై అపోహలు.. వాస్తవాలు

## వివక్షకు తావులేని విధానం

'దేశంలో ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టం గణనీయమైన వివాదానికి, దురభిప్రాయానికి మూలంగా ఉంది. ఈ చట్టంపై సూక్ష్మమైన, ఖచ్చితమైన అవగాహనను పెంపొందించే ప్రయత్నంలో సిఏఏ చుట్టూ ఉన్న కొన్ని అపోహలను పరిష్కరించడం చాలా కీలకం. ఒక సాధారణ దురభిప్రాయం ఏమిటంటే సిఏఏ స్వాభావికంగా వివక్షతతో కూడుకున్నది. ఇది మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఎంపిక చేసి, ప్రధానంగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి పొరుగు దేశాలకు చెందిన ముస్లిమేతర మైనారిటీలకు అనుకూలంగా ఉంటుందని విమర్శకులు వాదించారు. అయితే ఈ దేశాలలో వివక్షను ఎదుర్కొన్న హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్సీలతో సహా హింసించబడిన మతపరమైన మైనారిటీలకు ఆశ్రయం అందించడం సిఏఏ యొక్క స్పష్టమైన లక్ష్యం. ఇది భారతదేశంలోని ముస్లింలపై లేదా దేశంలోని మరే ఇతర మతసమాజంపై వివక్షను సూచించదు. సిఏఏ అనేది నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్‌కి పూర్వగామి, కొన్ని వర్గాలను, ప్రత్యేకించి ముస్లింలను మినహాయించటానికి దారితీస్తుందనే భయం చుట్టూ మరొక దురభిప్రాయం తిరుగుతుంది. సిఏఏ, ఎన్ఆర్‌సి విభిన్నమైన, ప్రత్యేక ప్రక్రియలని స్పష్టం చేయడం చాలా అవసరం. సిఏఏ నిర్దిష్ట హింసకు గురైన సమూహాలకు పౌరసత్వ మార్గాన్ని అందించడంపై దృష్టి పెడుతుంది. అయితే ఎన్ఆర్‌సి భారతదేశంలో నివసిస్తున్న పౌరులను గుర్తించి, ధృవీకరించడానికి ఉద్దేశించబడింది. మతంతో సంబంధం లేకుండా భారతీయ పౌరుల ప్రస్తుత హక్కులపై సిఏఏ ప్రభావం చూపదు. అంతేకాకుండా ఎన్ఆర్ఎస్, సిఏఏ ఒకే సమయంలో చర్చించడం వలన పౌరసత్వ ధృవీకరణ ప్రక్రియలో వివక్షకు సంబంధించిన భయాలు తలెత్తాయి. సిఏఏ యొక్క చట్టం స్వయంచాలకంగా ఎన్ఆర్‌సిని ప్రేరేపించదని గట్టిగా చెప్పడం చాలా ముఖ్యం. ఎన్ఆర్‌సి అమలు అనేది ఒక ప్రత్యేక నిర్ణయం, ఎన్ఆర్‌సికి సంబంధించిన ఏవైనా సంభావ్య ఆందోళనలు సిఏఏ నుండి స్వతంత్రంగా పరిష్కరించబడాలి. మరొక అపోహ ఏమిటంటే, సిఏఏ భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన లౌకిక సూత్రాలకు విరుద్ధంగా ఉందని, నిర్దిష్ట మతపరమైన వర్గాలకు అనుకూలంగా ఉండటం ద్వారా, సిఏఏ దేశం యొక్క లౌకిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తుందని విమర్శకులు వాదించారు. ఏది ఏమైనప్పటికీ, కొన్ని మతపరమైన మైనారిటీలు ఎదుర్కొంటున్న చారిత్రక, సమకాలీన హింసను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నందున, సిఏఏ అందరికీ సమాన రక్షణ కల్పించే రాజ్యాంగ ధర్మానికి అనుగుణంగా ఉంది. అస్సాం రాష్ట్రంలో అక్రమ వలసల సమస్యను పరిష్కరించడానికి 1985లో సంతకం చేసిన అస్సాం ఒప్పందాన్ని సిఏఏ బలహీనపరుస్తుందనే అపోహను పరిష్కరించడం కూడా చాలా అవసరం. చట్టవిరుద్ధంగా అస్సాంలోకి ప్రవేశించిన వ్యక్తులకు పౌరసత్వం మంజూరుచేయడం ద్వారా సిఏఏ ఒప్పందానికి విరుద్ధంగా ఉందని కొందరు వాదిస్తున్నారు. అయితే సిఏఏ అస్సాం, ఇతర ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించే నిబంధనలను కలిగి ఉంది. ఇది ప్రభుత్వాన్ని దాని నిబంధనల నుండి మినహాయించబడే ప్రాంతాలు, కమ్యూనిటీలను పేర్కొనడానికి అనుమతిస్తుంది. స్థానిక జనాభాపై ప్రతికూల ప్రభావం పడకుండా చూసుకుంటుంది.

ఇంకా, మయన్మార్ నుండి రోహింగ్యాలు వంటి హింసించబడిన ముస్లిం వర్గాలను సిఏఏ మినహాయించిందనే అపోహ ఉంది. సిఏఏ పొరుగు దేశాలపై దృష్టి సారించడం వల్ల భారత ప్రభుత్వం హింసించబడుతున్న ముస్లింల దుస్థితిని విస్మరించిందని కాదు. ఈ చట్టం పొరుగుదేశాలలోని నిర్దిష్ట పరిస్థితులను పరిష్కరిస్తుంది, ఇతర మానవతా ప్రయత్నాలను లేదా పరిశీలనలను నిరోధించదు. చివరిగా, సమాచార చర్చలను సులభతరం చేయడానికి పౌరసత్వ సవరణ చట్టం చుట్టూ ఉన్న అపోహలను తొలగించడం అత్యవసరం. సిఏఏ భారతీయ పౌరుల హక్కులపై రాజీ పడకుండా లేదా లౌకికవాద సూత్రాలకు విరుద్ధంగా కాకుండా, పొరుగు దేశాలలో మతపరమైన మైనారిటీలు ఎదుర్కొంటున్న హింసకు మానవతావాద ప్రతిస్పందనను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమస్యపై మరింత నిర్మాణాత్మక, వాస్తవ, ఆధారిత సంభాషణను ప్రోత్సహించడానికి ఈ అపోహలను పరిష్కరించడం చాలా అవసరం.

**న-వీరేందర్ యాదవ్, చీఫ్ ఎడిటర్, ధారా న్యూస్**




## అమెరికా నిఘా నెట్‌వర్క్

# నిర్మిస్తున్న స్పేస్‌ఎక్స్?

**వాషింగ్టన్, మార్చి 17:** వందలకొద్దీ ఉపగ్రహాలతో అమెరికా నిఘా నెట్‌వర్క్‌ను నిర్మిస్తోంది. వాటిని కక్ష్యలోకి చేర్చే పని స్పేస్‌ఎక్స్ చేస్తోందని ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు వెల్లడించాయి. స్పేస్‌ఎక్స్‌కు చెందిన స్టార్‌షీల్డ్ విభాగం ఈ మేరకు 2021లో ఎన్ఆర్ఓ విభాగంతో ఒప్పందం చేసుకుంది. దీని విలువ 1.8 బిలియన్ డాలర్లు. ఎన్ఆర్ఓ సంస్థ అమెరికా నిఘా ఉపగ్రహాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. ఈ కొత్త ప్రాజెక్టులోని శాటిలైట్లు పదాతి దళానికి సహకరించనున్నాయి.

ఈ ప్రాజెక్టు విజయవంతమైతే అమెరికా ఇంటెలిజెన్స్ సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. ప్రపంచంలో ఏ మూలనైనా తన లక్ష్యాలను వేగంగా గుర్తించే అవకాశం లభిస్తుంది. ఈ విషయాన్ని వాల్‌స్ట్రీట్ జర్నల్ పేర్కొంది. మరోవైపు ఈ కాంట్రాక్ట్‌పై స్పేస్‌ఎక్స్ స్పందించలేదు. ఇక ఎన్ఆర్ఓ మాత్రం తాము ప్రభుత్వ ఏజెన్సీలు, కంపెనీలు, పరిశోధనా సంస్థలతో కలిసి ప్రపంచంలో ఇప్పటి వరకూ ఎవరూ నిర్మించలేని స్థాయిలో శాటిలైట్ వ్యవస్థ ఏర్పాటుపై పనిచేస్తున్నట్లు పేర్కొంది. దీనిలో స్పేస్‌ఎక్స్ పాత్ర ఏమిటనేది మాత్రం స్పష్టంగా చెప్పలేదు.

2020లో దాదాపు డజనుకుపైగా ప్రోటోటైప్ ఉపగ్రహాలను స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సాయంతో కక్ష్యలోకి చేర్చారు. అప్పట్లో ఇందుకోసం 200 మిలియన్ డాలర్లు తీసుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత 1.8 బిలియన్ డాలర్ల కాంట్రాక్టు లభించింది. స్పేస్‌ఎక్స్ కొద్దికాలంగా చాలా ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపించినా.. ప్రభుత్వం లేదా ఆ సంస్థగానీ బహిరంగంగా ప్రస్తావించలేదు. ఉక్రెయిన్ యుద్ధంలో తన స్టార్ లింక్ సేవలను వాడే విషయంలో మస్క్, బైడెన్ మధ్య అభిప్రాయ భేదాలు నెలకొన్నాయి. అయినా, ఆయన కంపెనీకి ఇంటెలిజెన్స్ కాంట్రాక్టు లభించడం గమనార్హం.

## సిక్కిం, అరుణాచల్‌లో జూన్ 2నే ఓట్లలెక్కింపు

### మార్పుచేసిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, మార్చి 17:** అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలశాసనసభ ఎన్నికల షెడ్యూలులో కీలక మార్పులు జరిగాయి. వాస్తవానికి ఈరెండు రాష్ట్రాల అసెంబ్లీ ఓట్ల లెక్కింపు లోక్‌సభతోపాటే జూన్4న చేపట్టనున్నట్లు ఈసీ శనివారం ప్రకటించింది. అయితే వీటి అసెంబ్లీల గడువు జూన్‌రెండుకే ముగియనుంది. దీనితో జూన్ 4న బదులు జూన్‌రెండునే ఈరాష్ట్రాల్లోకౌంటింగ్ చేపట్టి మొత్తంప్రక్రియను పూర్తిచేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఇక్కడి పార్లమెంటు స్థానాల ఓట్లలెక్కింపులో ఎలాంటి మార్పులు లేవని ఇసి తెలిపింది.60 సీట్లు ఉన్న అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏప్రిల్ 19న ఒకేదశలో పోలింగ్ నిర్వహించనున్నారు. బిజెపి, నేషనల్ పీపుల్స్ పార్టీ ఒక స్వతంత్రుడితోకూడిన ఎన్డీయే కూటమి పాలన ఉంది.సరిహద్దుప్రాంత అభివృద్ధిమౌలిక సదుపాయాలు ఎన్నికల్లో ప్రచార అజెండాలుగా ఉన్నాయి. సిక్కింలో అయితే మొత్తం 32 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈరాష్ట్రంలోనూ ఏప్రిల్ 19న ఒకేదశలో పోలింగ్ షెడ్యూలు విడుదలయింది. బిజెపి, సిక్కిం క్రాంతికారి మోర్చాలతోకూడిన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. మహిళా సంక్షేమ పథకాలు, అవినీతి రెండు అంశాలను ప్రచారాస్త్రాలుగా పార్టీలు మలుచుకుంటున్నాయి.

## బీహార్ లోక్‌సభ ఎన్నికలు ఎప్పుడూ ప్రత్యేకమే

### ఏడుదశల్లోను పోలింగ్ నిర్వహణ



**పాట్నా,మార్చి 17:** సార్వత్రిక ఎన్నికలకు నగారా మోగడంతో ఒక్కొక్కరాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రత్యేకతలు బయటికొస్తున్నాయి. బీహార్‌లోని మొత్తం 40 నియోజకవర్గాలకు ఏడుదశల్లోను అంటే 40 రోజులూ పోలింగ్ జరుగుతుంది. ఏప్రిల్ 19నుంచి జూన్ ఒకటవ తేదీవరకూ ఏడు విడత లపోలింగ్‌ను ఎన్నికల సంఘంప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల షెడ్యూలులో బీహార్‌కు ఉన్న ప్రత్యేకతే వేరు. 40 నియోజకవర్గాలకు ఏడుదశల్లోను పోలింగ్ జరుగుతుంది. మొదటి విడత ఏప్రిల్ 19న ఔరంగాబాద్, గయా, నవాడా, జాముయికి జరుగుతుంది. రెండోదశ ఏప్రిల్ 26న కిషన్‌గంజ్, కతిహార్, పూర్ణియా, భాగల్పూర్, బంకాల్లో పోలింగ్ ఉంటుంది. మూడోదశ మే ఏడవ తేదీ ఝంఝర్‌పూర్, సుపాల్, అరారియా, మాధేపురా, ఖగారియాల్లో ఉంటే నాలుగోదశ మే 13న దర్భంగా ఉజియార్‌పూర్, సమస్తిపూర్, బెగుసరాయ్,ముంగేర్‌లలో పోలింగ్ జరుగుతుంది. ఐదోదశ మే 20వ తేదీ సీతామర్హి, మధుబిన, ముజఫరాపూర్, సరన్, హాజీపూర్‌లలో ఉంటే ఆరోదశ మే 25న వాల్మీకినగర్, పశ్చిమ్‌చంపారన్, పూర్వీచంపారన్, షెయోహర్, వైశాలి, గోపాల్‌గంజ్, సివాన్, మహరాజ్‌గంజ్‌లలో జరుగుతుంది. ఇక చివరిగా ఏడోదశలో నలంద, పాట్నాసాహిబ్, పాటలీపుత్ర, అర్రా, బక్సర్, ససారాం, కరకట్, జహనా బాద్‌లలో ఉంటాయి. 2019లో కూడా బీహార్‌లో ఏప్రిల్ 22నుంచి మే 19వరకూ మొత్తం ఏడుదశల్లోను పోలింగ్ జరిగింది. బీహార్ సిఎం యూటర్న్ తీసుకుని మళ్లీ ఎన్డీయేలో చేరడంతో ఈసారి ఎన్నికలు ఉత్కంఠగా మారాయి. మాజీ సిఎం లాలూప్రసాద్ యాదవ్‌కుమారుడు తేజస్వియాదవ్ నాయకత్వంలోని ఆర్జేడీతోపాటు కాంగ్రెస్ పార్టీనుంచి ఈసారి గట్టిసవాల్ ఎదురవుతోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి 22 సీట్లు గెలుచుకోగా జెడియు 16 సీట్లు గెలిచింది. రెండుపార్టీలు కూటమిగా ఆ ఎన్నికల్లో పోటీ చేసాయి. ఎన్నికల ఫలితాల తర్వాత బీజెపి సీనియర్ మిత్రపక్షంగా జెడియు అవతరించింది. ఎన్డీయేలో భాగమైన ఎల్జేపీ ఆరుసీట్లు గెలిచింది. మహాఘటబంధన్‌లో ఉన్న కాంగ్రెస్ బీహార్‌లో ఒక్కసీటు మాత్రమే గెలిచింది. 23.58 శాతం ఓట్లతో బిజెపి ఒకటోస్థానంలో నిలిచింది. ఈసారి నితీష్‌కుమార్ పార్టీతో పొత్తుతో బిజెపి బరిలోకి దిగుతోంది.

## నాలుగు నెలలుగా ఆచూకీలేని బ్రిటన్ యువరాణి!

**లండన్, మార్చి 17:** బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు కలవరం పుట్టిస్తున్నాయి. కొద్దిరోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయటి ప్రపంచానికి కనిపించడంలేదు. ఆమె అదృశ్యంపై రోజుకోప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తికడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్‌ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతిలో ఉన్నారని, త్వరలోనే విధుల్లోకి వస్తారని తెలిపింది. కానీ ఆమె బాహ్యప్రపంచానికి గత నాలుగునెలలుగా కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని రకరకాలుగా పుకార్లు బయలుదేరాయి. కెన్సింగ్టన్ పాలెస్ విడుదలచేసిన ఎడిటెడ్ ఫోటోతో అవి మరింత తీవ్రం అయ్యాయి.



అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ ఒక సంచలన కథనం కూడా వెల్లడించింది. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలామంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడంలేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్‌ప్రకటన వచ్చేవరకూ ఆమె సర్జరీగురించి వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంతమందికి మాత్రమే తెలుసు. వారుమాత్రం నోరువిప్పడం లేదని దీనితో అంతా అయోమయంగా ఉందని ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్లు న్యూయార్క్‌పోస్టు కథనం ప్రచురించింది. కింగ్ ఛార్లెస్-3, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌నను కలుస్తున్నారని, ఆమె ఆరోగ్యపరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పారు. ఆమె త్వరలోనే ప్రజల ముందుకువస్తారని అధికారిక వర్గాలద్వారా తమకు సమాచారం ఉందని ది సండే టైమ్స్ వెల్లడించింది. ఆసమయంలోనే ఆమె తన ఆరోగ్యపరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలు పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. అలాగే రాజకుటుంబం త్వరలో ఆమె ఫోటోను కూడా విడుదలచేయనున్నట్లు తెలుస్తోంది.

## పాకిస్థాన్ సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి!

### పలువురు సైనికులు మృతి.. ఆరుగురు ఉగ్రవాదులు హతం



**ఇస్లామాబాద్, మార్చి 17:** వాయువ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా రాష్ట్రంలోని ఉత్తర వజీరిస్థాన్ జిల్లాలో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఏకంగా సైనిక స్థావరంపైనే ఆత్మాహుతి దాడి చేశారు. భారీగా పేలుడు పదార్థాలను అమర్చిన వాహనంతో సైనిక పోస్టును ఢీకొట్టారు. ఈ ఘటనలో పలువురు సైనికులు చనిపోయారు. ఆ తర్వాత భద్రతా దళాలతో జరిగిన కాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు కూడా హతమయ్యారు. వారిలో కొందరు బాంబులు అమర్చిన ఆత్మాహుతి దాడి జాకెట్లను ధరించినట్లు గుర్తించారు. కొత్తగా ఏర్పాటు చేసిన జైషే ఫునాసనే మహమ్మద్ సంస్థ ఈ దాడికి బాధ్యత వహించింది.

బాంబు పేలుడులో ఐదుగురు సైనికులు.. ఆ తర్వాత జరిగిన కాల్పుల్లో ఇద్దరు ఆఫీసర్లు చనిపోయినట్లు పాక్ సైన్యం వెల్లడించింది. మిలిటరీ పోస్టుకూడా ఒకవైపు పూర్తిగా కూలిపోయిందని తెలిపింది. ఈ దాడిని పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసీఫ్‌అలీ జర్దారీ, ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఖండించారు.

## నేను గెలవకపోతే అమెరికాలో 'రక్తపాతమే'

### మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 17:** అమెరికా అధ్యక్ష పీఠం కోసం జో బైడెన్‌తో పోటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. నవంబరు 5న జరగబోయే ఎన్నికలకు యుఎస్ చరిత్రలో నిలిచిపోనున్నాయని అన్నారు. తాను తిరిగి అధికారంలోకి రాకపోతే దేశంలో 'రక్తపాతం' మొదలవుతుందని పేర్కొన్నారు. జైడెన్ విధానాలను విమర్శిస్తూ ఒహైయోలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

**చైనా కార్లను అనుమతించబోం..**

మెక్సికోలో కార్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలంటున్న చైనా నిర్ణయాన్ని ట్రంప్ తీవ్రంగా విమర్శించారు. తాను అధికారంలోకి వస్తే అక్కడ ఉత్పత్తయ్యే కార్లను అమెరికాలో విక్రయించడానికి అనుమతించబోనని తెలిపారు. 100 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని చెప్పారు. పరోక్షంగా బైడెన్ వాహన పరిశ్రమ విధానాలను లక్ష్యంగా చేసుకొని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసారి తాను గెలవకపోతే.. బహుశా అమెరికాలో మరోసారి ఎన్నికలు ఉండబోవని అన్నారు.

**ఆయన ఉద్దేశం వేరు.. ట్రంప్ బృందం వివరణ**

ట్రంప్ వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు రావటంతో ఆయన ఎన్నికల ప్రచారం బృందం అధికార ప్రతినిధి కారోలిన్ లీవిట్ వివరణ ఇచ్చారు. బైడెన్ విధానాల వల్ల అమెరికా వాహన పరిశ్రమలో 'ఆర్థిక రక్తపాతం' మొదలవుతుందనే కోణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు వివరించారు. మరోవైపు ప్రస్తుతం జైలులో ఉన్న తన మద్దతుదారులకు ట్రంప్ సానుభూతి ప్రకటించారు. గత అధ్యక్ష ఎన్నికల సమయంలో క్యాపిటల్ హిల్‌పై దాడి ఘటనలో అరెస్టయిన వారిని ఆయన 'బందీలు'గా, 'దేశభక్తులు'గా అభివర్ణించడం గమనార్హం.

**మరోసారి హింసను ప్రేరేపిస్తున్నారు: బైడెన్ బృందం**

ట్రంప్ వ్యాఖ్యలను బైడెన్ ప్రచార బృందం తప్పుబట్టింది. గత ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన ఆయన మరోసారి రాజకీయ హింసకు ప్రేరేపిస్తున్నారని ఆరోపించింది. ఆయన ప్రతీకారాన్ని, అతివాదాన్ని ఓటర్లు మరోసారి ఓడిస్తారని వ్యాఖ్యానించింది. అధ్యక్ష అభ్యర్థిత్వానికి కావాల్సిన ప్రతినిధుల మద్దతును డెమోక్రాటిక్ పార్టీ తరఫున జో బైడెన్, రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ సాధించిన విషయం విదితమే. నవంబరులో జరగబోయే ఎన్నికల్లో వీరు తలపడనున్నారు.

**ట్రంప్‌నకు నా మద్దతు లేదు: మైక్‌పెన్స్**

ట్రంప్ అభ్యర్థిత్వానికి తాను మద్దతు ఇవ్వడం లేదని ఆయన సొంత పార్టీ కీలక నేత మైక్ పెన్స్ తెలిపారు. అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ట్రంప్ అనేక విషయాల్లో పార్టీ విధానాలకు కట్టుబడలేదని వ్యాఖ్యానించారు. తనకు, ట్రంప్‌నకు మధ్య చాలా వ్యత్యాసముందన్నారు. తాను ఉపాధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాజ్యాంగానికి లోబడే పనిచేశానన్నారు. ఎక్కడా ఒత్తిళ్లకు తలొగ్గి దారి తప్పలేదని.. అందుకు తాను గర్విస్తున్నానని తెలిపారు.

ట్రంప్ హయాంలో పెన్స్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన విషయం విదితమే. ఈసారి అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడ్డ వారిలో ఆయన కూడా ఉన్నారు. కానీ, ప్రైమరీ ఎన్నికలు ప్రారంభం కావడానికే ముందు రేసు నుంచి వైదొలిగారు.

గత ఎన్నికల సమయంలో ఫలితాల తర్వాత ట్రంప్ అనుసరించిన వైఖరి, ఆయన మద్దతుదారులు క్యాపిటల్ హిల్‌పై దాడికి దిగడాన్ని పెన్స్ తీవ్రంగా తప్పుబట్టిన విషం తెలిసిందే.

## ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా హోసబలే!

**నాగ్‌పూర్, మార్చి 17:** బిజెపి సైద్ధాంతిక గురువు రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ కార్యవర్గ సమావేశాలు మూడురోజులపాటు నాగ్‌పూర్‌లో జరిగాయి. ఈ సమావేశంలోనే కార్యవర్గంలోకి ప్రతినిధులను కూడా ఎన్నుకున్నారు. 2021 నుంచి ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న దత్తాత్రేయ హోసబలేను మరో మూడేళ్లకాలానికి ఎన్నుకున్నారు. ఈనెల 15వ తేదీ నాగ్‌పూర్‌లో ప్రారంభించిన అఖిలభారత ప్రతినిధుల సభ 17వ తేదీతో ముగిసింది. ఈ సమావేశాల్లోనే ఆర్ఎస్ఎస్ అఖిలభారతీయ ప్రతినిధులనుంచి కొత్తవారిని ఎంపికచేసారు.అయితే ఇప్పటికే కొనసాగుతున్న దత్తాత్రేయ హోసబలేను సర్‌కార్యవాహ్‌గా ఎంపికచేసారు. ఆర్ఎస్ఎస్ పాలనా పరంగా హెడ్‌గా దత్తాత్రేయ వ్యవహరిస్తారు. సంఘ్ రోజువారి కార్యకలాపాలు అన్నింటినీ ఆయనే పర్యవేక్షిస్తారు. ఇప్పటివరకూ ఏడుగురు సర్‌సంఘ్‌చాలక్‌లు, 14 మంది సర్‌కార్యవాహక్‌లు సంఘ్‌లోపనిచేస్తున్నారు. ప్రస్తుతం డా.మోహన్ భగవత్ ఆర్ఎస్ఎస్ చీఫ్ అంటే సర్‌సంఘ్‌చాలక్‌గా ఉంటే దత్తాత్రేయ సర్‌కార్యవాహ్‌గా కొనసాగుతారు. దత్తాజీగా పిలుచుకునే హోసబలే 1954 డిసెంబరు ఒకటవ తేదీ ఒక యాదవ కుటుంబంలో జన్మించారు. శివమొగ్గ



జిల్లా సోరబా తాలూకా హోసబలే గ్రామంలో జన్మించిన దత్తాజీ కుటుంబంలో అనేకమంది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలుగా ఉన్నారు. ఇంగ్లీష్, హిందీ, సంస్కృతం, తమిళ్, మరాఠీ, కన్నడ భాషలను ధారాళంగా మాట్లాడే హోసబలే ఇంగ్లీషులో పిజి చేసారు. 13వ ఏటనే ఆర్ఎస్ఎస్ వలంటీరుగా జీవితం ప్రారంభించారు. ఎబివిపిలో 1972లోఓ చేరారు. జెపి ఉద్యమంలో చురుకుగా పాల్గొని జైలుకు కూడా వెళ్లారు. నాగ్‌పూర్ ఎబివిపి అధిపతిగాపనిచేసారు. 2003లో మేధావుల విభాగం ఇన్‌ఛార్జిగా ఉన్న హోసబలే 2004లో మేధావుల విభాగంలో రెండో వ్యక్తిగా నిలిచారు. అప్పటినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ నేడు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపడుతున్నారు.

## అఫ్ఘానిస్థాన్‌లో ఘోర రోడ్డుప్రమాదం

### 21 మందిమృతి

**కాబూల్, మార్చి 17:** ఆఫ్ఘనిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణీకులతో వెళుతున్న బస్సు ఓ ఆయిల్‌ట్యాంకర్‌పైకి దూసుకుపోయింది. ఈఘటనలో 21మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు. హెల్మండ్ ప్రావిన్స్‌లోని గెరాష్క్ జిల్లాలో ఆదివారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఓ బస్సు ప్రయాణీకులతో కాందహార్ నుంచి హీరత్ ప్రావిన్స్‌కు వెళుతోంది. ఈ క్రమంలో గెరాష్క్‌జిల్లాలో జాతీయ రహదారిపైకి రాగానే బస్సును ఓ బైక్ ఢీకొట్టింది. దీనితో బస్సు అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న ఆయిల్ ట్యాంకర్‌పైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో మొత్తం 21 మంది ప్రాణాలు కోల్పోయారు.

## గుజరాత్ వర్సిటీలో విదేశీ విద్యార్థులపై దాడి

### ఐదుగురికి తీవ్రగాయాలు



**అహ్మదాబాద్, మార్చి 17:** యూనివర్సిటీ క్యాంపస్‌లో నమాజ్ చేస్తున్నారన్న అక్కసుతో విదేశాలకు చెందిన విద్యార్థులపై మూకదాడి జరిగింది. కాగా ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరంతా కూడా ఆఫ్ఘనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇతర ఆఫ్రికా దేశాలకు చెందిన వారుగా అధికారులు గుర్తించారు. యూనివర్సిటీ హాస్టల్‌లో ఈ విద్యార్థులు రంజాన్ కావడంతో ప్రార్థనలు చేసుకుంటున్నారు. నమాజ్ చేసారన్న అభియోగాలపై గుర్తుతెలీని అల్లరిమూక వీరిపై దాడికి దిగింది. దర్యాప్తును వేగవంతం చేయాలని, నిష్పాక్షిక దర్యాప్తుచేయాలని నిందితులను గుర్తించి వెంటనే వారిని అరెస్టుచేయాలని హోంమంత్రి హర్షసంఘ్వి పోలీస్ అధికారులను ఆదేశించారు. విదేశాంగశాఖకూడా గుజరాత్ ప్రభుత్వంతో టచ్‌లోకి వచ్చింది. విదేశీ విద్యార్థులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని వెల్లడించింది. వర్సిటీ అహ్మదాబాద్ క్యాంపస్‌లో మసీదు లేదని, అందువల్లనే వారంతా హాస్టల్‌వద్దకు చేరి తరావీ నిర్వహించారని రంజాన్ మాసం సందర్భంగా వీరు ఈ నమాజ్‌లు చేసుకోవడం పరిపాటి అని వెంటనే సాయుధ దుండగులు కర్రలు, కత్తులతో హాస్టల్‌పైకి దాడిచేసారని, వారి గదులను ధ్వంసంచేసారని, వారిపై దాడికి దిగారని వారు ఆరోపించారు. ఈ గుంపును హాస్టల్‌సెక్యూరిటీ గార్డు అడ్డుకున్నాడని అయినా విఫలం అయిందని అన్నాడు. అల్లరిమూకలో కొందరు నినాదాలుచేసారని, హాస్టల్‌లో నమాజ్‌కు వీళ్లకు ఎవరు అనుమతిచ్చారని అరిచారని గదుల్లోకి చేరి కూడా మమ్మల్ని కొట్టారని వారు ఆరోపించారు. ల్యాప్‌టాప్‌లు బద్దలు కొట్టారని, ఫోన్లు, బైకులు ధ్వంసంచేసారని అన్నారు. శ్రీలంక, అఫ్ఘనిస్తాన్, తుర్కుమెనిస్తాన్, మరో రెండు ఆఫ్రికా దేశాలనుంచి వచ్చినవారు గాయపడ్డారన్నారు. పోలీసులు వచ్చేసరికి ఈ అల్లరిమూక అక్కడినుంచి పరారయిందన్నారు. హాస్టల్‌లో ఉన్న వీరిపైకి రాళ్లు విసిరి వారిని బూతులు తిట్టడం కూడా కనిపించింది.

మొత్తం 300 మందికిపైగా విదేశీ విద్యార్థులున్నారు. వీరంతా ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, ఆఫ్రికా దేశాలనుంచి వచ్చినవారేనని రంజాన్‌కోసం హాస్టల్ టెర్రేస్‌పైన నమాజ్ చేసుకుంటున్నారన్నారు. కొందరు వ్యక్తులు అక్కడికి వచ్చి అనుమతులు ఎవరిచ్చారంటూ ఘర్షణకు దిగారు. అక్కడినుంచే వివాదం పెరిగింది. పోలీస్ అధికారులు స్పాట్‌కు వెళ్లి మొత్తంపరిస్థితిని అదుపులోకితెచ్చారు. మొత్తం తొమ్మిదిబృందాలను గాలింపుకోసం నియమించారు. ఒకవ్యక్తిని గుర్తించామని, మొత్తం 25 మందిపై ఫిర్యాదును రిజిస్టరు చేసామన్నారు. విడియోలను కూడా పరిశీలిస్తున్నామని ఈ సంఘటనలో పాల్గొన్నవారిపై తీవ్ర చర్యలు తీసుకుంటామని ప్రస్తుతంపరిస్థితి అదుపులోనే ఉందని పోలీస్ కమిషనర్ జిఎస్ మాలిక్ తెలిపారు. గుజరాత్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ డా.నీర్జా ఎ గుప్తా మాట్లాడుతూ కొందరు గుర్తుతెలీని దుండగులు, విదేశీ విద్యార్థులమధ్య ఘర్షణ జరిగిందని ఈసంఘటనపై మొత్తం పోలీసు దర్యాప్తుజరుగుతోందన్నారు.

## ఆసీస్ విదేశాంగమంత్రి స్వలింగ వివాహం



**కాన్‌బెర్రా, మార్చి 17:** ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్ దేశంలోనే తొలి స్వలింగ మహిళా పార్లమెంటేరియన్. ఆమె తన భాగస్వామి సోఫీ లౌఖెతో దాదాపు రెండు దశాబ్దాలుగా కలిసిఉంటోంది. తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది. తనకుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో విదేశాంగ మంత్రి వాంగ్ స్వలింగ వివాహంచేసుకున్నారు. ఇలా తమ వివాహం తమ కుటుంబసభ్యుల సమక్షంలో జరగడం మాటల్లో చెప్పలేనంత సంతోషంగా ఉందని తెలిపింది. అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ జంట దక్షిణ ఆస్ట్రేలియా రాజధాని ఆడిలైడ్‌లోని వైనరీలో గత రెండు దశాబ్దాలుగా కలిసే ఉన్నారని, ఇప్పుడే పెళ్లితో ఒక్కట య్యారని స్థానిక మీడియా వివరించింది. ఇక వాంగ్‌సెనేట్‌లో దక్షిణ ఆస్ట్రేలియా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

2002 నుంచి లేబర్ సెనేటర్‌గా ఆస్ట్రేలియా కేబినెట్‌పదవిని పొంది తొలి ఆసియా వ్యక్తిగా వాంగ్ నిలిచింది. అయితే 2017లోఓ ఆస్ట్రేలియాలో స్వలింగ వివాహం చట్టబద్ధం అయింది. ఈనేపథ్యంలో తమ వివాహాన్ని బహిరంగంగా వెల్లడించింది వాంగ్. ఆస్ట్రేలియాలో దాదాపు 1997వరకూ అన్నిరాష్ట్రాల్లో స్వలింగ సంపర్కంని నేరంగా భావించేంది. ఇపుడు చట్టబద్ధం అయింది.



ఆదివారం చిలకలూరిపేట బొప్పూడి ప్రజాగళం బహిరంగసభలో ప్రధాని మోడీని కలిసిన బిజెపి మహిళా నేతలు



బొప్పూడి బహిరంగసకుకు అసంఖ్యాకంగా హాజరైన అభిమానులను చూస్తున్న ప్రధాని మోడీ, చంద్రబాబు

# అన్నిదారులూ బొప్పూడి 'ప్రజాగళం' వైపే

**అమరావతి, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం నలు మూల నుంచి బొప్పూడి ప్రజాగళం సభకు టిడిపి, జనసేన, బిజెపి అభిఅభిమానులు కార్యకర్తలు చేరుకున్నారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు వైపు నుంచి చీమలదండులా వేలసంఖ్యలో ప్రజాగళం సభకు వాహనాల్లో తరలివచ్చారు. ఆర్టీసీ పూర్తిస్థాయిలో బస్సులు ఇవ్వకపోవటంతో అందుబాటులో ఉన్న వాహనాల్లో స్వచ్ఛంధంగా ప్రజలు తరలివచ్చారు.. పదేళ్ల తర్వాత తొలిసారిగా మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఒకే వేదికపైకి రావటంతో జాతీయ మీడియా ప్రత్యేక దృష్టి పెట్టింది. బొప్పూడి ప్రజాగళం సభ చరిత్రలో నిలిచిపోతుందని నేతలు వ్యాఖ్యానించారు. కాగా సభావేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సాహంతో కార్యకర్తలు ఒకింత కేరింతలు కొట్టారు.

## వెల్లువలా సభాస్థలికి చేరుకున్న మూడు పార్టీల శ్రేణులు

**బొప్పూడి సభా ప్రాంగణంలో పండుగ వాతావరణం:** బొప్పూడికి ఇరువైపులా కిలోమీటర్ల పొడవునా టిడిపి, జనసేన, బిజెపి జెండాలు రెపరెపలాడాయి.. తమ పార్టీ జెండాలను చేబూని సభా నరపాంగణానికి మూడు పార్టీల కార్యకర్తలు చేరుకున్నారు. త్రిమూర్తులు (మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్)గా పేర్కొంటూ ఆనందంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు.. రాష్ట్ర పునర్నిర్మాణానికి త్రిమూర్తుల భరోసా కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురు చూశారు. ఇదిలా ఉండగా, అధికార పార్టీ ఆటంకాలు సృష్టించిన భారీఎత్తున ప్రజలు సభాప్రాంగణానికి చేరుకున్నారు.

**ఉప్పెనలలా తరలివచ్చిన ప్రజలు:** కేవలం గంటల వ్యవధిలోనే 300 ఎకరాల సభా ప్రాంగణం ప్రజలు, మూడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిండిపోయింది. ఒక దశలో బొప్పూడి సభా నరపాంగణం జనజాతరను తలపించింది.

అభిమాన నేతల రాకతో నినా దాలతో ప్రాంగణం మొత్తం హోరెత్తిపోయింది. ఒక దశలో అంచనాలకు మించి లక్షలది ప్రజల రాకతో కూటమి నేతలు ఒకింత ఉక్కిరిబిక్కిరి అయ్యారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం పోటెత్తిన భక్తులు

### బస సదుపాయం లేక తిప్పలు, ఇఓ స్వీయ పరిశీలన

**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిక్కిరిసింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిటలాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా, లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు.మహాశివరాత్రి తరువాత భక్తులు తండోపతండాలుగా రావటం ఇదే ప్రధమం. వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దు పోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ నాగేశ్వరరావు,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రూ.40లక్షలతో ప్రత్యేక షెడ్డును నిర్మించి సామాన్యభక్తులు రాత్రి వేళల్లో కునుకు తీయటానికి అవకాశం కల్పించారు. శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు.



# దయచేసి బారికేడ్లు దిగండి: మోడీ విజ్ఞప్తి

**అమరావతి, మార్చి17,ప్రభాతవార్త ప్రతినిధి:** చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. సభలో తొలుత పవన్ కళ్యాణ్‌ప్రసంగిస్తుండగా, అభిమానులు, ప్రజలు అక్కడున్న బారికేడ్లు పైకి ఎక్కారు. దీంతో వేదికపై ఆశీనులై ఉన్న ప్రధాని మోడీ వెంటనే మేక్ వద్దకు వచ్చి దయచేసి బారికేడ్లు దిగాల్సిందిగా యువకులను కోరారు. విద్యుత్ తీగల వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అర్థం చేసుకోవాలని ఒకింత మోడీ బతిమాలిన పరిస్థితి తలెత్తింది. దీంతో అక్కడున్న పార్టీ నేతలు యువకులను బారికేడ్లు నుంచి దిగాలని సూచించారు.

# కేజ్రీవాల్‌కు మరో రెండు సమన్లు జారీ

### ఢిల్లీ జలమండలిలో అవకతవకలపై మార్చి 18వ తేదీన, లిక్కర్ స్కాంపై విచారణకు 21న రావాలని ఇడి ఆదేశం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌ను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ వదలడం లేదు. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎనిమి ది సార్లు నోటీసులు ఇచ్చిన ఈడీ అధికారులు తాజాగా ఆదివారం నాడు ఏకంగా రెండు సమన్లు జారీ చేశారు. ఇందులో మొదటిది ఢిల్లీ జలమండలిలో చోటుచేసుకున్న అవకతవకలపై విచారించేందుకుగానూ ఈ నెల 21వ తేదీన ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు రావాలని తాఖీదులు ఇచ్చారు. దీంతో పాటు లిక్కర్ స్కాంలో విచారించేందుకు ఈ నెల 21వ తేదీన విచారణకు రావాలని రెండవ సమన్లలో కోరారు. లిక్కర్ స్కాంలో ఈడీ కేసుల నుంచి కేజ్రీవాల్‌కు ఢిల్లీలోని చీఫ్ మెట్రోపాలిటన్ కో ర్టులో శనివారం నాడు బెయిల్ లభించడం తెలిసిందే. ఈ కోర్టులో బెయిల్ లభించిన మరుసటి రోజున ఈడీ అధికారులు మళ్లీ రెండు తాఖీదులు జారీ చేసి చేయడం స ంచలనం రేపింది. కాగా లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు ఈడీ ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు నోటీసులు ఇవ్వగా ఒక్కసారి కూడా ఆయన హాజరు కాకపోవడంతో ఈ విభాగ ం అధికారులు కోర్టును ఆశ్రయించారు. దీని తరువాత కోర్టు ఆదేశాల మేరకు కేజ్రీవాల్ శనివారం నాడు కోర్టులో హాజరై బెయిల్ పొందారు. కాగా కేజ్రీవాల్‌కు బెయిల్ లభించడానికి ఒకరోజు ముందు బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను ఇదే కేసులో హైదరాబాద్‌లో అరెస్టు చేసిన ఈడీ అధికారులు ఆమెను మరింత విచారించేందుకు వారం రో జుల కస్టడీకి తీసుకోవడం విదితమే. కాగా లిక్కర్ స్కాం కేసు విచారణ కీలక దశకు చేరడంతో కేజ్రీవాల్‌ను కూడా ఈడీ అరెస్టు చేసే అవకాశం వుందని ఢిల్లీలో వార్తలు వెలువడుతున్నాయి. ఆప్‌కు చెందిన నేత ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, పార్టీ ఎంపి సంజయ్ సింగ్ సహా పలువురు ఇప్పటికే అరెస్టయి చాలా నెల లుగా తీహార్ జైల్లో వున్నారు. కాగా కేజ్రీవాల్‌కు ఈడీ ఒకేసారి రెండు సమన్లు ఇవ్వడంపై ఆప్ నేతలు ఢిల్లీలో మండిపడ్డారు. లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్‌కు బెయిల్ లభి ంచడంతో ఆయనపై జలమండలిలో ఈడీ అక్రమంగా కేసు నమోదు చేసి అరెస్టుకు ప్రయత్నాలు చేస్తోందని, దీని వెనుక కేంద్రంలోని బిజెపి సర్కారు హస్తం వుందని వా రు ఆగ్రహం వ్యక్తం చేశారు.



దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్తజనం

## దుర్గమ్మ ఆలయంలో లోకసంక్షేమార్థం సూర్యోపాసన

**ఇంద్రకీలాద్రి, మార్చి 17, ప్రభాతవార్త:** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసనను అర్చకులు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, అరుణపారాయణలు చేస్తూ అర్చక స్వాములు లోకాలన్ని సుభిక్షంగా వర్ధిల్లాలని పూజలు నిర్వహించారు. పూజల నంతరం భక్తులకు తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

**కౌంటర్ల తనిఖీ:** దుర్గమ్మ ఆలయంలో భక్తులకు అందుబాటులో వుంచిన సేవాటికెట్లు, విరాళముల కౌంటర్లు, టోల్‌ఫ్రీ, దర్శనం టికెట్‌కౌంటర్లను ఇఓ కెఎస్ రామారావు ఆదివారం తనిఖీలు చేశారు. అక్కడ వివరాలను పరిశీలించారు.



కౌంటర్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఇఓ రామారావు

**వెల్లువలా భక్తజనం:** ఆదివారం సందర్భంగా దుర్గమ్మను దర్శించుకోటానికి భక్తులు వెల్లువలా తరలివచ్చారు. ఆలయంలో నిత్య ఆర్జితసేవలైన ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, మరియు ఇతర సేవలయందు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అందుతున్న సేవలను ఇఓ కెఎస్ రామారావు పరిశీలించి సులభంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు.

# రాజ్యాంగాన్ని మార్చే సత్తా బిజెపికి లేదు!

### భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ముగింపు సభలో రాహుల్



**ముంబయి, మార్చి 17:** రాజ్యాంగాన్ని మార్చేంత ధైర్యం బిజెపికి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత్‌ఝోడో న్యాయయాత్ర ముగింపు సందర్భంగా ముంబయిలోనిర్వహించిన భారీ బహిరంగసభలో ఆయనప్రసంగించారు. రాజ్యాంగసవరణ చేయాలంటే పార్లమెంటు ఉభయసభల్లో ఆపార్టీకి మూడోంతుల మెజార్టీ అవసరమని ఆపార్టీ ఎంపి అనంత్‌కుమార్ హెగ్గేచేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో రాహుల్ బిజెపిపై ధ్వజమెత్తారు. సత్యం ప్రజలమద్దతు మనవైపే ఉన్నాయని, ప్రస్తుతం జరుగుతున్న పోరు బిజెపి, కాంగ్రెస్‌పార్టీలమధ్య కాదని, రెండు సిద్ధాంతాలమధ్య పోటీ అన్నారు. అధికారం మొత్తం ఒక్కచోటనే ఉండాలని వారు అనుకుంటే అధికార వికేంద్రీకరణ ఉండాలని మేం భావిస్తామని, రైతులు కార్మికులు నిరుద్యోగులకు జ్ఞానం ఉండదని కాషాయశ్రేణులు విశ్వసిస్తాయని, ఓ వ్యక్తి ఐఐటి డిగ్రీ పొందినంతమాత్రాన ఆతడు రైతుకంటే ఎక్కువ తెలివైనవాడనికాదన్నారు. ఎఐసిసి నాయకుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ మణిపూర్‌నుంచి 63 రోజులపాటు నిర్వహించిన భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ఆదివారంముంబయిలో ముగిసింది. ముంబయిలోని శివాజీపార్క్‌లో నిర్వహించిన ముగింపు మహాసభకు విపక్ష కూటమి నాయకులు అందరూ హాజరుకావడంతో కూటమిలో ఉత్సాహం పెరిగింది. తేజస్వియాదవ్, ఎంకెస్టాలిన్, సోనియాగాంధీ, మల్లిఖార్జున్‌ఖర్గే, శరద్‌పవార్, ప్రియాంకగాంధీవాద్రా, ఉద్ధవ్‌థాకరే, మెహబూబా ముఫ్తీ వంటి సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఇండియా బ్లాక్ కూటమి ఎన్నికలుప్రకటించిన తర్వాత నిర్వహించిన అతిపెద్ద ర్యాలీ అనే చెప్పాలి. రాజ్యాంగాన్ని మార్చుకునేందుకే బిజెపి ఈసారి 500 లోక్‌సభ స్థానాలు గెలిచితీరుతామని చెపుతోందని జమ్ముకాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ ఆరోపించారు. బిజెపిలోనినేతలు రాహుల్‌గాంధీపేరులో గాంధీని చూస్తే భయపడిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇదే సభలో ఆర్జెడి నాయకుడు తేజస్వియాదవ్‌మాట్లాడుతూ మా పోరాటం మోడీపైనో లేక అమిత్‌షాపైనో కాదని, విద్వేషపూరిత సిద్ధాంతాలపైనే అని అన్నారు. ముంబయినుంచే మహాత్మాగాంధీ క్విట్ ఇండియా పిలుపు ఇచ్చారని, ఇపుడు ఇండియా బ్లాక్ నాయకులు కూడా అదేపిలుపును ఇస్తున్నారని, బిజెపిని అధికారంనుంచి క్విట్‌చేయాలని పిలుపు ఇస్తున్నారన్నారు. ప్రజలు సమిష్టిగా పోరాడితే నియంతృత్వం అంతమవుతుందన్నారు.

# వరుస హిమపాతాలతో బండిపోరా సతమతం

**శ్రీనగర్, మార్చి 17:** జమ్ముకాశ్మీర్‌లో వరుస హిమపాతాల కారణంగా బండిపోర జిల్లాలో తీవ్రంగా మంచుకురుస్తోంది. దానితో రహదారులు మొత్తం మూసుకుని పోయాయి. ప్రయాణీకులు ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు.

మొత్తం 120 మందిప్రయాణీకులు మంచులో చిక్కుకోవడంతో వారిని తరలించడంకోసం బండిపోరా జిల్లా అధికారులు ప్రత్యేక హెలికాప్టర్లు ఏర్పాటుచేసారు.

బండిపోరా పట్టంనుంచి కంజల్వాన్ ఏరియాకు 60 మందిని కంజల్వాన్ ఏరియానుంచి బండిపోరకు మరో 60 మందిని తరలించినట్లు జిల్లా అధికారులు తెలిపారు. మంచులో చిక్కుకున్న ప్రయాణీకులను హెలికాప్టర్ల ద్వారా తరలిస్తున్న దృశ్యాలే ఎక్కడచూసినా కనిపిస్తున్నాయి.

ప్రాంతాల్లో ధారాళంగా మంచు కురుస్తుండటంతో రహదా ర్లన్నీ మంచుదుప్పటిలో ముసుగుతన్ని ఉన్నాయి. దీనితో ఎక్కడికక్కడ మంచును తొలగిస్తూ చిన్నపాటి ఎస్కవేటర్లను జమ్ముకాశ్మీర్ యంత్రాంగం ఏర్పాటుచేస్తోంది.

# మాజీమంత్రి మల్లారెడ్డి నివాసంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల భేటీ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసం (క్యాంపుఆఫీస్)లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పార్టీ ఎమ్మెల్సీలు, కీలక నాయకులు ఆదివారం సమావేశమయ్యారు. మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్.లక్ష్మారెడ్డి గెలుపు కోసం వారు చర్చించినట్లు సమాచారం. అయితే ఆదివారం నగరంలోని బోయినిపల్లిలోని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో వారు భేటి అయ్యారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజక వర్గ కీలక నాయకులు పాల్గొని చర్చించి నట్లు సమాచారం. ఇటీవల చర్చనీయాంశంగ మారిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి నివాసంలో గులాబి శ్రేణులు సమావేశం కావటం చర్చనీయాంశంగ మారింది. మల్కాజ్‌గిరి ఎంపి బిఆర్ఎస్ అభ్యర్థి ఆర్.లక్ష్మారెడ్డితో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిలు, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌రావు, దయానంద్‌రావు, కంటోన్మెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ కీలక నాయకులు పాల్గొన్నారు. మల్కాజ్‌గిరి నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రచారం విషయంలో తీసుకోవాల్సిన వాటిపై చర్చించినట్లు సమాచారం. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు సమావేశం కావటం ప్రాధాన్యత చోటు చేసుకుంది.

# ఢిల్లీలో తెలంగాణ భవన్ డిజైన్‌కు సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు

**ఆర్థిక క్రమశిక్షణ పునఃస్థాపితానికి రేవంత్ కృషి**

**సంక్షేమం అభివృద్ధికి దారులు వేసిన వందరోజుల పాలన**

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి**

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దేశరాజధాని ఢిల్లీలో నిర్మించతలపెట్టిన తెలంగాణభవన్ డిజైన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారని, ఇది తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్మించబోతున్నామని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. ఆదివారం ఢిల్లీలో మల్లురవి మాట్లాడుతూ త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని ఆయన ప్రకటించారు. సకల సదుపా యాలతో నిర్మాణం ఉంటుందని ఆయన అన్నారు. కేంద్రం ఇరు రాష్ట్రాల అదికారులు కూర్చుని ఏపి భవన్ విభజనను కొలిక్కి తెచ్చారని ఆయన అన్నారు. ఏపి భవన్ విభజనకి కేంద్రం అంగీకరించిందని తెలిపారు. ఆదివారం నాగు ఢిల్లీలో వేదికగా ఆయన మాట్లాడతూ తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలనకి ప్రాముఖ్యత ఉందని చెప్పారు. వంద రోజుల్లో సెక్యులర్ డెమక్రటిక్ పాలన పునరుద్ధరిస్తామని ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామి ఇచ్చామని తెలిపారు. గత పదేళ్ళుగా బిఆర్ఎస్ పాలనలో సెక్యులర్ డెమెక్రటిక్ పాలన లేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో సెక్యులర్ డెమొక్రటిక్ పాలన పునరుద్ధరణ చేశామని తెలిపారు. ప్రజలు ము ఖ్యమంత్రిని ఉప ముఖ్యమంత్రిని మం త్రులను కలవడానికి ప్రజాభవన్ సచివాలయం తలుపులు తెరిచామని చెప్పారు. ఆర్థిక క్రమ శిక్షణ గాడిన పెట్టా మని అన్నారు. 100 రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం చేసిన పనులు చూసి దేశంలో కేంద్రంలో తెలంగాణ మోడల్ ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అయోమయంలో ఉందని లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవిత అరెస్టుతో మాజీ మంత్రులు కెటిఆర్ హరీశ్‌రావు ఏం మాట్లాడుతున్నారో తెలియడంలేదని అన్నారు. వందరోజుల్లో ఒక్క తప్పుకూడా చేయలేదని ఆయన అన్నారు. బిఆర్ఎస్‌కు లోక్‌సభ అభ్యర్థులు కూడా దొరకడంలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ గెలకూడదని బిజెపి కవితను అరెస్టు చేసి డ్రామా ఆడుతోందని అన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావు ప్రజస్వామ్యపాలనపై ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు సచివాలంయలో ఆరు ఫ్లోర్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని కెటాయించిన సమయంలో ప్రజలు కలవడానికి అనుమతి ఉందని అన్నారు. రోజుకు ముఖ్యమంత్రి పద్దెనిమిదిన్నర గంటలు పనిచేస్తున్నారరని మల్లు రవి పేర్కొన్నారు.

# పోలీసు కస్టడీలో మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు

### రహస్య ప్రాంతంలో ఏడు గంటలపాటు విచారణ

### పైఅధికారి ఆదేశాలతో నేరాలు చేసినట్లు అంగీకారం

### ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్ఐబిలో కాల్ డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసం కేసులో ఈ విభాగం మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్ర ణీత్‌రావు అలియాస్ ప్రణీత్ కుమార్‌ను పంజాగుట్ట పోలీసులు ఆదివారం కస్టడీలోకి తీసుకున్నారు. చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా వున్న ప్రణీత్‌రావును ఉదయం పది గంటల సమయంలో కస్టడీలోకి తీసుకున్న పోలీసులు అనంతరం అతనికి ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి పశ్చిమ మండల పరిధిలో ఓ రహస య ప్రాంతానికి తరలించి విచారణ చేబట్టారు. కాగా మొదటి రోజు విచారణలో ప్రణీత్‌రావు తాను చేసిన నేరాలను అంగీకరించినట్లు సమాచారం. తన పై అధికారి ఆదే శాల మేరకే తాను ఈ నేరాలు చేసినట్లు అతను ఒప్పుకున్నట్లు తెలిసింది.

నిఘా విభాగం పరిధిలో వుండే స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో గత సర్కారు హయాంలో జరిగిన రాజకీయ నేతల అనధికార ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పై పోలీసుల విచారణ వేగం పుంజుకుంది. నేతల ఫోన్‌ల అనధికార ట్యాపింగ్‌లో భాగంగా అప్పట్లో ఎస్ఐబి కార్యాలయంలో వున్న ఎస్ఓటికి బాస్‌గా వున్న డిఎస్‌పి ప్రణీత్‌రావు దీనికి సూత్రధారిగా వుండడం తెలిసిందే. గత డిసెంబర్‌లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత కాల్ డేటా, హార్డ్ డిస్క్‌లలోని సమాచా రాన్ని తన వ్యక్తిగత కంప్యూటర్లు, పెన్ డ్రైవ్‌లలో డౌన్‌లోడ్ చేసుకుని, ఆ తరువాత వాటిని ధ్వంసం చేయడం విదితమే. ఇందుకుగానూ ప్రణీత్ రావు ఎలక్ట్రిక్ కట్టర్లు వాడినట్లు పోలీసుల విచారణలో తేలింది. కాగా ఈ విధ్వంసం జరిగాక కూడా ప్రణీత్ రావు ఇదే విభాగంలో రెండు నెలల పాటు కొనసాగాడు. ఈ నెల మొదటి వారం లో జరిగిన బదిలీలలో అతనికి సిరిసిల్లాలో నియమించారు. దీని తరువాత ఎస్ఐబిలో ఎస్ఓటి విభాగానికి వచ్చిన కొత్త అధికారి తన కార్యాలయాన్ని తనిఖీ చేసిన స మయంలో ఈ వ్యవహారం బయటపడింది. దీంతో ఎస్ఐబి అధికారులు ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా దీనిని తీవ్రంగా పరిగణించిన వారు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి, రెండు రోజుల తరువాత ప్ర ణీత్ రావును అరెస్టు చేసి ప్రాథమికంగా కొన్ని గంటల పాటు విచారించి కొంత సమాచారం సేకరించి రిమాండుకు తరలించారు. అనంతరం ఈ కేసులో మరింత సమా చారం కోసం ప్రణీత్ రావును వారం రోజుల కస్టడీకి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి ఉత్తర్వులు పొందడంలో పోలీసులు సఫలమయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు ఆదివా రం ఉదయం చంచల్‌గూడ జైల్లో వున్న ప్రణీత్ రావును కస్టడీలోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు అతన్ని మొదటి రోజు ఏడు గంటల పాటు విచారించారు. ఈ విచా రణ పశ్చిమ మండల పరిధిలోని ఓ పోలీసు స్టేషన్‌లో రహస్యంగా జరిగినట్లు తెలిసింది. ఈ విచారణను పశ్చిమ మండల డిసిపి విజయ్‌కుమార్ స్వయంగా పర్యవేక్షిం చినట్లు తెలిసింది. ప్రణీత్ రావు నేరాలపై విచారణ చేసేందుకు ఏర్పాటైన కమిటీకి బాస్‌గా వున్న జూబ్లీహిల్స్ ఎసిపి, ఆయన బృందంలోని నలుగురు ఇన్‌స్పెక్టర్లు కూడా విచారణలో పాల్గొన్నట్లు సమాచారం.

**నేరాలు అంగీకరించిన ప్రణీత్‌రావు**

ఇదిలా వుండగా పోలీసు కస్టడీలో మొదటి రోజు విచారణలో ప్రణీత్‌రావు తాను చేసిన నేరాలను అంగీకరించినట్లుగా సమాచారం. ఎస్ఐబిలో తాను పనిచేసిన సమ యంలో ఎస్ఓటిలో ఎలా చేరింది...? అక్కడ విధులు ఎలా నిర్వహించిందీ...? కూడా అతను పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. అప్పట్లో ఎస్ఐబిలో కీలక హోదాలో వున్న పై అధికారి ఆదేశాల మేరకే తాను ఇవన్నీ చేసినట్లు అతను అంగీకరించాడని సమాచారం. తనతో పాటు మరికొందరు ఇందులో పాల్గొన్నట్లు అ తను వెల్లడించినట్లు సమాచారం. మొదటి రోజు విచారణలో భాగంగా మధ్యాహ్నం సమయంలో గంట పాటు భోజన విరామం ఇచ్చిన పోలీసులు ఆ తరువాత మళ్లీ విచారణను కొనసాగించినట్లుగా తెలిసింది. కాగా పోలీసు కస్టడీలో భాగంగా ప్రణీత్‌రావు వారం రోజుల పాటు పోలీసుల అదుపులోనే వుంటాడు. ఇతన్ని ప్రతీరోజు చంచ ల్‌గూడ జైలు నుంచి తీసుకువచ్చి, విచారణ తరువాత మళ్లీ జైలుకు తరలించడం వల్ల సమయం వృధాగా భావించిన పోలీసులు వారం రోజుల పాటు తమ అదుపులో నే వుంచుకునేలా ఏర్పాట్లు చేశారు. పశ్చిమ మండల పరిధిలోని ఓ పోలీసు స్టేషన్‌లో ప్రణీత్‌రావు కోసం విడిది ఏర్పాటు చేసి, భద్రత కోసం కొందరు సిబ్బందిని నియ మించారు. రెండవ రోజు విచారణ సోమవారం జరగనుంది.

## రేపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికలలో ఇండియా కూటమి సత్తా చూపడానికి వ్యూహరచన చేయడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈనెల 19న న్యూఢిల్లీలో సమావేశం కాబోతున్నది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశలో మేనిఫెస్టోకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడటంతో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికకు తుది మెరుగులు దిద్దుతోంది. 19న జరుగబోయే సిడబ్ల్యుసి సమావేశం లోక్‌సభ ఎన్నికల ముందు జరిగే చివరి సమావేశం కాగలదు. కాంగ్రెస్ అనేక హామీలను లోక్‌సభ ఎన్నికలలో విజయం సాధించేందుకు ఇప్పటికే ప్రకటించింది. పేద మహిళలకు రూ. లక్ష ఇవ్వడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ కల్పించడం ప్రస్తుత రిజర్వేషన్ గరిష్టపరిమితి పెంచడానికి రాజ్యాంగ సరవణ చేయడం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ అసంఘటిత రంగంలోని కార్మికులకు సామాజిక భద్రత కలిప్పండచం వంటి మేనిఫెస్టోలో ఉన్నాయి.

# అధికారం ఉందని అహంకారం తగదు

### సిఎం రేవంత్‌రెడ్డిపై ఈటల ధ్వజంన



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అభ్యర్థి ఇటల రాజేందర్

**హైదరాబాద్ (నాచారం), మార్చి 17, ప్రభాతవార్త:** సీఎం రేవంత్ రెడ్డిపై బిజెపి మల్కాజి గిరి అభ్యర్థి ఇటల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నోరు ధ్గర పెట్టుకొని మాట్లాడు మోదిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆదివారం నాచారంలో మేడ్చల్ జిల్లా బీజేపి ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింగ్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అభ్యర్థి ఇటల మాట్లాడుతూ అధికారం ఉందని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆరోపించారు. బిల్డర్లను, వ్యాపార వెత్తలను బెదిరింపులకు గురి చేస్తూ బ్లాక్ మేయిల్ చేస్తున్నారని ఈయన వసూళ్ల చిట్టా రికార్డు అవుతుందని ఇది ప్రజలు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే తరహాల్లో మాట్లాడితే గత పాలకులకు పట్టిన గదే ఇయనకు పడుతుందని మండిపడ్డారు. ఫోన్ ట్యాంపరింగ్ చేస్తున్నారని మండి పడ్డారు.

నడమంత్రపు సిరిలాగా సీఎం పదవి వచ్చిన రేవంత్ రెడ్డిమోదిపై రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇటీవల నగరానికి వచ్చిన ప్రధాన మంత్రి మోదితో సీఎం కలిసి తమకు మోది పెద్దన్న అన్నారని, ఆయన ఆశీర్వాదం ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పాడం జరిగిందని ఆవెంటనే మోదిని ఎలా విమర్శిస్తారని ఎద్దేవ చేశారు. ఎన్నోఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న కొంపల్లి,అల్వాల్ ఫైఓవర్ల కోసం 175 ఎరకాల రక్షణ భూమిని మోది కెటాయించాలరని చెప్పిన రేవంత్‌రెడ్డి అదే నోటితో ప్రధానిని తిడుతున్నారని మండిపడ్డారు.గతంలో మాజీ సీఎం కూడా ఇదే రీతిలో మాట్లాడారని మండి పడ్డారు. కేసీఆర్ ఫోన్ ట్యాంపరింగ్ చేశారని విమర్శించిన రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాంపరింగ్ చేస్తున్నట్లు తమకు తెలిసిందని మరో సారి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు. ఇది ప్రజలు గమనిస్తూన్నారని చెప్పారు. మల్కాజిగిరిలో ఎవరు వచ్చినా ఎన్ని డబ్బులు ఖర్చుచేసినా గెలిచేది బీజేపీనే అని ఇటల రాజేందర్ పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు బిజేపీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీతి కేవలం మాటలతోనే పబ్బంగడుపుతఉందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మహిళా మోర్చ అద్యక్షురాలు శిల్పారెడ్డి, ఎస్సీ మోర్చ అధ్యక్షులు కళ్యాణ్ నాయక్, జిల్లా నాయకులు బాలచందర్,ఎంప్లా పద్మారెడ్డి,గోపాల్ గౌడ్, అనితా రెడ్డి, స్థానిక కాలనీవాసులు దత్తారెడ్డి రాగిరిమోహన్ రెడ్డి రమేష్‌వర్మ, వెంకటేశ్వర్ రావు, దామోదర్ రెడ్డి, అశోక్‌రెడ్డి, ఐలేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావున

## కాంగ్రెస్ పార్టీ విధానాలే బిజెపికి బలం

### మళ్లీ గెలిస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు

### సిపిఐ, సిపిఎంకు చెరో సిట్ కేటాయించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

**శంషాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** దేశంలో కాంగ్రెస్‌పార్టీ అవలంభిస్తున్న ఏకపక్ష విధానాల వల్లనే బిజెపి బలపడుతుందని బిజెపిని అడ్డుకోవాలంటే కాంగ్రెస్‌పార్టీ అని న పక్షాలను కలుపుకుని ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనమనేని సాంబశివరావు పేర్కొన్నారు. శంషాబాద్‌లో ఏర్పాటు చేసిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. దేశలో 400 సీట్లకు పైగా సాధించి అధికారంలోకి వస్తామని చెబుతున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని అడ్డుకోవడానికి సెక్యులర్ పార్టీలన్నీ ఏకం కావాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ముందుకు పోతేనే అది సాధ్యపడుతుందని అన్నారు.దేశంలో మరోసారి బిజెపి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికలకు ముందు మతత్వ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యవహరించి అధికారంలోకి వస్తుందని అన్నారు. రామమందిర నిర్మాణం పూర్తి కాకుండా దాని ప్రారంభించి అక్షింతలు ప్రతి ఇంటికి చేరేలా చేసి ప్రజలలో భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని సాంబశివరాము అన్నారు. గతంలో కూడా సర్జికల్ స్ట్రైక్స్ చేసే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుంటున్నారని ఆరోపిం చారు. ప్రజా సమస్యలను అభివృద్ధిని గాలికి వదిలి కేవల సెంటిమెంటును ఆధారంగా చేసుకుని అధికార పిఠా న్ని అధిరోహిస్తున్నదని సెక్యులర్ వాదులందరూ ఏకమై బిజెపిని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిపాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు పుస్తకాల నర్సింగ్‌రావు రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ఆ పార్టీ నాయకులు సయ్యద్ అప్సర్ యాదగిరి రెడ్డి యాదయ్య నర్రాగిరి రాచమల్ల యాదగిరి రామస్వామి శేఖర్‌రెడ్డి బద్దుల జంగయ్య రామకృష్ణ ప్రభుత లింగం, నీలమ్మ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్‌ఆర్టీసిలో భారీగా ఉద్యోగాల భర్తీ

### 3,035పైగా పోస్టుల నియామకానికి కసరత్తు

### ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** టీఎస్‌ఆర్టీసీ త్వరలో భారీగా ఉద్యోగాల భర్తీ చేపట్టనుంది. దాదాపు 3035కు పైగా పోస్టుల నియామకం చేపట్టేందుకు ఆర్టీసీ యాజమాన్యం పంపిన ప్రతిపాదనల పరిశీలన ప్రభుత్వ తుది దశలో ఉంది.కాగా,ప్రభుత్వం భర్తీ చేయనున్న ఖాళీల జాబితాలో అత్యధికంగా 2 వేల డ్రైవర్ పోస్టులు ఉన్నట్లు ఆర్టీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆర్టీసీలో గత పదేళ్లుగా కారుణ్య నియామకాలు మినహా మరే ఇతర నియామకాలు జరుగలేదు. ఏటా ఉద్యోగుల పదవీ విరమణలతో ఖాళీలు ఏర్పడి ప్రస్తుతం ఉన్న సిబ్బందిపై పని భారం పెరుగుతోంది. మరోవైపు,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల సంఖ్య రోజుకు దాదాపు 15 లక్షలకు పైగా పెరిగింది. దీంతో పాటు ఆక్యుపెన్సీ రేషియో సైతం 65 శాతం నుంచి 100 శాతానికి చేరుకుంది. దీంతో సిబ్బంది అదనంగా మరికొన్ని గంటలు పని చేయాల్సి వస్తోంది. ఈ క్రమంలో ఇటీవల కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా ఆర్టీసీలో మూడు వేల పోస్టుల భర్తీ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

ఈ పోస్టుల భర్తీతో ఆర్టీసీపై వేతనాల రూపంలో ప్రతీ నెలా రూ.8.40 కోట్లు, ఏడాదికి రూ.100 కోట్లకు పైగా అదనపు భారం పడుతుందని సంస్థ లెక్క కట్టింది. అయినప్పటికీ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికే ప్రభుత్వం మొగ్గు చూపింది. మరోవైపు, ఆర్టీసీ కొత్తగా భర్తీ చేయనున్న 3 వేలకు పైగా పోస్టులలో మూడింట రెండొంతులు అంటే 2000కు పైగా డ్రైవర్ పోస్టులే ఉన్నాయి.దీంతో అత్యధికంగా కొత్త డ్రైవర్ల వేతనాల కింద ఏడాదికి రూ.65.29 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేశారు. కాగా, ప్రస్తుతం ఆర్టీసీలో ప్రస్తుతం 42 వేల మంది ఉద్యోగులు ఉన్నారు.వీరిలో డ్రైవర్లు 14,474 మంది కాగా, కండక్టర్లు 17,410 మంది ఉన్నారు. వీరు కాకుండా సంస్థ ప్రైవేటు వ్యక్తుల నుంచి కాంట్రాక్టు పద్ధతిన తీసుకుని నడిపిస్తున్న అద్దె బస్సుల్లో ఆర్టీసీ నుంచి కేవలం కండక్టర్ మాత్రమే ఉంటాడు. ఆ బస్సుల్సిన అద్దెకిచ్చే యజమాని నుంచే ప్రైవేట్ డ్రైవర్ ఉంటారు. ఆర్టీసీ ఇటీవల తీసుకుంటున్న అద్దె బస్సులు సైతం ఎలక్ట్రిక్ బస్సులే కావడం విశేషం.

టీఎస్‌ఆర్టీసీ త్వరలో చేపట్టనున్న ఖాళీగా ఉన్న పోస్టులలో డ్రైవర్ 2000, శ్రామిక్ 743, డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానిక్) 114,డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) 84, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 23, మెడికల్ ఆఫీసర్ 14, సెక్షన్ ఆఫీసర్ (సివిల్) 11, ఎకౌంట్స్ ఆఫీసర్ 6 ఉన్నట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు.

అయితే, తాజాగా, పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ ముగిసిన తరువాతనే నియామక ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రూ.79.57 కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, కల్వర్టుల నిర్మాణం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్, మార్చి 17, ప్రభాతవార్త:** హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం రూ.79.57 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు ఆదివారం రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

ఈ ఉత్తర్వులు ఈనెల 15న జారీ అయినట్లు ఆయన పేర్కొనా న్నరు. రెండు నియోజకవర్గాల్లో మొత్తం 50 పనులు నిర్మించడం కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా రూ.3.50 కోట్లతో కల్మల్‌చెరువు, దిర్శించర్ల వరకు ఆర్‌అండ్‌బి తారు రోడ్డు నిర్మాణం కోసం, అలాగే రూ.2.80 కోట్లతో కల్మల్‌చెరువు నుండి గానుగబండ వరకు తారు రోడ్డు నిర్మాణం, అలాగే రూ.2.80 కోట్లతో అలింగాపురం నుండి హనుమంతులగూడెం వరకు ఆర్‌అండ్‌బి రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అలాగే రూ.84 లక్షలతో హనుమంతులగూడెం నుంచి సోమ్లతండా వరకు రూ.3.50 కోట్లతో కల్మల్‌చెరువు నుండి బొత్తలపాలెం వరకు రహదారి నిర్మాణం, అలాగే రూ.4.20 కోట్లతో కల మ్మల్ చెరువు నుండి పాలకీడు సబ్‌స్టేషన్ వరకు తారు రోడ్డు నిర్మాణం, మరో రూ.3.50 కోట్లతో గానుగబండ నుండి హనుమంతులగూడెం వరకు రూ.1.40 కోట్లతో గానుగబండ ఉన్నత పాఠశాల నుండి పరెడ్డిగూడెం వరకు,

అలాగే రూ.3.15 కోట్లతో పొనుగోడు నుండి అప్పన్నపేట వరకు రూ.50 లక్షలతో పొనుగోడు పాత బ స్టాండ్ నుండి మెయిన్ రోడ్డు వరకు, అలాగే రూ.70 లక్షలతో మల్లయ్యగూడెం నుండి పాత నేరేడుచర్ల వరకు, అలాగే రూ.1.80 కోట్లతో ముసిఓడ్డుసింగారం నుండి రోళ్లవారిగూడెం వరకు తారు రోడ్డు నిర్మా ణానికి నిధులు విడుదలైనట్లు తెలిపారు.

## దేవాదాయ శాఖ అర్చకులు, సిబ్బందికి వేతనాలు విడుదల

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణ దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బందికి ప్రభుత్వం వేతనాలను విడుదల చేసింది. ఈ మేరకు రూ.46,81 కోట్లను మంజూరు చేస్తూ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు విడుదల చేశారు. గత కొన్ని నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని దేవాదాయ శాఖ అర్చకులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు తమకు రావాల్సిన వేతనాలు సంబంధించిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. దీంతో ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. కాగా, దేవాదాయ శాఖ కమిషనర్‌గా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రిటైర్డ్ ఐఏఎస్ అనిల్ కుమార్ దేవాదాయ శాఖ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత విశ్రాంత అధికారులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అనిల్‌కుమార్ సైతం తన పదవికి రాజీనామా సమర్పించారు.

## అభ్యర్థుల ప్రకటనలో వెనకబడిన బిఆర్ఎస్

### కొనసాగుతున్న వలసలు

### రెండు లోక్‌సభ స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించిన బిజెపి

### ప్రచారానికి సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికల ప్రచారాలకు సమాయత్తం అవుతున్నాయి. ముందుగా అనుకున్నట్లుగానే మార్చి రెండవ వారంలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల అమలు శరవేగంగా చేపట్టింది. షెడ్యూల్ ప్రకటనలో అభివృద్ధి పనులకు ఫుల్‌స్టాప్ పెట్టి ఇక ఎన్నికలపై దృష్టి సారించనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో అభ్యర్థుల ప్రకటనలో బీజేపీ ముందు వరుసలో నిలిచింది. నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి సైదిరెడ్డి, భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ తరుపున పోటీ చేయనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో బీజేపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో నిమగ్నమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. కాంగ్రెస్ అధిష్టానం మాత్రం ఒక్క నల్గొండ లోక్‌సభ స్థానం నుంచి మాత్రమే ఎంపీ అభ్యర్థిని ప్రకటించిన సంగతి తెలిసిందే. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ఇంకా అభ్యర్థిని ప్రకటించలేదు. నల్గొండ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కే.రఘువీర్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని పార్టీ ఖరారు చేసిన సంగతి తెలిసిందే. భువనగిరి నుంచి కాంగ్రెస్ అధిష్టానం ఆశావాహుల పేర్లను పరిశీలనకు తీసుకుని ఒకటి, రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం కనిపిస్తుంది. బీఆర్ఎస్ మాత్రం రెండు లోక్ సభ స్థానాల్లో అభ్యర్థులను నేటికి ప్రకటించలేదు. అభ్యర్థుల ప్రకటనలో బీఆర్ఎస్ వెనుక పడిందనే ప్రచారం జోరుగా కొనసాగుతుంది. పలువురు అభ్యర్థులను పరిశీలనలోకి తీసుకున్నప్పటికి పోటీ చేసేందుకు ముందుకు రావడం లేదనేది సమాచారం. నల్గొండ ఎంపీ టిక్కెట్ కోసం గుప్తా అమిత్‌రెడ్డి ప్రయత్నించి చివరి దశలో విరమించుకున్నారు. ఆ తరువాత నల్గొండ ఎంపీ స్థానంలో మాజీ ఎమ్మెల్సీ తేర చినపరెడ్డి, రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి పేర్లు తెరపైకి వచ్చాయి. అదేవిధంగా రాంచంద్రనాయక్ పేరు కూడా బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలిస్తుంది. తేర చినపరెడ్డి మాత్రం బీజేపీతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది.

## విస్తరణకు రూ.750 కోట్లతో మదర్ డెయిరీ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారాన్ని విస్తరించేందుకు ప్రముఖ పాల సరఫరాదారు మదర్ డెయిరీ కొత్తగా 750 కోట్ల రూపాయల మేర మూలధన వ్యయం కింద పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. ఇప్పటికే మహారాష్ట్ర లోని నాగ్‌పూర్‌లో దాదాపు 525 కోట్ల రూపాయల పెట్టుబడితో పెద్ద డెయిరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది.

దీంతో రోజుకు 10 లక్షల లీటర్ల పాలను ప్రాసెసింగ్ చేయవచ్చు. డెయిరీకి చెందిన ప్లాంట్ల సామర్థ్యాలను విస్తరించేందుకు 100 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. అలాగే పండ్లు, కూరగాయల ప్రాసెసింగ్ కోసం రెండు కొత్త ప్లాంట్లను సైతం నెలకొల్పనుంది. వినియోగదారులకు చేరువయ్యేందుకు కీలక ప్రాంతాల్లో ఉన్న డెయిరీతో పాటు, పండ్లు, కూరగాయల సామర్థ్యాలను మెరుగు పర్చేందుకు ఈ మొత్తాన్ని వ్యయం చేయనున్నట్లు మదర్ డెయిరీ ఎండి మనీష్ బంద్లీష్ వెల్లడించారు. త్వరలో సఫాల్ బ్రాండ్ కింద 125 కోట్ల రూపాయల పెట్టుబడితో కర్నాటకలో కొత్త పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను కూడా ప్రారంభించాలని ప్రణాళిక వేస్తున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం సంస్థకు డెయిరీకి సంబంధించి 9 సొంత ప్రాసెసింగ్ ప్లాంట్లు ఉన్నాయన్నారు. మొత్తం రోజుకు 50 లక్షల లీటర్ల కంటే ఎక్కువ పాల ప్రాసెసింగ్ సమార్థ్యం ఉందని చెప్పారు. అలాగే నాలుగు హార్టీకల్చర్ ప్లాంట్లు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఏప్రిల్ 3 నుంచి ఎస్ఎస్‌సి మూల్యాంకనం

### 19 కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సోమవారం నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 2వ తేది వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ముగిసిన అనంతరం ఏప్రిల్ 3వ తేది నుంచి జవాబు పత్రాలు మూల్యాకనం ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో 19 కేంద్రాల్లో టెన్త్ మూల్యాంకనం కొనసాగనుంది. ఏప్రిల్ 3వ తేది నుంచి 11వ తేది వరకు మూల్యాంకనం కొనసాగించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఏప్రిల్ నెలాఖరు వరకు మూల్యాంకనంతో పూర్తిచేసి మే మొదటి వారంలో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## రాష్ట్రంలో నకిలీ ఎరువులు

### కంపోస్టు పేరుతో ఇసుక అమ్మకం

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నకిలీ ఎరువుల దందా సాగుతోంది. కొన్ని ఫెర్టిలైజర్ షాపుల నయా దందాతో రైతులు నష్టాలపాలవుతున్నారు. వీటిని కొనుగోలు చేస్తున్న కొందరు రైతులు వాటిని పంటలకు వేసినా అవి పని చేయక మోసపోతున్నారు. కొన్ని చోట్ల అయితే గడ్డలు కట్టిన యూరియా, ఇంకొన్ని చోట్ల గుళికలు కలిపి కొందరు అమ్ముతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోపక్క కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను కూడా విక్రయిస్తూ రైతులను మోసగిస్తున్నారు. ఈవిధంగానే కరీంనగర్ జిల్లాల్లో కంపోస్ట్ ఎరువు పేరుతో ఇసుకను అమ్ముతున్నట్లు పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఫెర్టిలైజర్ షాప్‌లో కంపోస్ట్ ఎరువు అడిగిన రైతులకు గుళికలతో కూడిన కార్బర్ పేరు గల కంపోస్ట్ ఎరువును అంటగడుతున్నట్లు చెబుతున్నారు. వాటిని పొలంలో చల్లగా అది ఎంతకూ కరగకపోవడాన్ని రైతులు గమనించారు. అనుమానం వచ్చిన రైతులు తాము కొనుగోలు చేసిన ఎరువును నీళ్లలో కలిపి చూసేసరికి ఫైన లేయర్ పోయి ఇసుక మిగిలడంతో తాము మోసపోయినట్లు గ్రహించారు. వీటిపై వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదులు చేశారు.



ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కె.భిక్షమయ్యను సత్కరిస్తున్న అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి

# గ్రామీణ బ్యాంకులన్నిటినీ కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలి

### ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 17, ప్రభాతవార్త :** దేశంలో ఉన్న గ్రామీణ బ్యాంకులను అన్నింటిని కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యేకంగా ఒక వ్యవసాయానికి సంబంధించిన రుణాలను అందించడానికి ప్రత్యేక బ్యాంక్ ఉండాలని, ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎటువంటి వ్యత్యాసం ఉండకుండా, వాణిజ్యబ్యాంకుల ఉద్యోగులతో వ్యత్యాసం లేకుండా సమర్ధవంతంగా బ్యాంకింగ్ సదుపాయాలు అందించే కార్యక్రమంతో ముందుకు సాగుతున్నాయన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌గ్రామీణ వికాస్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యనిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో ఎపిజివిబిఈయు పూర్వ ప్రధాన కార్యదర్శి, ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు కె.భిక్షమయ్య పదవీ విరమణ సభ ఎపిటిఆర్ఆర్ఈఎ అధ్యక్షుడు బి.రవికాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బ్యాంకింగ్ ఉద్యోగులకు సంబంధించిన పోరాటాల్లో 35 ఏళ్ళ పాటు పోరాటాల్లో బిక్షమయ్య లాంటి నాయకులు విశేషంగా సేవలందించారన్నారు. ఎపిజివిపి ప్రధానంగా బిక్షమయ్య 32 సంవత్సరాలుగా పనిచేస్తూ సంఘ కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తూ విజయవంతంగా సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధించారన్నారు. భారతదేశంలో ఏర్పాటైనా గ్రామీణ బ్యాంకులు మొదటి నుంచి కూడా పోరాటాల నుంచి వచ్చాయని, ఒక ప్రయోగాత్మకంగా వాణిజ్య బ్యాంకుల పనితనాన్ని సహకార బ్యాంకుల కలుపుకుని ఒక కొత్త బ్యాంకింగ్ రంగాన్ని తెవాలనే ఉద్దేశ్యంతో ఉద్యోగులకు అడహాక్ వేతనాలను అందస్తూ ప్రారంభమైన గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ నేడు ఇతర బ్యాంకులతో సమానంగా సేవలందిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు. అదే విధంగా గ్రామీణ బాంకులలో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ కండీషన్‌లు, ఉద్యోగభద్రత, దేశంలో కార్మిక చట్టాలు అమలు చేయాలని, వాణిజ్య బ్యాంకులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని చేసిన పోరాటాల ఫలితంగా నేడు ఈ రంగంలో పనిచేస్తున్న వారందరికి వేతనాలు కూడా అందుతున్నాయన్నారు. కాగా నేడు గ్రామీణ బ్యాంకులలో పనిచేస్తూ దాదాపు 65వేల మంది పదవీ విరమణ పొందారని, వారికి కూడా వాణిజ్యబ్యాంకుల ఉద్యోగులకు పదవీ విరమణ సందర్భంగా అందించే పెన్షనరీ బెనిఫిట్స్‌ను అందించాలని గత 25 సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా నేడు వారికి అందుతున్నాయన్నారు. గ్రామీణ బ్యాంకులు అనేక దఫాలుగా పని తీరు బాగాలేదు, అవసరం లేదన్న వివిధ కమిటీల ఆలోచన నుంచి వాటిని తిరిగి నిలబెట్టుకోవాలి, గ్రామీణ ప్రాంతాల్లో ఈ బ్యాంకుల సేవలు అవసరమని పోరాడి ఇంకా విస్తృతం చేయాలని పోరాటం చేశామని, దాని ఫలితంగా నేడు దేశంలో వివిధ గ్రామీణ బ్యాంకుల్లో 40కోట్ల మంది ఖాతాదారులకు ఈ రంగంలో పనిచేస్తున్న బ్యాంక్ ఉద్యోగులు, 90 శాతం ప్రజలు బ్యాంకులు లేనిచోట కూడా విశేషంగా సేవలను అందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాలలో ప్రాధాన్యతరంగాల్లో ప్రజలకు వివిధ అవసరాలకు అనుగుణంగా రుణాలను కూడా అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ గ్రామీణ బ్యాంకుల ద్వారా రూ.11లక్షల కోట్ల వ్యాపారం చేస్తున్నామని, అంటే స్టేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి వరుసలో ఆరవ స్థానంలో గ్రామీణ బ్యాంకులు ఉన్నాయని, ఆయా ప్రధాన వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే గ్రామీణ బ్యాంకులు మంచి లాభాల్లో ఉన్నాయని అన్నారు.దేశవ్యాప్తంగా అన్ని జిల్లాలు, గ్రామాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాలు అందించడం పథకాలు అమలు చేయడంలో గ్రామీణ బ్యాంకులే వాణిజ్య బ్యాంకులకంటే ముందుంటాయన్నారు. ముఖ్యం గా గ్రామీణ బ్యాంకులకు ఇచ్చిన లక్ష్యాన్ని నూటికి నూరు శాతం అమలుచేసి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సభలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రతాపరెడ్డి, ఎపిజివిబిఈయు అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు పి.వేణురావు, కెవిఎస్‌విఎన్.రాజు, ఎపిజివి బిఓఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెకె.మక్కడ్, జి. అప్పల నాయుడుతోపాటు టిజిబి, ఎపిజిబి, సిజిజిబి, ఎస్‌జిబి, ఎల్ఐసి, ఆర్‌బిఐ, నాబార్డు, బిఈఎఫ్ఐ, పెన్ష నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉభయ తెలుగు రాష్ట్రాలనుంచి పాల్గొని భిక్షమయ్యను ఘనంగా సత్కరించారు.

## భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి

### సిఎంకు మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు వినతి



సమావేశంలో మాట్లాడుతున్న గోనె ప్రకాశరావు

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 17, ప్రభాతవార్త:** శామీర్‌పేట మండలంలోని బొమ్మ రాశిపేటలో 920 ఎకరాల భూకుంభకోణం జరుగుతున్నదని, ఇందులో చాలా పలుకుబడికలిగిన రాజకీయ బడా నాయకులు, అధికారులు, వ్యాపారస్తులు ఉన్నారని తక్షణమే వేల కోట్ల రూపాయలు విలువగల ఈ భూ కుంభకోణంపై సమగ్రంగా విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బొమ్మరాశిపేట పరిధిలోని సర్వేనెంబర్లు 323 నుంచి 409 వరకు ఉన్న వాటిలోని 1,049 ఎకరాల భూమిని పార్లమెంట్ మాజీ సభ్యుడు దుగ్గిరాల బలరామకృష్ణ కొంతమంది వద్ద కొనుగోలు చేశారన్నారు. వీరంతా వివిధ కారణాలరీత్యా విదేశాల్లో వ్యాపారాల్లో నిమగ్నమయ్యారని చెప్పారు. దీంతో ఈ భూములపై కొంతమంది కన్నేశారని, హక్కుదారుల రికార్డులను తారుమారు చేసి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారని భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. మాజీ సిఎం కెసిఆర్ కుటుంబసభ్యులకు భూములు, ఫాహౌజ్‌లు ఉన్నాయని చెప్పారు. ధరణిలో లోసుగులు ఉన్నాయని గుర్తించిన రేవంత్‌రెడ్డి ధరణి కమిటిని వేశారని రైతు సంఘాల పేరుతో కొందరు బొమ్మ రాశిపేటలో వందల ఎకరాల భూమిని కొనుగోలు చేశారని ఆయన ఆరోపించారు. ఇటీవల బొమ్మరాశిపేటకు ధరణి కమిటీ వెళ్లిందని, ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసి, నిందితులను శిక్షించాలన్నారు.

# విశాల్ 'రత్నం' కోసం ' డోంట్ వర్రీరా చిచ్చా' బీట్

మాస్ యాక్షన్ హీరో, పురుచ్చి దళపతివిశాల్ సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు.. కోలీవుడ్, టాలీవుడ్‌లో విశాల్‌కుమంచి డిమాండ్ ఉంటుంది.. విశాల్ అంటే అందరికీ యాక్షన్ చిత్రాలు గుర్తుకొస్తాయి. అలాంటిది యాక్షన్ డైరెక్టర్ హరితో విశాల్ మూవీ అంటే యాక్షన్ మూవీ లవర్స్‌కు ఇక పండుగే.. దానికి తగ్గట్టుగానే. రత్నం అనే మూవీఫుల్ యాక్షన్ మూవీగా రాబోతోంది.. జీ స్టూడియోస్ తోపాటు స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా రత్నం అనే సినిమాను నిర్మిస్తున్నాయి. రత్నం చిత్రానికి హరి డైరెక్టర్‌గా, కార్తికేయన్ సంతానం నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కళ్యాణ్ సుబ్రహ్మణ్యం అలంకార్ పాండియన్ కోప్రొడ్యూసర్.. ఈ మూవీలో విశాల్ హీరోగా, ప్రియభవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్



సంగీతం అందిస్తునాననరు. రత్నం ఫస్ట్‌లుక్, టీజర్, పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈమూవీ నుంచి అదిరిపోయే పాటను రిలీజ్ చేశారు.. కాలేజీలో విద్యార్థుల మధ్య రిలీజ్ చేసిన ఈ పాట ఇపుడు వైరల్‌అవుతోంది.. పాటను రిలీజ్ చేసిన అనంతరం విశాల్ మాట్లాడారు.. ఇలా కాలేజీలో మా పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. డోంట్ వర్రీ మచ్చి.. ఎగ్జామ్స్ కోసం డోంట్ వర్రీ మచ్చి. .. కష్టాలు వస్తుంటాయి పోతుంటాయ్.. అన్నింటికీ ఆ దేవుడే ఉన్నాడు.. ప్రతి హీరోకి దేవిశ్రీ ప్రసాద్ అదిరిపోయే పాట ఒకటి ఇస్తారు.. నాకు కూడ అలాటి పాటను ఇవ్వమని అడిగాను.. హరి నా జీవితాన్ని చూసి ఈ పాటను రాయించాడా... అని అన్పిస్తోందని అన్నారు. శ్రీమణి రాసిన ఈ డోంట్‌వర్రీ రా.. పాటను దేవిశ్రీ ప్రసాద్ ఆలపించారు.. ఆయన ఇచ్చిన బాణీ మంచి ఎనర్జిటిక్‌గా అన్పిస్తోంది.. ఈచిత్రం షూటింగ్ పూర్తయినట్టుగా మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఏప్రిల్26న ఈచిత్రం విడుదల కానుంది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది

# కార్తికేయ 3 అఫీషియల్ కన్ఫర్మ్



హీరో నిఖిల్ సిద్ధార్థ్ తెలుగు, హిందీ భాషల్లో సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన కార్తికేయ2 తో దేశవ్యాప్తంగా పాపులారిటీ సంపాదించుకున్నారు. అప్పటినుంచి కార్తికేయ 3కి సంబంధించిన అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూశారు. తాజాగా నిఖిల్ కార్తికేయ 3ను కన్ఫర్మ్‌చేశారు. దర్శకుడు చందూ మొండేటి అడ్వెంచరస్ థ్రిల్లరన మూడవ ఫ్రాంచైజీకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌పై పనిచేస్తున్నారు.. ఇది త్వరలో ప్రారంభం కానుంది.. డాక్టర్‌కార్తికేయ సరికొత్త సాహసం కోనసం త్వరలోకార్తికేయ 3 రాబోతోంది.. ఇది స్పాన్ , స్కిల్ పరంగా చాలా బిగ్గర్‌గా ఉండబోతుందని, త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'పతంగ్'లో హే ..హాలో.. నమస్తే సాంగ్

ఇప్పటి వరకు భారతీయ సినిమాలోఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులుచూసి ఉంటారు. కానీ తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న చిత్రం పతంగ్.. సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్‌సినిమాస్ పతాకాలపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి ప్రణీత్ పత్తిపాటి దర్శకుడు.. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతి పగడాల , జీ సరిగమ రన్నరప్



ప్రణవ్‌కౌశిక్‌తోపాటు వంశీ పూజిత ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులు నటిస్తున్నారు.. నటుడు ఎస్పీ చరణ్ కీలకపాత్రలో కన్పిస్తున్నారు.. ఈచిత్రంషూటింగ్ పూర్తిచేసుకుంది.. ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు.. హీరో వంశీ మాట్లాడుతూ, అందరం కొత్తవాళ్లం చేశామన్నారు. ఈసాంగ్‌కు మంచి స్పందన వస్తోందన్నారు.. ప్రణవ్ కౌశిక్ మాట్లాడుతూ, సాంగ్‌కు అనూహ్యమైన స్పందన వస్తోందని చెప్పారు.. కార్యక్రమంలో శ్రీమణి , సంగీత దర్శకుడు జోస్ జిమ్మి, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌నాని బండ్రెడ్డి, హీరోయిన్ ప్రీతి పగడాల, ఎగ్జిక్యూటివ్‌నిర్మాత నిఖిల్ కోడూరు,

# 'హద్దు లేద్దురా...' ఫ్రెండ్‌షిప్‌తోపాటు మంచి యాక్షన్

ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా వర్ష, హ్రితిక హీరోహీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం హద్దులేదురా.. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్లపై వీరేష్ గాజులబళ్లారి నిర్మిస్తున్నారు.. రావి రామోహన్‌రావు సహనిర్మాత. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. మార్చి 21న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యలో బ్లాక్‌బస్టర్



దర్శకుడు గోపీచంద్‌మలినేని ముఖ్యఅతిథిగా ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.. హద్దు లేదురా.. దర్శకుడు రాజశేఖర్ తొలిసారి డైరెక్షన్ చేసినట్టు అన్పించలేదన్నారు సినిమా అద్భుతంగా తీశారన్నారు. చాలా మంచిసినిమా అవుతుందని తెలిపారు. మొదటి సినిమా ఫస్ట్‌బర్త్ లాంటి దని అన్నారు. నా మొదటి సినిమా డాన్ శీనును ఇప్పటికీ మర్చిపోలేనని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అనితెలిపారు. కార్యక్రమలో ఆశిష్ గాంధీ మాట్లాడుతూ నాటకం సినిమా టీజర్ లాంచ్‌కి గోపీచంద్‌గారు వచ్చారని, అదే సెంటిమెంట్ గా ఈసినిమా బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఇది ఫ్రెండ్‌షిప్ మూవీ అన్నారు. ఈసినిమా కచ్చితంగా బ్లాక్‌బస్టర్ మూవీ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రాజశేఖర్ మాట్లాడుతూ, జీవితాన్ని నచ్చినట్టుబ్రతకాలని చెబుతూ,ఈచిత్రానికి హద్దు లేదురా..అనే టైటిల్ పెట్టటం జరిగిందన్నారు. కార్యక్రమంలో తనికెళ్ళ భరణి, రాధామనోహర్ దాస్, నిర్మాత విరేశ్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో లుక్: రాశీఖన్నా

# 'లవ్ గురు' చూశాక మీ జీవితాల్లోని మహిళల్ని అర్ధం చేసుకుంటారు: విజయ్ ఆంటోనీ

విజయ్ అంటోనీ.. వైవిధ్యమైన మూవీస్ చేస్తూ సౌత్‌లో మంచి పేరు తెచ్చుకున్నారు.. ఆయన తొలిసారిగా రొమాంటిక్ ఎంటర్‌టైనర్ జానర్‌లో నటిస్తున్న చిత్రం లవ్ గురు.. ఈసినిమాలో మృణాళిని రవి హీరోయిన్‌గా నటిస్తోంది. లవ్‌గురు సినిమాను విజయ్ అంటోనీ ఫిలిం కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ అంటోనీ సమర్పణలో ఆయన నిర్మిస్తున్నారు. వినాయక్ వైద్యనాథన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాను రంజాన్ పండుగ సందర్భంగా ఏప్రిల్ 11న విడుదల చేయనున్నారు. తాజాగా ఆదివారం లవ్ గురు సినిమా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో విజయ్ అంటోనీ మాట్లాడుతూ, దాదాపు95 శాతం మందికి లవ్ ప్రాబ్లమ్స్ ఉంటాయని, ముఖ్యంగా అబ్బాయిలకు గర్ల్స్‌ను హ్యాండిల్ చేయటం అనేది అబ్బాయిలకుపెద్ద సమస్య అన్నారు.



ఈ లవ్ గురు సినిమా చూస్తే గర్ల్స్‌ను ఎలా హ్యాండిల్ చేయాలో తెలుస్తుందనితెలిపారు. నేనే లవ్‌గురులా ఆ పరిష్కారాలు చెబుతానని అన్నారు. ఈసినిమాలో లీలా అనే అమ్మాయితోనేను ఎన్నో ప్రాబ్లమ్స్ ఫేస్ చేస్తుటానని, ఆ సమస్యలను ఎలా ఎదుర్కొన్నాను. అనేది ఫన్నీగా దర్శకుడు చూపించారని అన్నారు. ఏప్రిల్11న రంజాన్ సందర్భంగా తెలుగురాష్ట్రాల్లో సుమారు 500 థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు వినాయక్ మాట్లాడుతూ, శర్వానంద్ హీరోగా నటించిన ఒకే ఒక జీవితం సినిమాకు నేను డైరెక్షన్ టీంలో వర్క్‌చేశానని తెలిపారు. అపుడు ఇక్కడ హైదరాబాద్‌లో మూడు నెలలు ఉన్నానని, ఆ టైమ్‌లో తెలుగు ఇండస్ట్రీ నటులకు ఎంత విలువ ఇస్తుంది అనేది చూశానని అన్నారు.. మా లవ్‌గురు సినిమాతో ఇపుడు మళ్లీ ఇక్కడకు రావటం సంతోషంగా ఉందన్నారు. విజయ్ అంటోనీ గారిసినిమాకు డైరెక్షన్ చేయటం మర్చిపోలేని అనుభూతి అని అన్నారు. కార్యక్రమంలో మృణాళిని రవి, పాటలు, మాటల రచయిత భాష్యశ్రీ తదితరులు మాట్లాడారు.

# ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు-2024 ప్రదానం

తెలుగు సినిమా అభివృద్ధికి పాటుపడిన ఎంతోమంది గొప్ప నటీనటులు, సాంకేతిక నిపుణులు, దర్శక, నిర్మాతలను సత్కరించేందుకు ఏర్పాటు చేసిన ఐకాన్స్ ఆఫ్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అవార్డులు ప్రదానంకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విజన్ వివికె హౌసింగ్ ప్రై.లి. సంస్థ అధినేత వివి విజయ్‌కుమార్ స్పాన్సర్‌గా వ్యవహరించారు. మురళీమోహన్, రోజారమణి, వీకే నరేష్,అచ్చిరెడ్డి, ఎస్వీకృష్ణారెడ్డి, చంద్రబోస్, రాజ్‌కందుకూరి,ప్రవాసాంధ్ర ప్రముఖులు టాక్‌షో ప్రయోక్త కిరణ్ ప్రభ, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, గోపీనాదరెడ్డి, ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్, జర్నలిస్టుప్రభు తదితరులు పాల్గొన్నారు.. తెలంగాణ ఎలక్షన్‌కమిషనర్ పార్ధసారధి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ అండ్ టెలివిజన్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ నాగబాల సురేష్,. దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, నటి రోజారమణి, అవార్డు కమిటీ మెంబర్ ప్రభు, విజయ్, మురళీమోహన్, వీకే నరేష్, కిరణ్ ప్రభ తదితరులు ప్రసంగించారు.



# ఒక అసిస్టెంట్ డైరెక్టర్ పడే వేదన నాకు తెలుసు...

కాన్సెప్ట్ ఫిలిమ్స్ బ్యానర్‌పై మార్చి 15న విడుదలైన సినిమా లంబసిరి.. భారత్‌రాజ్, దివి హీరోహీరోయిన్లుగా నటించారు. ఈసినిమాను దర్శకుడుకళ్యాణ్ కృష్ణ నిర్మిచంగా, నవీన్ గాంధీ దర్శకత్వం వహించారు. చిత్రం సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు నిర్మాత



కళ్యాణ్ కృష్ణ మాట్లాడారు.. నేను దర్శకుడిగా ఉండి, ఇంకో దర్శకుడితో సినిమా చేయటానికి కారణం టాలెంట్ ఉండి కూడ అవకాశాలు రాక చాలా మంది ఉంటారని అన్నారు.. నేను కూడ అలా అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డానని తెలిపారు. అందుకేనేను కొందరికి అవకావం ఇద్దామని ఈసినిమా నిర్మాణంలో అడుగుపెట్టానని అన్నారు.. సంగీత దర్శకుడు ఆర్ఆర్‌ధ్రువన్ మాట్లాడుతూ, లంబసిరి నాకు చాలాస్పెషల్ అని అన్నారు. సాంగ్స్‌బాగున్నాయని తెలిపారు. సినిమా చూసి వచ్చిన ప్రతి ఒక్కరూ ఎమోషనల్ అయ్యారని అన్నారు. కళ్యాణ్ కృష్ణగారు నాకు అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు ఈసినిమా చేస్తున్న టైంలో చాలా నేర్చుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో నటుడు మాధవ్ చిలుకూరి, దర్శకుడు నవీన్ గాంధీ, హీరోయిన్ దివి, హీరో భారత్ రాజ్ తదితరులుమాట్లాడారు.

**హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్‌నరామకృష్ణ, శ్రీహర్ష కొనగంటి దర్శకత్వం వహించిన అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ' ఓం భీమ్ బుష్'తో ప్రేక్షకులను అలరించబోతున్నారు. విసెల్యూలాయిడ్ ,సునీల్ బలుసు కలిసి సినిమాను నిర్మిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కుమంచి స్పందన వస్తోంది.. ఈచిత్రం మార్చి 27న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో ప్రియదర్శి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

దర్శకుడు హర్ష హుషారు సినిమా నుంచేపరిచయం... నేను తన గతచిత్రాల్లో పనిచేయాల్సింది కానీ కుదరలేదు..ఓం భీమ్ బుష్... కథ చెప్పినపుడుచాలా నచ్చింది.. శ్రీవిష్ణు, రాహుల్ అనేసరికి ఇంకా ఆసక్తి పెరిగింది.. అలాగే యూవీ లాంటి బలమైన నిర్మాణ సంస్థ ఉండటం, అలా అన్నీకుదిరాయి.. కథలో చాలా ఇంట్రెస్టింగ్ ఐడియా ఉంటుంది.. దానికి ఫాంటసీ, హారర్ ఎలిమెంట్స్ కూడ యాడ్‌చేయటం ఇంకా క్రేజీగా అన్పించింది.. అలాగే స్నేహితులతో కలిసి పనిచేయటం చాలా ఆనందాన్ని కల్గించింది.. ఇందులో నా పాత్ర పేరు డాక్టర్ వినయ్ గుమ్మాడి.. మా ఫ్రెండ్స అంతా ఉస్మానియా యూనివర్సిటీలో

## అందరినీ అలరించే క్లీన్‌ఎంటర్‌టైనర్



పిహెచ్‌డిచేయాలని చేరుతాం... కానీ ముఖ్యఉద్దేశ్యం మాత్రం అక్డ వచ్చే స్లయిఫండ్... ఉచిత హాస్టల్ సౌకర్యం కోసం.. నాది సైన్స్ ని బిలివ్‌చేసే పాత్ర.. మిగతా ఇద్దరు మాత్రం మంత్రాలు, తంత్రాలను నమ్ముతారు.. అలా మా ముగ్గురి మధ్య మంచి హ్యూమర్ ఉంటుంది.. సినిమా అంతా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. మధ్యలో మంచి ఎమోషనల్ పాయింట్ ఉంది.. అది యూనిక్‌గా ఉంటుంది. మేం ముగ్గురం కలసి బ్రోచేవారెవరురా.. చేశాం.. దానికి ఓం భీమ్ భుష్.. కి ఎక్కడా పోలిక ఉండదు. .అయేషా ఖాన్ నా జోడీగా కన్పిస్తారు. అలాగని రొమాంటిక్ సాంగ్స్ ఏమీ ఉండవు.. ఇది బడ్డీసినిమా కాదు.. ఎందుకంటే అందులోముగ్గురం కొంచెం మెచ్యూర్డ్ పాత్రలు. అనుకోకుడా ఓసమస్యలో ఇరుక్కుంటాం. కానీ ఓం భీమ్ బుష్ అలా కాదు.. మేం ముగ్గురం తింగరి పనులుచేసి సమస్యల్లో ఇరుక్కుంటాం..దానికీ దీనికి తేడా ఉంది.. సీక్వెల్‌కాదు.. హీరోగా నన్ను నేను నిరూపించుకోవటానికి ఇష్టపడతాను.. హీరో అనగానే ఒక ఇమేజ్ వస్తుంది. నటుడిగా ఉంటేచాలా స్వేచ్ఛగా ఒక నదిలా హాయిగా ప్రవహించవచ్చు.. నటుడిగా ఉంటే ఎక్కువ వైవిధ్యంచూపించవచ్చు. అవకాశాలు కూడ ఎక్కువగా ఉంటాయనేది నా నమ్మకం.. సునీల్, వంశీగార్లుసినిమాను చాలాగ్రాండ్‌గా నిర్మించారు.. అద్భుతమైన ప్రొడక్షన్‌వాల్యూస్ ఇందులోఉంటాయి. లీడ్‌రోల్‌లో ఒక

# కమ్మని కాఫీ కలల వ్యాపారం


వ్యాపారం యువతరం జపిస్తోన్న మంత్రం ఈమెదీ అదే కల. దాన్ని నెరవేర్చుకోవడానికి 'కెఫే'ని ఎంచుకుంది. స్థానిక, విదేశీ సంస్థలతో పోటీపడుతూ నెలకు లక్షల్లో ఆర్జించే స్థాయికి ఎదిగింది. కస్తాల దివ్య! ఈ 21 ఏళ్లమ్మాయి ప్రయాణమిది!




అమ్మానాన్నలది వ్యాపార నేపథ్యం. వాళ్లని చూసే దివ్యకీ వ్యాపారంపై ఆసక్తి కలిగింది. వీళ్లది హైదరాబాద్. చదువుతున్నప్పుడే ఏం చేస్తే బాగుంటుందని ఆలోచించేది. ఐబిఎస్‌లో బిబిఎ చేసిన తను మాస్టర్స్ కోసం యూకె వెళ్లింది. అప్పటికే 'కెఫే' ప్రారంభించాలనుకుంటున్న తనకు అది ఎలా ఉండాలన్న స్పష్టత అక్కడే వచ్చింది.

'కాఫీ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం. తాగామని అనిపించడం వేరు. ఆస్వాదించడం వేరు. నేను రెండో అనుభూతి కలినపంచాలనుకున్నా. అందుకే 'టేక్ అవే' విధానానికి ప్రాధాన్యమిచ్చా. పేరు దగ్గర్నుంచి.. ఏమేం అందించాలన్న దానిపై సొంతంగా పరిశోధన చేశా. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టాలని అనుకోలేదు. అందుకే ఎక్కడ పెట్టాలన్న దానిపై చాలా వెదికా. చివరికి ఐబిఎస్ క్యాంపస్‌లో 9 నెలల క్రితం 'హికే కేఫ్' తొలి అవుట్‌లెట్ ప్రారంభించా. అందుబాటు ధర, మార్కెట్‌లో దొరికే బ్రాండ్ తరహా రుచి ఈ రెంటికి ప్రాధాన్యమిచ్చా. నేను చదివిన కాలేజీనే కాబట్టి, జూనియర్లు, స్నేహితుల సాయం తీసుకోవడం.. కాలేజ్ క్లబ్స్‌లో పోస్టర్లు పెట్టడం ద్వారా మార్కెటింగ్ చేయించుకున్నా అంటోన్న దివ్య మరో మూడు నెలల్లోనే నగరంలో మరో అవుట్‌లెట్ ప్రారంభించింది.

## చెలి చిట్కా



ఒక చెమ్చా బైకార్బొనెట్ పొడిపి మరోచెమ్చా సర్ఫ్ పొడిని పావు లీటరు నీటిలో కరిగించుకొని ఆ ద్రవంలో వజ్రాల్ని ముంచి మెత్తని బ్రిజిల్స్ వున్న పాత బ్రష్‌లతో శుభ్రం చేసుకోవచ్చు. అలా శుభ్రపరచిని ఆభరణాల్ని ఎండలో వుంచకుండా కాటన్ క్లాత్‌లో తుడవాలి.

# అరుదైన స్టాంపుల సేకరణ చేస్తూ..




**రామాయణమంతా రామయ్య గొప్పతనం చెబితే.. సుందరకాండ మాత్రం హనుమ సాహసాల్ని వివరిస్తుంది. సంకల్పం ఉంటే సాగరాలనే జయించ వచ్చని చెబుతుంది. సుందర కాండపై ఇష్టంతో రామాయణాన్ని ప్రేమించి అరుదైన స్టాంపుల సేకరణ మొదలుపెట్టారు కర్ణాటకకు చెందిన శ్రీదేవి. వీటిని ప్రస్తుతం బెంగళూరులో ప్రదర్శిస్తున్న సందర్భంగా ఆ విశేషాలని పంచుకున్నారిలా..**

రామాయణాన్ని అమ్మ నోట వినడం అంటే మహా ఇష్టం. అందులోనూ సుందరకాండ చెబుతుంటే మైమరిచి వినేదాన్ని. తను చనిపోయినా.. ఆ లోటు లేకుండా చేశాయీ స్టాంపులు. అందుకే 20 ఏళ్లుగా వాటినీ ప్రేమించడం మొదలుపెట్టా. చాలామంది రామాయణాన్ని భారతీయ ఇతిహాసాలకే పరిమితం చేస్తారు. కానీ కెనడా, ఇండోనేషియా, మలేసియా, ఫిలిప్పీన్ దేశాల సంస్కృతిలోనూ రామాయణ పాత్రలని పూజిస్తారు. గౌరవిస్తారు. 2004లో మా మేనకోడల్ని పలకరించడానికని కెనడా వెళ్లా. అక్కడ లంకలో బందీ అయిన సీతను హనుమ కలిసిన సందర్భానినన ఓ స్టాంపుగా ముద్రించారు. ఆశ్చర్యపోయాను! చెడుపై మంచి విజయానికి గుర్తుగా కెనడా ప్రభుత్వం ఆ స్టాంపులను ముద్రించిందట. అది కూడా అచ్చంగా భారతీయశైలిలో ఉండటం చూసి ముచ్చటేసింది. వెంటనే అక్కడి పోస్టాఫీసులో రూ.5 నుంచి రూ. 20 వేల విలువైన స్టాంపులను కొన్నా. అలా నా 45వ ఏట నుంచీ స్టాంపుల సేకరణ మొదలు పెట్టా.

**రామాకిన్ వారి పాఠ్యాంశం...** ఇండోనేసియా సంప్రదాయ నృత్యాలు, నాటకాల్లో.. రామాయణానినన కథాంశంగా ప్రదర్శిస్తుంటారు. థాయ్‌లాండ్ జాతీయ పురాణ పుస్తకంగా రామాకిన్ (రామాయణం)ను నేటికీ పాఠ్యపుస్తకాల్లో భోధిస్తుంటారు. ఇలాంటి పుస్తకాలను ఆన్‌లైన్‌లో సేకరించి, వాటిల్లోని చిత్రాలనూ స్టాంపుల సేకరణలో ఉంచా. మరికాస్త వెనక్కి వెళ్లి.. స్వాతంత్ర్యానికి పూర్వి రాచరిక పాలనలోని స్టాంపులూ సేకరించా. రాజస్థాన్‌లోని హనుమగఢ్‌లో గ్రామాలన్నీ తిరిగి హనుమాన్ ఉన్న స్టాంపులను సేకరించా ఇప్పటివరకూ నా వద్ద రూ.5ల నుంచి వేల రూపాయల విలువైన స్టాంపులున్నాయి. ఏ దేశంలో వీటిని వేలం వేసినా కొంటూ ఉంటా. వీటికోసం ప్రతినెల రూ.10వేల వరకూ ఖర్చు చేస్తుంటా. మరో పక్క నాణేలూ సేకరిసునతన్నా. తాజాగా మలేసియా ప్రభుత్వం ముద్రించిన రూ.10 నాణేన్ని రూ12 వేలకు కొన్నా.

**అమ్మ గుర్తుగా...** మా అమ్మ చనిపోయినప్పుడు ఏడుపురాలేదు. ఎందుకంటే ఆమె ఇచ్చిన స్ఫూర్తి నాకు స్టాంపుల రూపంలో కనిపిస్తూనే ఉంది. అశోకవనంలో ఉన్న సీత స్టాంప్‌ని చూస్తే.. ఎంతటి కష్టంలోనైనా విశ్వాసాన్ని కోల్పోని అమ్మే గుర్తుకు వస్తుంది. నేటికీ సంస్కృతులు, సంప్రదాయాలు పాటించే ఏ దేశమైనా రామాయణాన్ని ఓ జీవన సారంగా అనుసరిసూనతనే ఉంది. అలాంటి రామాయణాన్ని స్టాంపుల ద్వారా ప్రచారం చేయటమే నా ఆశయం. ఇప్పటివరకూ దాదాపు 12 వేలకు పైగా స్టాంపులు ప్రదర్శనకు ఉంచా. కేంద్ర తపాలా కార్యాలయం ఇస్కాన్ వంటి సంస్థలూ గౌరవ సభ్యురాలిగా నన్ను గుర్తించడం సంతోషంగా అనిపిస్తోంది.




# ఒత్తిడికి రెండు నిమిషాల వ్యాయామం



ఒత్తిడి మనకు పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. నిద్రలేమి, నెలసరి సమస్యలు.. ఇలా దీనికి కారణాలు బోలెడు. కాబట్టి ఓ రెండు నిమిషాలు ఇలా చేస్తే అది కాస్తా మటు మాయం.

కళ్లు మూసుకొని దీర్ఘశ్వాస తీసుకొని వీలైనంత సేపు అలా పట్టి ఉంచండి. తర్వాత నెమ్మదిగా వదలాలి. ఈ ప్రక్రియలో ధ్యాసంతా పొట్ట మీదే ఉంచాలి. ఇలా రెండు నిమిషాలు చేస్తే చాలు. ఈ వ్యాయామం నాడీవ్యవస్థను నెమ్మదింపజేసి.. ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ చిన్న చిన్న వార్మప్‌లు.. నడుముపై చేతులు ఉంచి వెనక్కి వాలడం, జాగింగ్, స్ట్రెచింగ్ వంటివీ చేయొచ్చు. వేగంగా కొద్దిసేపు నడిచినా ఫలితం కనిపిస్తుంది. ◆. నేల మీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కళ్లు మూసి, మీరు ప్రేమించే వాళ్లనో.. మీకు ఆనందాన్నిచ్చే సందర్భాన్నో గుర్తు తెచ్చుకోండి. మనసు ఇతర అంశాల మీదకి మళ్లి ఆందోళన దూరం అవుతుంది. మనసు లగ్నం కావట్లేదనిపిస్తే ఎదురుగా ఉన్న వస్తువుని తదేకంగా చూడండి. కళ్లు మూసి మరోసారి ప్రయత్నించండి. మనసు తేలిక పడుతుంది. ◆. ఇతరులతో పోలిస్తే మీరు ఏ అంశాల్లో మెరుగ్గా ఉన్నారో ఆలోచించుకోండి. కనీసం మూడు అంశాలను ఎతుక్కున్నా చాలు. జీవితం మీద సానుకూల భావన ఏర్పడుతుంది. ఇదీ ఒత్తిడిని తగ్గించే మార్గమే. పోనీ.. మంచి జోక్‌ని గుర్తుతెచ్చుకోండి. లేదా చదవండి.. నవ్వు ఎండార్ఫిన్లను విడుదల చేసి, ఒత్తిడిని దూరం చేస్తుంది.

◆ మొక్కల మధ్యకు వెళ్లండి. ఆ పూల సువాసనలు చూడండి. ఆ అవకాశం లేకపోతే ఆరోమా ఆయిల్‌ని వాసన చూడటమో.. సెంటెడ్ క్యాండిల్‌ని వెలిగించడమో చేసినా చాలు. ఇవి మనసును తేలికపరిచి ఒత్తిడిని తగ్గిస్తాయి.

# సిరిముువ్వల సందడితో..







వర్ణభరితమైన వస్త్రంతో తయారు చేసిన కల్హాపూరి పాదరక్షలకు అదనపు హంగులద్దుతున్నారు డిజైనర్లు. వెండి లాకెట్లకు చివర్లలో మువ్వలద్ది మరీ.. కొత్త సోగసులిస్తున్నారు. వీటిని ధరించిన పాదాల అందం రెట్టింపు అవుతుంటే వేసే ప్రతి అడుగూ.. ఉత్సాహం మోసుకొస్తుంది. ఈ సిరిముువ్వల చప్పుడు మీ మనసునూ, దోచేయడం ఖాయం.












# ఇంటి పనులు చేసి పెట్టే సంస్థలు

**పండుగలకు, వేడుకలకు ఇల్లు శుభ్రం చేయటం, పిండి వంటలు.. ఇలా ఎన్నో పనులుంటాయి. అన్ని పనులూ మనమే చేసుకునేంత సమయం, ఓపిక ఉండకపోవచ్చు. ఇక ఉద్యోగినుల గురించి చెప్పక్కరలేదు. కానీ ఇప్పుడు ఆ పనులన్నింటినీ సులువుగా చేసిపెట్టే ఆన్‌లైన్ సేవా సంస్థలూ బోలెడు వచ్చేశాయి.**



✸ ఇంటి మొత్తాన్ని డీప్‌క్లీన్ చేయాలంటే కొంచెం కష్టమే. కొందరిని డస్ట్ అలర్జీ వంటి సమస్యలూ వేధిస్తాయి. ఈ ఇబ్బంది లేకుండా 'నో బ్రోకర్', 'అర్బన్ కంపెనీ, 'సఫాయివాలే', క్వాలిటీ వంటి ఆన్‌లైన్ సర్వీసులని బుక్ చేసుకుంటే వారే వచ్చి వంటగది, బాత్‌రూమ్‌లు, బాల్కనీలు లేదా ఇల్లంతా అయినా సరే శుభ్రం చేసేస్తారు. శ్రమ తగ్గుతుంది. పండగ సమయాన్ని పిల్లలతో కలిసి ఆనందించొచ్చు.

✸ పండగంటే బంధువుల రాక తప్పనసరి.. వాళ్లు వచ్చే సమయానికి ఇంట్లో ఫ్యాన్లు, ఫ్రిజ్‌లు, సోఫాలు, ఎసిలు రిపేర్ అయి ఉంటే బాగుంటుందా? ఆ సమయానికి ఇబ్బంది పడకూడదంటే.. 'హెల్పర్, మిస్టర్ రైట్ వంటి ఆన్‌లైన్ యాప్స్‌లో సర్వీస్ బుక్ చేసుకోవచ్చు. పండగకి ఇంటికి కొత్త పెయింటింగ్ వేయించాలంటే 'పెయింట్ మై వాల్స్', 'నిపాన్ పెయింట్స్', 'డెక్కన్ క్లాప్' వంటి సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. ఇంట్లో చెదలవల్ల ఇబ్బంది పడుతుంటే హాయ్‌కేర్,రెంటోకిల్, జిమ్‌బర్ వంటి పెస్ట్ కంట్రోల్ సర్వీసులని ఆశ్రయించవచ్చు.

✸. ఈ సమయంలో ప్రత్యేకంగా కనిపించాలనుకుంటే, పెడిక్యూర్, మానిక్యూర్, ఫేషియల్, స్పా, హెయిర్ కట్ వంటి సేవలను అందించే 'యస్ మేడమ్', మేక్ ఓ, గ్లామెరా వంటి యాప్‌లు ఎన్నో అదుబాటులో ఉన్నాయి. అలానే బాల్కనీని అందంగా తయారుచేసే ఆన్‌లైన్ సంస్థలూ అనేకం ఉన్నాయి. కావాలనుకుంటే ఆన్‌లైన్లో వెతికేయండి.

# మూడు పదులు దాటాయా !



మూడు పదుల్లోకి అడుగుపెడితే చాలు.. చాలామంది మహిళలకు జీవితంపై బోలెడు సందేహాలూ, భయాలూ మొదలవుతుంటాయి. అయితే, తమని తాము తెలుసుకోవడానికీ, భవిష్యత్తు ప్రయాణాన్ని మరింత ఆనందంగా గడపడానికీ ఇదే మంచి సమయం అంటారు మానసిక నిపుణులు.

**మిమ్మల్ని మీరు ప్రేమించుకోండి:** 30లోకి వచ్చారో లేదో జీవితమంతా చూసేశామన్నంత నిరాశ కొందరిలో కనిపిస్తుంది. బరువు పెరగడం, వయసుతో పాటు వచ్చే హార్మోన్ల సమస్యలు, ఇతరత్రా ఆసక్తులను కోల్పోవడం వంటివెన్నో దీనికి కారణం. అలాగని ఇతరులూ అదే దృష్టితో చూస్తున్నారని అనుకోవద్దు. భవిష్యత్తు సంతోషంగా సాగిపోవాలంటే..మిమ్మల్ని మీరు ప్రేమించుకోవాలి. అందుకు ఇదే మంచి సమయం మరి.

**అభిరుచులు అలవరుచుకోండి :** యవ్వనంలో ఏదో సాధించాలన్న తపన. కారణాలేవైనా.. అప్పుడది చేయలేకపోయి ఉండొచ్చు. మూడు పదులు దాటేసరికి వ్యక్తిగతంగానే కాదు, వృత్తినైపుణ్యంలోనూ మంచి స్థాయిలోనే ఉంటాం. కాబట్టి.. తీరిక చేసుకుని మరీ మీదైన అభిరుచిని పెంచుకోవడానికి ప్రయత్నించండి. సంగీతం వినడం, నేర్చుకోవడం, పుస్తకం చదవడం, రాయడం.. ఏదైనా కావొచ్చు. లేదంటే ఒకప్పుడెప్పుడో మిమ్మల్ని ఆకట్టుకునన అంశాలేవైనా ఉంటే వాటిపై పట్టు చేజిక్కించుకుంటే మానసిక సంతృప్తి మిగులుతుంది.

**ఆరోగ్యమూ ముఖ్యమే:** భవిష్యత్తులో ఎముకలు గుల్లబారకుండా కాల్షియంతో గట్టిపడేలా చేయా ల్సింది ఇప్పుడే కాబట్టి ఆరునెలలు లేదా ఏడాదికో వైద్య పరీక్షలు చేయించుకోండి. ఏ మాత్రం అనుమానం వచ్చినా నిర్ధరించుకోండి. బరువు మీద ఓ కన్నేసి ఉంచండి. వ్యాయామం మీద దృష్టిపెట్టండి.

# వంటగదిలో లిడ్ హోల్డర్



కూర, చారు లాంటివి ఏం చేస్తున్నా.. మధ్యమధ్యలో కలియతిప్పడం తప్పనిసరి. లేదంటే.. అడుగంటుతుంది. అలా కలియబెట్టడానికి మూత తీసినప్పుడు.. దాన్ని మరో పాత్ర మీద పెడితే జిడ్డు అంటుతుంది. మరో చేత్తో పట్టుకుందామంటే సౌఖ్యంగా ఉండదు. ఈ ఇబ్బందిని తొలగించడానికి వచ్చిందే మల్టీ ఫంక్షనల్ లిడ్ హోల్డర్. ఈ స్టాండ్‌లో మూత, గరిటె రెండూ పెట్టేయొచ్చు. బాగుంది కదూ.. నచ్చితే మీరూ

# ఉల్లిపొట్టుతోఆరోగ్యం..

**ఇంట్లోవంటచేసేటప్పుడుకచ్చితంగా ఉల్లిపాయ వేయాల్సిందే. తర్వాత వాటి పొట్టుని పారేస్తాం. కానీ దాంతో ఇతరత్రా ఆరోగ్య ప్రయోనాలూ ఉన్నాయి. అవేంటో చూసేద్దాం.**

◆ కొన్ని సార్లు అలర్జీల కారణంగా పాదాలు దురద పెడుతుంటాయి. అలాంటప్పుడు ఉల్లి, వెల్లుల్లి పొట్టును గోరువెచ్చని నీటిలో వేసి పాదాలను ఆ నీటిలో ఉంచితే చాలు. దీనిలోని యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి.

◆. చాలామందిలో నిద్రలేమి సమస్య ఉంటుంది. దాన్ని తగ్గంచడానికి ఉల్లిపొట్టు ఉపయోగపడుతుంది. దీనిలోనూ పోషకాలూ, ఖనిజాలూ నిండుగా ఉంటాయి. ఒక కప్పు నీటిని వేడి చేసి అందులో ఉల్లిపొట్టు వేసి మూడు నిమిషాలు మరగనివ్వాలి. అందులో కాస్త నిమ్మకాయరసం, తేనె జోడించి ఆరోగ్యకరమైన టీని ఆస్వాదించవచ్చు. ఇది ఇంద్రియాలను శాంతపరిచి, కమ్మని నిద్రని అందిస్తుంది.

ఆ. పొట్టు మరిగించిన నీళ్ల క్రిమిసంహారకంగా పనిచేస్తాయి. గొంతులో నొప్పి, మంటను తొలగిస్తాయి. శ్వాసకోశ సమస్యలు రాకుండా ఉంటాయి. గొంతు ఇన్‌ఫెక్షన్లు రావు.

# ప్రకృతి



**భూమిరాపోనలో**
**వాయుః ఖం**
**మనోబుద్ధిరేవచ !**
**అహంకార ఇతీయం మే భిన్నా**
**ప్రకృతిరష్టధా !!**

ఇది భగవద్గీత ఏడవ అధ్యాయములోని నాలుగవ శ్లోకం. దీని అర్థం భూమి నీరు, అగ్ని, వాయువు ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము అని నా ప్రకృతి ఎనిమిది విధములుగా కలదు దీన్ని అపరా ప్రకృతి అని లేక జడ ప్రకృతి అని అంటారు. ఇది కాక ఈ సంపూర్ణ జగత్తును ధరించునట్టి మరొక ప్రకృతి కలదు అదేయేనా జీవరూప 'పరాప్రకృతి' లే చేతన ప్రకృతి అని తెలిసికో అని శ్రీకృష్ణుడు తదుపరి శ్లోకంలో అర్జుననకు చెబుతాడు. అంటే దేవడిని ఒక నాణెంగా భావిస్తే దాని ఒక వైపు అపరా ప్రకృతి, మరొక్కవైపు పరా ప్రకృతి అపరాప్రకృతిలో భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు బుద్ధి, అహంకారము ఉన్నాయి. అవి ఉన్నట్లు అందరూ అంగీకరిస్తారు. అంటే దైవం ఉన్నట్టు అందరూ అంగీకరిసూనతన్నట్లే కదా? ఇక రెండవ వైపు అంటే దైవం కున్న పరాప్రకృతిని కొందరు అంగీకరింపకపోవచ్చు. అంత మాత్రాన వారు నాసికులవుతారా? తమకు తాము నాసికులుగా వారు పేర్కొనవచ్చు, కానీ దైవానికి ఉండే రెండు వైపులనూ చూసినవారు వారిని నాస్తికులుగా పేర్కొని వారిని అవహేళన చేయవచ్చా? దైవానికున్న మరోవైపుని కూడా వారు గ్రహించే విధంగా కృషి చేయాలి. భగవద్గీతా సారాన్ని గ్రోలినవారంతా ప్రతి దాన్ని గుడ్డిగా నమ్మటం కన్నా నాస్తికులుగా ఉండటమే మంచిదంటాడు. ప్రపంచ ప్రఖ్యాత హిందూ ప్రబోధకుడు స్వామి వివేకానంత. నాస్తికులపట్ల ఎంతో ఉదారంగా వనయవహరించి ప్రేమను పంచాడు భగవాన్ సత్యసాయి. దేవుడున్నాడని నమ్మే వారిలో ఎంతరో మోసగాళ్ళున్నారు. దేవడు లేడనే నాస్తికుల్లో ఎందరో పరోపకార పరాయణులున్నారు. హేతువాదులు, నాస్తికులు, ఆస్తికులు ఎవరైతే నేమి? అందరూ భగవంతుని పిల్లలే మేము ఆసికులం అంటూ ఇతరులను మోసగిస్తున్న వారిని ఆయన ప్రేమించాడు. మేము నాస్తికులం అంటూ పరోపకారం చేస్తున్న వారిని ఆయన శిక్షించడు. ఎవరి కర్మకు తగిన ఫలం వారికిస్తాడు.



**- రాచమడుగు శ్రీనివాసులు.**

# మేలు చేసే మునగాకు !

**మునగాకు తింటే ఎముకలు బలంగా మారతాయి. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఆహారం చక్కగా జీర్ణమవుతుంది. ఇలా ఈ ఆకు వల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయంటూన్నరు నిపుణులు.**



◆ మునగాకులో బీటా కెరొటిన్ దండిగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని కపాడుతుంది.

◆. ఈ ఆకుల నుంచి ఇనుము పుష్కలంగా లభిస్తుంది. కూర, పప్పు, వేపుడు, పొడి.. ఇలా వివిధ రకాలుగా మునగాకును ఆహారంలో చేర్చుకుంటే రక్తహీనత సమస్య ఎదురుకాదు.

◆. పాలతో పోలిస్తే మూడొంతుల క్యాల్షియం ఇందులో అధికంగా ఉంటుంది. 100 గ్రాముల మునగాకు నుంచి దాదాపు నాలుగు వందల మైక్రోగ్రాముల క్యాల్షియం అందుతుంది. దీనినన పొడిలా, కూరల్లో వేసుకుని తీసుకుంటే ఎముక సంబంధ సమస్యలు తలెత్తవు.

◆. మునగాకులోని కొన్ని రసాయనాలు రక్తనాళాలు గట్టిగా మారకుండా చూస్తాయి. వీటిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్‌ను తగ్గించే ఔషదగుణాలుంటాయి.


◆. దీనిలోని పీచు ఆహారం త్వరగా జీర్ణమయ్యేందుకు తోడ్పడుతుంది. అంతేకాదు బయటకు పంపేస్తుంది. కాబట్టి ఊబకాయులు తమ ఆహారంలో దీన్ని చేర్చుకోవచ్చు.

◆ ఈ ఆకుల్లో విటమిన్-సి కూడా రక్తపోటును తగ్గిస్తుంది. పీచు రక్తస్థాయిలను క్రమబద్ధీకరిస్తుంది. మధుమేహులు ఎక్కువగా తీసుకుంటే మంచిది. మలబద్ధకంతో బాధపడేవారు ఈ ఆకులను తరచూ తీసుకుంటే సమస్య తగ్గుతుంది.

◆. మునగలోని ఫైటోకెమికల్స్, పాలీఫినాల్స్ శరీరంలోని మలినాలను బయటకు పంపించి రక్తంలోని ఫ్రీరాడికల్స్‌ను నిర్మూలిస్తాయి.

# ఐపిఎల్‌కు స్టార్ ప్లేయర్లు నో

## ఇంటర్నేషనల్‌లో పేరున్నా దూరం



**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్స్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఒకటిగా పేరొందింది. 2008లో ప్రారంభమైన ఐపీఎల్ శరవేగంగా అభివృద్ధి చెంది ప్రస్తుతం 17వ సీజన్‌లోకి చేరుకోబోతోంది. ఇప్పటి వరకూ ఈ లీగ్‌లో పలువురు స్టార్ పేలయర్లు పాల్గొన్నారు. భారత్‌తో పాటు, విదేశాలకు చెందిన లెజండరీ క్రికెటర్లు చాలా మంది ఐపీఎల్ ఆడారు. వాస్తవానికి ఐపీఎల్ ఛాన్స్ కోసం అత్యధిక మంది క్రికెటర్లు ఎదురు చూస్తుంటారు. కేవలం రెండు నెలల క్రికెట్‌తో ఈ స్థాయి సంపాదన మరెక్కడా లభించదు. అయితే ఇప్పటికీ కొంత మంది స్టార్ క్రికెటర్లు ఐపీఎల్‌కు దూరంగా ఉంటున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లో గొప్ప పేరు సంపాదించినా ఐపీఎల్ మ్యాచ్‌ల్లో మాత్రం ఆడకపోవడం విశేషం. అటువంటి ఆటగాళ్ల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటే జేమ్స్ అండర్సన్ ఆల్ టైమ్ స్వింగ్ బౌలర్లలో ఒకడు. టెస్ట్ క్రికెట్‌లో 700 వికెట్లు తీసిన మొట్ట మొదటి పేసర్. అలాగే ఫిట్‌నెస్‌కు మారుపేరైన అండర్సన్ ఇప్పటికీ 40 ఏళ్ల వయస్సులోనూ బౌలింగ్‌లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్-ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కూడా ఆడాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ స్టార్‌గా పేరున్న ఈ ఆటగాడు ఇప్పటి వరకూ ఒక్క ఇండియన ప్రీమియర్ లీగ్‌లో కూడా ఆడలేదు. ఇక ప్రిన్స్ ఆఫ్ ట్రినిడాడ్ గా గుర్తింపు పొందిన బ్రియాన్ లారా ఆల్ టైమ్ అత్యుత్తమ బ్యాటర్‌లలో ఒకడు. లారా తన కెరీర్‌లో 400కు పైగా టెస్టులు, వన్డేలు వంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ ఐపీఎల్ ఫ్రాంచైజీకి హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. కానీ లారా ఏ సీజన్‌లోనూ పేలయర్‌గా ఐపీఎల్‌లో మ్యాచ్ ఆడలేదు. ఇంగ్లాండ్ టాప్ క్లాస్ పేసర్ స్టువర్ట్ బ్రాండ్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్. టెస్టు క్రికెట్‌లో సుదీర్ఘకాలం రాణించాడు. ఇంగ్లాండ్ టీ 20 టీమ్‌కు కెప్టెన్‌గా కూడా వ్యవహరించాడు. 56 టీ 20లు ఆడిన బ్రాండ్, 4/24 అత్యుత్తమ గణాంకాలతో మొత్తం 65 వికెట్లు పడగొట్టాడు. అయితే బ్రాడ్ 2011లో పంజాబ్ కింగ్స్ ఫ్రాంజైజీలో భాగంగా ఉన్నా, ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. అలాగే బంగ్లాదేశ్‌కు చెందిన అత్యుత్తమ క్రికెటర్లలో ముష్ఫికర్ రహీమ్ ఒకడు. రహీమ్ హిట్టర్, బెస్ట్ వికెట్ కీపర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. కానీ టీ 20 ఫార్మాట్ అతనికి పెద్దగా కలిసి రాలేదు. 102 అంతర్జాతీయ టీ 20 మ్యాచ్‌లు ఆడిన రహీమ్, 19.23 యావరేజ్‌తో 1,500 పరుగులు చేశాడు. ఐపీఎల్ వేలంలో ఉన్నా రహీమ్‌ను ఏ ఫ్రాంచైజీ కూడా కొనుగోలు చేయ లేదు. దీంతో రహీమ్‌కు ఐపీఎల్ బరిలోకి దిగే ఛాన్స్ రాలేదు. కాగా బాంగ్లాదేశ్ డాషింగ్ లెఫ్ట్ హ్యాండర్, ఓపెనర్ తమీమ్ ఇక్బాల్‌కి ప్రపంచ క్రికెట్‌లో మంచి గుర్తింపు ఉంది. టెస్టు మ్యాచ్‌లో లార్డ్స్‌లో సెంచరీ సాధించిన తొలి బంగ్లాదేశ్ ఆటగాడిగా రికార్డు సాధించాడు. అంతేకాకుండా 78 ఇంటర్నేషనల్ టీ 20 మ్యాచ్‌లు ఆడాడు. 24.08 యావరేజ్‌తో 1,758 పరుగులు చేశాడు. ఇందులో 7 అర్ధ సెంచరీలు, ఒక సెంచరీ కూడా ఉన్నాయి.

# ఐపిఎల్ తొలి విడత మ్యాచ్‌లు ఎక్కడంటే

**హైదరాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా గుర్తింపు పొందిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024, 17వ సీజనుకు సంబంధించి ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుగుతున్నాయి. తొలి నాలుగు రోజుల్లోనే 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. మొత్తంగా తొలి విడతకు సంబంధించి ఈ 15 రోజుల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు రోజులు మాత్రం డబుల్ హెడర్స్ అంటే ఒక రోజే రెండు మ్యాచ్‌లు ఉండనున్నాయి. డబుల్ హెడర్ ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మిగిలిన రోజుల్లో జరిగే మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు మొదలవుతాయి. ఈ తొలి విడత ఏ ఏ జట్ల మధ్య, ఎక్కడెక్క మ్యాచ్‌లు జరుగుతాయనేది తెలుసుకుంటే..




1) మార్చి 22న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య చెన్నైలో రాత్రి 7.30 గంటలకు,
2) మార్చి 23న పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు ఢిల్లీ క్యాపిటల్ (డిసి) మధ్య మొహాలీలో మధ్యాహ్నం 3.30 గంటలకు,
3) మార్చి 23న కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు మధ్య కోల్‌కతాలో రాత్రి 7.30 గంటలకు,
4) మార్చి 24న రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)కు మధ్య జైపూర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు,
5) మార్చి 24న గుజరాత్ టైటాన్స్ (జిటి)కు ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు మధ్య అహ్మదాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
6) మార్చి 25న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబి)కు పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) మధ్య రాత్రి 7.30 గంటలకు,
7) మార్చి 26న చెన్నై సూపర్ కింగ్స్‌కు (సిఎస్‌కె)కు గుజరాత్ టైటాన్స్ (జిటి)కి మధ్య చెన్నైలో రాత్రి 7.30 గంటలకు,
8) మార్చి 27న సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు మధ్య హైదరాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
9) మార్చి 28న రాజస్తాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి) మధ్య రాత్రి 7.30 గంటలకు,
10) మార్చి 29న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ)కు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు మధ్య బెంగుళూరులో రాత్రి 7.30 గంటలకు,
11) మార్చి 30న లక్నో సూపర్ జెంట్స్ (ఎల్ఎస్‌జి)కు పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు మధ్య లక్నోలో రాత్రి 7.30 గంటలకు,
12) మార్చి 31న గుజరాత్ టైటాన్స్ (జిటి)కు సన్ రైజర్స్ హెదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు మధ్య అహ్మదాబాద్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు,
13) మార్చి 31న ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు చెన్నై సూర్ కింగ్స్ (సిఎస్‌కె)కు మధ్య విశాఖపట్నంలో రాత్రి 7.30 గంటలకు,
14) ఎప్రిల్ 1న ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు మధ్య ముంబైలో రాత్రి 7.30 గంటలకు,
15) ఏప్రిల్ 2న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)కి మధ్య బెంగుళూరులో రాత్రి 7.30 గంటలకు,
16) ఎప్రిల్ 3న ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్)కు మధ్య విశాఖపట్నంలో రాత్రి 7.30 గంటలకు,
17) ఏప్రిల్ 4న గుజరాత్ టైటాన్స్ (జిటి), పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు మధ్య అహ్మదాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
18) ఏప్రిల్ 5న సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు మధ్య హైదరాబాద్‌లో రాత్రి 7.30 గంటలకు,
19) ఏప్రిల్ 6న రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్‌సిబి) కు మధ్య జైపూర్‌లో రాత్రి 7.30 గంటలకు,
20) ఏప్రిల్ 7న ముంబై ఇండియన్స్ (ఎంఐ)కు ఢిల్లీ చాలెంజర్స్ (డిసి)కు మధ్య ముంబైలో మధ్యాహ్నం 3.30 గంటలకు,
21) ఏప్రిల్ 7న లక్నో సూపర్ జెంట్స్ )ఎల్ఎస్‌జె)కు గుజరాత్ టైటాన్స్‌కు (జిటి) మధ్య లక్నోలో రాత్రి 7.30 గంటలకు మ్యాచ్‌లు జరగనున్నాయి.

# భారత్‌లోనే ఐపిఎల్ రెండో విడత మ్యాచ్‌లు

## స్పష్టత ఇచ్చిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ చైర్మన్ అరుణ్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీ ప్లేస్ యదావిధిగానే భారత్‌లో జరుగుతుందని ఐపీఎల్ స్పష్టం చేసింది. సాధారణ ఎన్నికల నేపధ్యంలో టోర్నీ రెండో విడత నిర్వహణ విషయంలో దుబాయ్‌కు మార్చే అవకాశాలు ఉన్నాయనే దానిపై ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పందించారు. అందులో నిజం లేదంటూ తోసిపుచ్చారు. మ్యాచ్ ల జరిగే వేదికలో ఎటువంటి మార్పులు లేదని, దీనికి సంబం ధించిన మిగిలిన షెడ్యూల్‌ను కూడా త్వరలోనే విడుదల చేస్తామని తెలి పారు. అయితే గతంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) 2009, 2014 సంవత్సరాల్లో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో టోర్నీని దక్షిణాఫ్రికా, దుబాయ్‌లో నిర్వహించింది. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం పూర్తి టోర్నీని విజయవంతంగా భారత్‌లోనే జరిగాయి. మరోవైపు ఇదే విష యంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ జైషా కూడా స్పందించారు. ఐపీఎల్ రెండో దశ మ్యాచ్‌లను కూడా భారత్‌లోనే జరగనున్నట్లు తేల్చిచె ప్పారు. ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్-2014సీజన్17కు సంబంధించి మొ త్తంమ్యాచ్‌లన్నీ ఇండియాలోనే జరుగుతా యనితెలియచేశారు. ఎన్నికలు జరుగుతు న్నాటోర్నీ నిర్వహణకు ఎటువంటి సమ స్యలు, ఇబ్బందులులేవని, ఈ నేపధ్యం లో విదేశాల్లో నిర్వహించే ఆలోచన ఏదీ లేదని పేర్కొన్నారు. ఇక ఇప్పటికే తొలి షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 22 నుండి ఈ ప్రతిష్టాత్మక లీగ్





ప్రారంభం కానుంది. అప్పటి నుండి ఏప్రియల్ 7వ తేదీ వరకూ ఐపీఎల్ 17వ సీజన్ తొలి విడత టోర్నీ జరగనుంది. చెన్నై సూపర్ కింగ్స్-రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు మధ్య చెన్నైలోని చెపాక్ స్టేడియంలో తొలి మ్యాచ్ జరగనుంది. ఇందులో నాలుగు డబుల్ హెడర్ మ్యాచ్‌లు ఉన్నాయి.



# వాకింగ్‌లో భారత్ అథ్లెటిక్‌కు ఒలింపిక్స్‌కు బెర్త్

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** అథ్లెటిక్స్‌లో భారత్ ఖాతాలో మరో ఒలింపిక్స్ బెర్తు చేరింది. యువ వాకర్ రామ్ బబూ ప్యారిస్ ఒలింపిక్స్-2024లో బెర్తు దక్కించుకున్నాడు. స్లొవేకియాలో జరిగిన 20 కిలోమీటర్ల రేసు క్వాలిఫికేషన్‌లో రామ్ అత్యుత్తమ టైమింగ్ నమోదు చేశాడు. రామ్ 1:20:00 సమయంలో ఫినిషింగ్ లైన్ చేరుకుని విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. ఈ పోటీలో ఫెరూకు చెందిన సీజర్ రోడ్రిగ్స్, ఈక్వెడార్ అథ్లెట్ బ్రియాన్ పింటాడోలు తొలి రెండు స్థానాల్లో నిలిచారు. కాగా పేద కుటుంబానికి చెందిన రామ్ చైనాలో గత ఏడాది జరిగిన 19వ ఆసియా క్రీడల్లో పతకంతో మెరిశాడు. 35 కిలోమీటరన నడకలో 1:20:10 టైమింగ్‌తో మూడో స్థానంలో నిలిచి కంచు మోత మోగించాడు. ఈ పోటీల్లో పతకం గెలిచిన మొదటి ఒక భారత్ అథ్లెట్‌గా రామ్ చరిత్ర సృష్టించాడు. మొదట్లో మారథాన్ రన్నర్ అయిన రామ్ 10 వేల, 5 వేల పరుగుల్లో పాల్గొన్నాడు. అయితే కాళ్ల నొప్పుల కారణంగా స్థానిక కోచ్ ప్రమోద్ యాదవ్ సలహాతో వాకర్‌గా మారాడు. ఇక మహిళ విభాగంలో ప్రియాంక గోస్వామి ఒక్కరే క్వాలిఫైడ్ క్వాలిఫై అయింది. అయితే వ్యక్తి గత ట్రాక్ పోటీలకు ముగ్గురిని మాత్రమే ఒలింపిక్స్‌కు పంపాల్సి ఉంటుంది. దాంతో ఎవరిని ఎంపిక చేయాలనేది భారత అథ్లెటిక్ సమాఖ్య (ఎఎఫ్ఐ) నిర్ణయించనుంది. ప్యారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లే అథ్లెట్ల తుది జాబితాను జూన్‌లో ప్రకటిస్తామని చీఫ్ అథ్లెటిక్స్ కోచ్ రాధాకృష్ణన్ నాయర్ వెల్లడించాడు.

# పసిడిపై పెట్టుబడులు లాభాలే..


**న్యూఢిల్లీ, మార్చి 17:** బంగారంరేటు అంతకంతకూ పెరుగుతూనే ఉంది. సాధారణంగా మార్కెట్లో ఏదైనా రేటు పెరిగితే దాని డిమాండ్ తగ్గుతూ వస్తుంది. అయితే ఒక్క బంగారం విషయంలో మాత్రమే దీనికి విరుద్ధంగా ఉంటుంది. రేటు ఎంత పెరుగుతున్నా డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ప్రస్తుతం గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అందుకు ప్రధాన కారణంగా ఏటేటా గోల్డ్ రేట్లు సరి కొత్త గరిష్టాలను తాకడమే. ఇందులో ఇన్వెస్ట్ చేయ డం ద్వారా లాభాలే తప్ప ఎలాంటి నష్టాలు ఉండ వనే అంచనాకు ప్రజలు వచ్చారు. బంగారం ధరలు




గరిష్టస్థాయికి చేరుకున్నాయి. 10 గ్రాములకు బంగా రం రూ.67వేలను క్రాస్ చేసింది. గత యేడాదిలో దేశీయంగా బంగారం ధరలు 15శాతం పెరిగాయి. ఇక రెండు, మూడేళ్లలో వరుసగా 25శాతం నుంచి 45శాతం వరకూ పెరిగాయి. ఐదేళ్ల కాలానికి దేశీయ మార్కెట్‌లో బంగారం ధర రెండింతలు పెరిగింది. కనుక బంగారంలో పెట్టుబడి పెట్టడం అనేది ద్రవ్యో ల్బణానికి వ్యతి రేకంగా తీసుకునే రక్షణగా భావించ వచ్చు. ప్రపంచ రాజకీయ, ఆర్థికఅనిశ్చితికి నిరోధంగా కూడా పనిచేస్తుంది. చాలామంది బంగారంపై పెట్టుబ డులు పెట్టేందుకు మొగ్గుచూపుతున్నారు. బంగారంపై పెట్టుబడిపెట్టడం అనేది దీర్ఘకాలంలో ఎక్కువ ప్రయో జనాలను కలుగజేస్తుంది. బంగారంధరలలో ప్రస్తుత అస్థిరతను దృష్టిలో పెట్టుకుని పెట్టుబడిదారులు వ్యూహాత్మకంగా వ్యవహరించాలి. దానిని పోర్ట్‌ఫోలియో డైవర్సి ఫైయర్‌గా పరిగణించాలి. పోర్ట్ ఫోలియోలో 10శాతం నుంచి 15శాతం కేటా యింపును ఉంచడం మార్కెట్ల హెచ్చుతగ్గులను అధిగమించడానికి సహాయపడుతుం ది. యుఎస్ ఆర్థిక విధానం, ఫెడ్‌పై స్పష్టత వెలువడే వరకు భవిష్యత్తులో ధరలలో అస్థిరతను కొనసాగు తుందని భావించవచ్చు. సాధారణంగా బంగారంపై పెట్టుబడులు అంటే భౌతిక బంగారం కొనడం, గోల్డ్ కాయిన్లు కొనడం, గోల్డ్ బాండ్లు తీసుకోవడం, డిజి టల్ గోల్డ్ కొనడం, గోల్బ్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ వంటివి ఎక్కువగా కనిపిస్తాయి. బంగారం కోసం పెట్టుబడి పెట్టడానికి గోల్డ్ ఎక్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ (ఇటిఎఫ్)లు అనుకూలంగా ఉం టాయి. పెట్టుబడిదారులు వీటికోసం అన్వేషించాలి. ఇవి 24 క్యారెట్ ఫిజికల్ గోల్డ్ స్కీమ్‌ల ద్వారా మద్దతునిచ్చే ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్. ట్రాకిం గ్ లోపాలకు లోబడి ఫిజి కల్ గోల్డ్‌పై నిజమైన రాబడిపై రిటర్న్‌లు బెంచ్ మార్క్ చేయబడతాయి. గోల్డ్ ఇటిఎఫ్‌ల ద్వారా ఫిబ్రవరిలో రూ.997 కోట్లు పెట్టుబడులుగా వచ్చినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈక్విటీ మార్కెట్లు ఖరీదైనవి కావడంతో పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను వివిధ మార్గా ల వైపు మళ్లించడం అనివార్య మవుతోంది. ఈ నేపథ్యంలో పారదర్శకత, లిక్విడిటీ, స్టోరేజ్ ఛార్జ్‌లు లేకపోవడం వంటి కారణా లతో గోల్డ్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడం మంచిది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి చివరి విడతగా ఫిబ్రవరి 16న ముగిసిన సావరీన్ గోల్డ్ బాండ్లకు సంబంధించి ప్రాథమికవివరాలను తెలుసుకోవాలి. ఈ బాండ్లు తగ్గింపుతో అందు బాటులో ఉంటే పెట్టుబడిదారులు వాటిని సెకండరీ మార్కెట్ నుంచి కొనుగోలుచేయవచ్చు. సెకండరీ మార్కెట్‌లో ఈబాండ్ల కోసం పోటీ తక్కువగా ఉంది. దీంతో కొను గోలుదారులు తక్కువగా ఉన్నందున విక్రేతలు వాటిని తక్కువ ధరకు అందిస్తారు. ఎస్‌జిబిలలో పెట్టుబడి పెట్టడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

# ఫ్రీలాన్స్ ఉపాధిపై మహిళల క్రేజ్

**ముంబై, మార్చి 17:** దేశవ్యాప్తంగా మహిళలకు ఉద్యో గావకాశాలు గణనీయంగా పెరుగుతు న్నాయి. ముఖ్యంగా ఖాళీసమయాన్ని వృధా చేయకుండా ఫ్రీలాన్స్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్న మహిళల సంఖ్య గడించిన యేడాది కాలంలో భారీగా పెరిగిందని ఓ నివేదిక తెలిపింది. ప్రముఖటాలెంట్ ప్లాట్ ఫామ్ ఫౌండ్ఇట్ డేటా ప్రకారం, గతేడాది కంటే 2024, ఫిబ్రవరిలోమహిళలకు ఉద్యోగావకాశాలు 56శాతం పెరిగాయి. అంతేకాకుండా ఫ్రీలాన్స్ ఉద్యోగాలను ఎంచుకుంటున్న మహిళ లు కూడా గతేడాది కంటే రెండింతలు పెరిగి 8శాతానికి చేరాయి.




మిగిలినరంగాలతో పోలిస్తే 36శాతం ఉద్యోగుల తో మహిళలకు ఎక్కువ అవకాశాలను ఐటి రంగం అందిస్తోంది. ఇది ఈ రంగంలో మారు తున్న పనివిధానం, అందరికీ సమానావకా శాలు లభిస్తున్న ధోరణిని సూచిస్తుందని ఫౌండ్ఇట్అభిప్రాయపడింది. ఐటి తర్వాత రిక్రూట్‌మెంట్ రంగమో 24శాతం అవకాశాలను అందిపుచ్చుకున్నారు. అనంతరం బిఎఫ్ఎస్ఐ రంగంలో 23 శాతం మహిళలు ఉన్నారు. భారీ యంత్రాలతో పని కారణంతో ఇంజినీరింగ్, ఉత్పత్తి విభాగాల్లో మహిళ లకు అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. అయినప్పటికీ, ఈ రంగంలో మహిళా ఉద్యోగుల సంఖ్య ఆరు రెట్లు పెరిగింది. ఇందులో అత్యధికంగా ఈవీ, ఆటో మొబైల్ పరిశ్రమలో అవకాశాలు లభించినట్లు తెలుస్తోంది. కొన్నిరకాల ఉద్యోగాల కోసం మహిళ లను తీసుకునేందుకు వీలుగా కంపెనీలు అవకాశాలను కల్పిస్తున్నాయి. అందులో ఐటి ప్రొఫెషనల్స్ ఉద్యోగాలకు 25శాతం, హెచ్‌ఆర్ 18శాతం, సేల్స్ అండ్ బిజినెస్ డెవలప్‌మెంట్ 12శాతం, మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్ 10శాతంవంటి ఉద్యోగాల్లో మహిళలు పెరిగారు. ఇదే సమయం లో కస్టమర్ సర్వీస్, బిపిఒల నియామకాల్లో మహిళలకు అవకా శాలు 10శాతం తగ్గాయి. మారుతున్న మార్కెట్ డిమాండ్, ఆటోమేషన్‌కు అను గుణంగా కంపెనీలు అవసరమైన ఎక్కువ మంది మహిళా ఉద్యోగులను నియమించు కునేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఫౌండ్ ఇట్ డేటా ప్రకారం, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై,పుణె వంటి మెట్రోనగరాల్లో మహిళా ఉద్యో గులకు అవకాశాలు సానుకూలంగా ఉన్నాయి. ఇది కుటుంబం కోసం అదనపు ఆదాయం సమకూర్చుకోవాలనుకునే ప్రస్తుత తరం ఆలోచనా ధోరణిని సూచిస్తుందని ఫౌండ్ఇట్ అభిప్రాయ పడింది.

## వాణిజ్యం

**ముంబై, మార్చి 17:** చాలామంది వివిధ పొదుపు పథకాల్లో పొదుపు చేస్తుంటారు. అయితే ఇందులో ఎక్కువ మంది సురక్షితమైన, కచ్చిత మైన రాబడి వచ్చే పథకాల్లో పెట్టుబడి పెడ తారు. అలాంటి ప్రభుత్వ పథకాల్లో పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్) ఒకటి. పిపిఎఫ్ సురక్షితమైన, కచ్చితమైన రాబడి ఇచ్చే పొదుపు పథకం. ఈ దీర్ఘకాలి పెట్టుబడి పథకంలో పెట్టు బడి పెట్టి కచ్చితమైన రాబడిపొందవచ్చు. ఈ పథకం పెద్దలకే కాకుండా పిల్లలకు కూడా ఉపయోగ పడుతుంది. పిపిఎఫ్ మెచ్యూరిటీ 15 సంవత్సరాలు. ఆ తర్వాత 5యేళ్ల చొప్పున మరో 10 సంవ త్సరాల వరకు పొడిగించుకోవచ్చు. ఈ పథకంలో పెద్దలు, పిల్లలు చేరవచ్చు. పిల్లలు అయితే

# పిపిఎఫ్ కస్టమర్లకు అలర్ట్..

సంరక్షుడితో కలిసి ఖాతా తెరవాలి. పిపిఎఫ్ ఖాతా పోస్టాఫీస్, బ్యాంకుల్లో ఓపెన్ చేయవచ్చు. నెట్ బ్యాంకింగ్‌లో కూడా పిపిఎఫ్‌ఖాతా ఓపెన్‌చేయవచ్చు. పిపిఎఫ్‌లో సంవత్సరానికి కనీసం రూ.500 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. గరిష్టంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఈ రూ.లక్షా 50వేలు సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు కూడా ఉంటుంది. ప్రస్తుతం పిపిఎఫ్‌లో 7.1 శాతం వడ్డీ అందిస్తున్నారు. పిపిఎఫ్‌లో నెలనెలా పెట్టుబడి పెట్టొచ్చు. రెండు లేదా మూడు ఇలా ఎప్పు డైనా పెట్టుబడి పెట్టొచ్చు. ఒకే సారి కూడా పెట్టుబడిపెట్టొచ్చు. ఉదాహరణకు మీరు నెలకు రూ.12,500 చెల్లిస్తే సంవ త్సరానికి రూ.1,50,000 కడతారు. 15 సంవత్సరాల్లో 22,50,000 చెల్లిస్తారు. మీకు వడ్డీ రూ.18,18,209 కలుపుకుని మొత్తం 40,68,209 వస్తాయి.




మీరు మెచ్యూరిటీ పిరియడ్ 5 సంవత్సరాల చొప్పున 10 యేళ్లు పొడిగించుకోవచ్చు. దీంతో మీరు భారీ మొత్తాన్ని పొందవచ్చు. 15 సంవత్సరాల తర్వాత మీకు రూ.40 లక్షలు కావాలంటే రోజుకు 416 రూపాయలు పొదుపు చేస్తే చాలు. పిపిఎఫ్ ఖాతా తెరిచిన తర్వాత ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం రూ.500 పెట్టుబడి పెట్టాలి. లేకుంటే పిపిఎఫ్ ఖాతా ఇన్ యాక్టివ్ అవుతుంది. ఈ ఆర్థిక సంవత్స రంలో మీరు ఒక్క రూపాయి కూడా పిపిఎఫ్‌లో పొదుపు చేయకుంటే, వెంటనే చేయండి. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31లోపు మీరు పిపిఎఫ్‌లో ఖాతాలో కనీసం 500 రూపాయలు జమ చేయకపోతే మీ ఖాతా ఇన్ యాక్టివ్ అవుతుంది సుమా.

# రూ.26 లక్షల కోట్లకు భారత్ హెల్త్‌కేర్ మార్కెట్


**ముంబై, మార్చి 17:** మొత్తంభారత ఆరోగ్య సంరక్షణ మార్కెట్ 2028 నాటికి 320 బిలియన్ డాలర్ల అంటే రూ.26.51 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఒక నివేదిక పేర్కొంది. ఇంతకుముం దు దేశీయ ఆరోగ్య సంరక్షణ మార్కెట్ 2023లో 180 బిలి యన్ డాలర్లు అంటే రూ.14.91 లక్షల కోట్లుగా నమోదైంది. అలాగే ఫార్మా సేవలు, సాంకేతికతతో నడిచే భారత్ హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ మార్కెట్ 2028 నాటికి 60 బిలియన్ డాలర్ల అంటే రూ.4.97 లక్షల కోట్లకు చేరుతుందని నివేదిక అంచనా వేసింది. ప్రస్తుతం 30 బిలియన్ డాలర్ల విలువ కలిగిన హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ మొత్తం మార్కెట్‌లో 15శాతం వాటాలను కలిగి ఉంది. హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ మార్కెట్‌లో ఎక్కువగా ఫార్మాసేవలు, హెల్త్‌టెక్ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16 బిలియన్ డాలర్ల విలువ కలిగిన భారతీయ ఫార్మా సేవల మార్కెట్, ఎగుమతుల ద్వారా 85-90 శాతం ఆదాయాన్ని చూసిందని నివేదిక తెలిపింది. హెల్త్‌టెక్ మార్కెట్ మూడేళ్ల వ్యవధిలో రెండింతలు పెరిగి 2023లో 7 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచ వ్యాక్సిన్ డిమాండ్‌లో దాదాపు 60శాతానికి తీర్చే వాక్సిన్ పవర్‌హౌస్‌గా భారత్ ఎగుమతుల ద్వారా గత మూడు సంవత్సరాల లో వృద్ధిని ఎక్కువగా చూసింది. దేశీయ మెడ్‌టెక్ పరిశ్రమ మొత్తం దాని ఆదాయాలలో దాదాపు 80శాతం దిగుమతుల



నుంచి వచ్చాయి. హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ ల్యాండ్‌స్కేప్ గొప్ప పరి వర్తనను ఎదుర్కొంటోంది. క్వాలిటీ,ఆవిష్కరణలో భారత్ ప్రపం చ వేదికపై తనదైన ముద్రవేస్తోందని ఆ నివేదిక పేర్కొంది.

# బ్యాంకు లాకర్లకు భారీ డిమాండ్..

**న్యూఢిల్లీ, మార్చి 17:** విలువైన వస్తువులు, డాక్యు మెంట్ల వంటివి భద్రపరచుకునేందుకు ఉపయోగ పడేవి బ్యాంకులాకర్లు. వీటిల్లో భద్రత,సౌకర్యం ఉంటుం డడంతో ఇటీవలకాలంలో ఎక్కువశాతం మంది ప్రజలు వీటిని వినియోగించుకుంటున్నారు. దీంతో బ్యాంకులు కూడా పెద్దఎత్తున లాకర్లను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. దేశవ్యాప్తంగా ఇదేపరిస్థితి ఉంది. ఈ క్రమంలో మనదేశంలో బ్యాంకు లాకర్ల లభ్యత తగ్గిపోతోందని ప్రముఖ లాకర్ల స్టార్టప్ ఆర్మ్ ఓ నివేదికను అందించింది. దేశంలో డిమాండ్‌కు అనుగుణంగా లాకర్ల లభ్యత లేదని ఆ నివేదిక స్పష్టం చేసింది. దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. 2030 నాటికి భారతీయ నగరాల్లో సేఫ్ డిపా జిట్ స్టోరేజీ లాకర్లు అవసరమయ్యే ఆరు కోట్ల మంది సంపన్న భారతీయులు ఉంటారని ఆర్మ్ అంచనా వేసింది. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా 60 లక్షల బ్యాంకు లాకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈవిధంగా, లాకర్ల డిమాండ్, లాకర్ల లభ్యత మధ్య అంతరం సుమారు 5.4కోట్లు ఉంటుందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రచురించిన వివిధ నివేదికల నుంచి అనేక మంది బ్యాంకింగ్ అధికారులతో మాట్లాడిన తర్వాత కమిషన్ చేసిన నివేదికలో ఈ విషయాలను వెల్లడించింది. ఆర్మ్ నివేదిక ప్రకారం, అధిక సాంద్రత కలిగిన పట్ట సమూహాలలో డిమాండ్-సరఫరా అంతరం పెరుగుతోంది. ఇక్కడ బ్యాంకులు స్థలం కొరత, అధిక అద్దెలను ఎదుర్కొంటాయి. భారతీయ కుటుంబాలు దాదాపు 22వేల నుంచి 25వేల టన్నుల బంగారాన్ని కలిగి ఉంటాయని అంచనా. దీనికి పూర్తి భిన్నంగా దేశం లో ప్రభుత్వ, ప్రైవేట్‌బ్యాంకుల నుంచి 60లక్షల లాకర్లు మాత్రమే ఉన్నాయి. ఈ సందర్భంగా ఆర్మ్ సహ వ్యవ స్థాపకుడు గణేష్ బాలకృష్ణన్ మాట్లాడుతూ లాకర్ల డిమాండ్, సరఫరా మధ్య అంతరం చాలా ఎక్కువ ఉందన్నారు. భారతీయుల కొనుగోలు శక్తి పెరిగే కొద్దీ ఈ అంతరం మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్న ట్లు చెప్పారు. దేశంలో అందుబాటులో ఉండే సురక్షిత మైన, సౌకర్యవంతమైన లాకర్ల తక్షణ అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. భారతీయ కుటుంబాలు తమ ఆస్తులలో 10-15 శాతానికి ఆభరణాల రూపంలో లేదా పెట్టుబడిగా దానికి కేటాయిస్తాయి. అయితే కొంత మందికి మాత్రమే బ్యాంకు లాకర్లు అందుబాటులో



ఉన్నాయి. తద్వారా వారు దొంగతనాలు, చోరీలు, మోసాలకు గురయ్యే అవకాశం ఉందని నిపుణులు చెబు తున్నారు. బ్యాంకు లాకర్లను యాక్సెస్ చేస్తున్నప్పుడు ప్రధాన ఆందోళన లాకర్లలో భద్రతా ఉల్లంఘనలు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.